www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శుక్రవారం 11-7-2025 | సంపుటి : 21 | సంచిక : 296 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

## భార్యను తొక్కి చంపేసిన కిరాతకుడు



**బెంగళూరు:** ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దారుణానికి తెగించాడు. తన భార్య మెడపై కాలుతో తొక్కి చంపేశాడు. ఈ సంఘటన బెంగళూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీనివాసపూర్‌లో పద్మజ-హరీష్ కుమార్ అనే దంపతులు నివసిస్తున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తుండగా భార్య ఓ ప్రైవేటు-కంపెనీలో జాబ్ చేస్తోంది. హరీష్ గత కొన్ని నెలల

2వ పేజీలో..

## తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిల్

### విద్యార్థి సిద్దూకు పవన్ ప్రశంసలు రూ.లక్ష నజరానా అందచేత



**అమరావతి,జూలై10(నినాదం):** అతి తక్కువ ఖర్చుతో, బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్దూని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్.. అతణ్ని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్దూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్‌పై సిద్దూని కూర్చోబెట్టుకొని నడిపారు. సిద్దూది విజయనగరం జిల్లాలోని జాడవారి కొత్తవలస గ్రామం. తన ఇంటి నుంచి దూరంగా ఉన్న కాలేజీకి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డ సిద్దూ.. స్వయంగా ఒక బ్యాటరీ సైకిల్‌కు రూపకల్పన చేశాడు. ఈ సైకిల్‌ను 3 గంటలు పాటు ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగలదని సిద్ధూ పేర్కొన్నాడు.

## అప్పుడు మనిషి..



ఇప్పుడు మామిడి కాయలు

జగన్‌పై మంత్రి నాదెండ్ల ఫైర్

2

# ఉద్యోగాలే కాదు.. రాజకీయాల్లోకి రండి

### మెగా పేరెంట్, టీచర్ మీటింగ్‌లో చంద్రబాబు

### కొత్త చెరువు జెడ్పీపాఠశాలలో బాబు టీచర్ అవతారం

### స్టూడెంట్‌గా మారిన మంత్రి లోకేశ్



**పుట్టపర్తి,జూలై10(నినాదం):** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రభుత్వం నిర్వహించింది. వరుసగా రెండో ఏడాదీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి , విద్యాశాఖ మంత్రి పాల్గొన్నారు. మెగా పీటీఎం సందర్భంగా ముఖ్యమంత్రి ఉపాధ్యాయుడిగా మారారు. జెడ్పీ హైస్కూల్‌లో సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వినియోగం, సంరక్షణ గురించి విద్యార్థులకు సీఎం బోధించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇతరులు మరోమారు వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సూచించారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం కూడా సామాజిక బాధ్యత అంటూ స్టూడెంట్స్‌కు చెప్పారు చంద్రబాబు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. అందరూ ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతిని ధులుగానూ మారాలన్నారు. నారా లోకేశ్ బాగా చదువుకుని ఇప్పుడు రాష్ట్రానికి మంత్రి అయ్యారని వెల్లడించారు. ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. విద్యార్థులతో పాటు బల్లపై కూర్చుని సీఎం చెప్పే పాఠాన్ని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం, మంత్రి తిలకించారు. మెగా పేరెంట్ టీచర్

2





మార్కులు తక్కువొచ్చాయని

## ఆవేదన వద్దు

ఆత్మస్థైర్యంతో పట్టుదలగా ముందుకు సాగాలి

లీప్ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు చేయొచ్చు

బడ బయటే పాలిటిక్స్ ఉండాలి: లోకేశ్

## తుంగభద్రకు తగ్గిన ఇన్‌ఫ్లో

### 8 క్రస్ట్ గేట్లు మూసిన అధికారులు

### జలాశయానికి 46,270 క్యూసెక్కుల వరద నీరు



**కర్నూలు, (నినాదం):** తుంగభ జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గడంతో 8 క్రస్ట్‌గేట్లు క్రిందకు దించి కేవలం 13క్రస్ట్‌గేట్ల గుండా మాత్రమే దిగువకు వరదనీరు విడుల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర పై భాగం ప్రాంతాల్లో వర్షాలు తగుముఖం పట్టడం తో తుంగభద్ర జలాశయానికి వరద నీరు తగుముఖం పట్టడంతో బుధ వారం అధికారులు 8క్రస్ట్‌గేట్లను మూసేశారు. బుధవారం సాయంత్ర 4గంటల సమయానికి అధికారులు సేకరించిన సమాచారం మేరకు ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.78 అడుగుల కు నీటి మట్టం చేరుకోగా, జలాశయానికి 46,270 క్యూసెక్కుల వరద నీరువచ్చి చేరుతోంది. వివిధ సాగునీటి కాలువలకు వదులుతుండగా, జలాశయం 13క్రస్ట్‌గేట్లలోఒక్కోగేటు- 2.5 అడుగులు చొప్పు ఎత్తి 36,699 క్యూసెసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు బోర్డు అధికారులు వివరించార్న. ప్రస్తుతం జలాశయంలో 75.77 టీ-ఎంసీల నీరు నిలువ ఉంచి. గత ఏడాది ఇదే సమయానికి 51,955 క్యూసెక్కుల వరద నీరు జలాశయానికి వచ్చి చేరుతుండగా 23.079 టిఎంసీ నీరు నిలువ ఉన్నట్లు- తెలిపారు.

### గురుగ్రామ్‌లో కుంభవృష్టి

## రహదారులు జలమయం..

### ఇంటికే పరిమితమైన జనం

**న్యూఢిల్లీ,(నినాదం):** భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది. గురువారం గురుగ్రామ్‌లో అధికారులు జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు-సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు



2

## విజయసాయిరెడ్డికి మరోసారి నోటీసులు



**అమరావతి, (నినాదం):** ఏపీ మద్యం కేసు లో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో ఒక్కొక్కరి ప్రమేయంపై ఆరా తీస్తోంది. ఇందులో భాగంగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే విజయసాయిని ఓ సారి విచారించారు. మరోసారి కూడా విచారిస్తామని ఆ సమయంలోనే విజయసాయిరెడ్డికి తెలిపారు.అయితే తాజాగా జారీ నోటీసుల్లో ఈ నెల 12న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని పేర్కొన్నారు. లిక్కర్ స్కాం కేసులో సాక్ష్యం చెప్పాలని తెలిపారు. ఏప్రిల్ 18న తొలిసారి విచారణకు హాజరైన సమయంలో లిక్కర్ కేసులో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్రతో పాటు మిగిలిన నిందితుల వివరాలను కూడా సిట్ అధికారులకు విజయసాయిరెడ్డి వివరించారు. అయితే అనూహ్యంగా మరోసారి విజయసాయిరెడ్డికి నోటీసులు జారీ చేశారు.



### పురోగతిలో అమెరికాతో

## వాణిజ్య చర్చలు

### వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్

**న్యూఢిల్లీ,(నినాదం):** అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధానకర్తగా ఉన్నారు.

2

### ఆక్సియం-4

## తిరుగు పయనం..



జూలై14న భూమి మీదకు శుభాన్షు శుక్లా

2

### చైనాలో అధికార

## మార్పిడి తప్పదా

### కొంతకాలంగా అజ్ఞాతంలోకి జిన్‌పింగ్

జిన్‌పింగ్‌ను తప్పించేపనిలో కమ్యూనిస్టులు

ప్రపంచవ్యాప్తంగా చైనా రాజకీయాలపై చర్చ



## ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో

### ముగ్గురు హైదరాబాదీల మృతి



**కూర్నూలు,(నినాదం)** కూర్నూలు జ్ణో గ్వాకల్లు జుండలర్లో గుూూం ఉదజీం ఘోూ రోడ్డు వ్రపజుూదం జరిగింది. కాల్వబుగ్గ వ్రదొంతం కాశిరెడ్డినాజీూ ఆ్శ్కజుం ఐమిూపర్లో వ్రటాక్టరుూు ఖ్కార్పిజ్యూ ూహుం ఢీకొట్టడంతో జుుగ్గుూ చనిదీళజీూ. దీళలీఉల ఘటనా ణ్ధానిక్చ చూకొని గాజీపడిు ఆుగురిని ఆణ్స్వతిక్చ తూలించాూ. క్షతగ్వాతుల్లో జుహిళ్క పరిణ్థితి విఔజుంగా ఉందని ఆణ్స్వతి జుూలుూల్లడించాూ. జృుతులు ఔెక్ కజుర్ ఖాజా(50), జుుస్ని(35), ఔెక్ ుదిజీూ(03)గా గురిఖించాూ. కుటుంబం హైదూఖాద్ ుంచి కడప జ్ణోనిూపైదకూూకుర్ఫ్ళ్కు ఖిండగా ఈ వ్రపజుూదం జరిగింది. దీళలీఉలు కేణు ుూదు చణి దూ్యాపుఖి చణుఖిన్నాూ.



### సిట్‌కు సహకరించని

## ప్రభాకర్ రావు

### సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

**హైదరాబాద్,(నినాదం)** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్ రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు.

2

### కల్తీకల్లుకు ఆరుగురు

## బలవ్వడం దారుణం

### ఒక్కో కుటుంబానికి 20లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.



2

### మరోమారు యశోదాలో

## కెసిఆర్ అడ్మిట్

### వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్

### బిఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన



**హైదరాబాద్, (నినాదం):** మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరి 5న డిశ్చార్జి అయ్యారు. వారంరోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## పురోగతిలో అమెరికాతో
# వాణిజ్య చర్చలు
### వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్

**న్యూఢిల్లీ, (నినాదం):** అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధానకర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒక కొలిక్కి అవకాశం ఉన్నట్లు- కనిపిస్తోంది. వాస్తవానికి ట్రంప్ విధించిన డెడ్‌లైన్ గడువు జులై 9తో ముగిసిపోయింది. అయితే కొన్ని దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు పొడిగించారు. అయితే అమెరికా.. భారత్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమపై మినహాయింపులు కోరుతోంది. ఈ రెండు కూడా భారతదేశంలో చాలా సెంటిమెంట్. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సందిగ్ధంలో పడ్డాయి. తాజాగా ఇదే అంశంపై గురువారం రాజేష్ అగర్వాల్ స్పందించారు. ఎగుమతి లాజిస్టిక్స్‌పై జరిగిన కార్యక్రమంలో అగర్వాల్ వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారతదేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ ఒప్పందం యొక్క మొదటి దశను సెప్టెంబర్-అక్టోబర్ నాటికి ముగించడానికి లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు 26 దేశాలతో 14కి పైగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలు చేసిందని అగర్వాల్ అన్నారు. ప్రస్తుతం ప్రధాన మార్కెట్లతో అనుసంధానం అవుతున్నామని.. ఇప్పటికే యూకేతో ఒక ఒప్పందాన్ని ముగించినట్లు- పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా చర్చల దశలో ఉన్నట్లు- తెలిపారు. ఇక భారతదేశం.. చిలీ, పెరూ వంటి లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నట్లు- చెప్పుకొచ్చారు. ఆస్ట్రేలియా, యూఏఈలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని.. న్యూజిలాండ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పెద్ద ఎత్తున ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు- ఆయన చెప్పుకొచ్చారు. ప్రిల 2న ట్రంప్.. ఆయా దేశాలపై సుంకాలు విధించారు. అయితే ఆయా దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు- తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే ఆ డెడ్‌లైన్ మొన్న జులై 9తో ముగిసింది. ఈ మేరకు ఆయా దేశాలను హెచ్చరిస్తూ లేఖలు కూడా రాశారు. ఇక రెండు మిత్ర దేశాలకు ఇప్పటికే సుంకాలు విధించారు. మిగతా దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు విధించారు. ఈలోపు అమెరికాతో ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అమెరితో యూకే, వియత్నాం మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయి. చైనా మాత్రం పరస్పరం తాత్కాలింగా తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నాయి.

## మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో
# దర్యాప్తు ముమ్మరం
### 9 పబ్స్‌పై కేసులు నమోదు..నోటీసులు జారీ

**హైదరాబాద్, (నినాదం):** మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమానులతో సంబంధాలు ఉన్నట్లు- సమాచారం. మూడు పబ్స్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీమ్ గుర్తించింది. అయితే, పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్స్ కు చెందిన యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. అయితే, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసినట్లు- తెలిపారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేర్కొన్నారు.

## జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం
### పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి అనగాని

**బాపట్ల,జులై10 (నినాదం):** విద్యార్థుల భవిష్యత్‌కు పేరెంట్స్, టీచర్లతో పాటు సమాజం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపల్ ఉన్నతపాఠశాలకు వెళ్లిన ఆయన.. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0లో పాల్గొన్నారు. అన్ని పాఠశాలల్లో ఒకే సమయంలో పీటీఎం 2.0 నిర్వహణ చారిత్రక మైలురాయి అని చెప్పారు. ఈ సమావేశాలు రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, టీ-చర్లు, పేరెంట్స్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చిందని చెప్పారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రభుత్వ బడులకు 5 లక్షల మంది విద్యార్థులను దూరం చేశారు. వైకాపా హయాంలో ఒక్క డీఎస్సీ లేదు. టీ-చర్లకు సరిగా జీతాల్లేవు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16,347 టీ-చర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహించాం' అని అనగాని అన్నారు. వినుకొండలో నిర్వహించిన పీటీ-ఎం 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. పాఠశాల పండగ రాష్ట్ర విద్యా విప్లవానికి నాంది అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న రకాల పథకాల అమలుతో విద్యా వ్యవస్థకు కొత్త వెలుగులు వచ్చాయన్నారు. పారదర్శక -టె-ండర్ల వల్ల కిట్లలో రూ.63.80 కోట్లు- ఆదా అయిందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పేరెంట్స్, టీ-చర్స్, సొసైటీ- కలిసి పని చేయడమే లక్ష్యమన్నారు.

## అప్పుడు మనిషి.. ఇప్పుడు మామిడి కాయలు:

**విజయవాడ, (నినాదం):** గతంలో మనిషిని.. ఇప్పుడు మామిడి కాయలను జగన్ తొక్కించేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. గుంటూరు జిల్లా తెనాలి లో ఆయన పర్యటించారు. జగన్ బంగారుపాళ్యం పర్యటనపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. ప్రజలను బెదిరించడమే వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు తెలుసని ఎద్దేవా చేశారు. "కల్లాల్లోకి చెప్పులేకుండా వెళ్లడం సంప్రదాయం. దొంగచాటుగా మామిడి కాయలు తెచ్చి రోడ్లపై పారబోసి ట్రాక్టర్లతో తొక్కించడం వైసీపీ వాళ్ల సంస్కారం. కేవలం ఫొటోలు, వీడియోల కోసం పంటను ట్రాక్టర్లతో తొక్కించడం దుర్మార్గం. వ్యక్తిగత విమర్శలు, పోలీసులను బెదిరించడం మంచిది కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలించే ప్రయత్నిస్తే కఠిన శిక్షలు తప్పవ్." అని నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

## ఆక్సియం-4 తిరుగు పయనం.. జూలై14న భూమి మీదకు శుభాన్షు శుక్లా

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆక్సియం-4 మిషన్ లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా సహా మరో ముగ్గురు అస్ట్రోనాట్స్ జూలై 14న భూమి మీదకు రానున్నట్టు నాసా ప్రకటించింది. నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఆక్సియం-4 మిషన్ పురోగతిని నిశితంగా పరిశీలిస్తున్నామని, దానిని ఈనెల 14న అన్ డాక్ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి జూన్ 25న ఆక్సియం-7 మిషన్ ను ప్రయోగించారు. మరుసటి రోజు ఐఎస్ఎస్ లో విజయవంతంగా ల్యాండ్ చేశారు. అప్పటి నుంచి శుభాన్షు సహా ఇతర వ్యోమగాములు ఐఎస్ఎస్‌లో పలు ప్రయోగాలు చేశారు. అయితే వారు జూలై 10నే తిరిగి రావాల్సి ఉండగా దానిని జూలై 14న రానున్నట్టు నాసా తెలిపింది. భూమి మీదకు వచ్చిన అనంతరం వ్యోమగాములు వైద్యుల పర్యవేక్షణలో ఉండనున్నారు

## భార్యను తొక్కి చంపేసిన కిరాతకుడు

నుంచి జాబ్ మానేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. దంపతుల మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. షాపింగ్‌కు వెళ్లొచ్చిన భార్యతో భర్త గొడవకు దిగాడు. దంపతులు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో భార్య గొంతునులిమిన నెట్టేశాడు. ఆమె కిందపడిన వెంటనే మెడపై కాలుతో తొక్కడంతో ఊపిరాడక భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఉద్యోగాలే కాదు.. రాజకీయాల్లోకి కూడా రండి

మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన సీఎంకు ఎన్సీసీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించి స్కూల్లోకి తీసుకుని వచ్చారు. జెడ్పీ పాఠశాల క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటామంతి నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడంతో పాటు-.. మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటు-తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు- ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి విజయం వెనుక గురువు ఉంటారు. తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది మన గురువు. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ. తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశాం. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేదు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోంది. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. పవన్ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతామని మంత్రి లోకేశ్ తెలిపారు.

### మార్కులు తక్కువొచ్చాయని ఆవేదన వద్దు



గురుపౌర్ణమి నాడు పుట్టపర్తిలో మెగా పీటీఎమ్ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండవని.. బడి గేటు బయటనే పాలిటిక్స్ అని చెప్పుకొచ్చారు. ఒక్క మార్కు తక్కువ వస్తే విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారని... ఇలా చేయడం తప్పని.. పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. సవాళ్లు ఎదుర్కోవడం అంటే తనకు ఇష్టమన్నారు. విద్యాశాఖలో లీప్ యాప్ తీసుకొచ్చామని.. దీన్ని పేరెంట్స్ అందరూ డౌన్‌లోడ్ చేసుకొని అందులో ఉండే పిల్లల వివరాలు, విద్యా ప్రమాణాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వానికి సూచనలు కూడా చేయవచ్చన్నారు. డ్రగ్స్ వల్ల క్యాన్సర్ వస్తుందని... అందుకే డ్రగ్స్ వద్దు బ్రో అని పిలుపునిచ్చారు. అమ్మంటే రెండు అక్షరాలు కాదని.. అమ్మను గుండెల్లో పెట్టుకుని కాపాడుకో వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తాను విద్యాశాఖ మంత్రి అవగానే ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. పిల్లలు ఇంటికి వచ్చాక చదువుపై పేరెంట్స్ బాధ్యతగా ఉండాలని సూచించారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారని.. విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటుతామని వెల్లడించారు. ప్రతి మొక్కకు గ్రీన్ పాస్ పోర్ట్ ఇస్తున్నామని తెలిపారు. 2019లో మంగళగిరిలో ఓడిపోయానని... కానీ కసితో కష్టపడి 2024లో భారీ మెజార్టీతో విజయం సాధించానని అన్నా రు. చిత్తూరు జిల్లాలో ఓ యువతిపై జరిగిన సంఘటన తనను కలచివేసిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో శ్రీసత్యసాయి జిలా కు మురళీనాయక్ మృతిచెందారని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

# గురుగ్రామ్‌లో కుంభవృష్టి

. ఈ ఆకాశహార్మాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు రహదారిపై బీరు సీసాలతో వెళ్లుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు- విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమిల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదని, అందుకే పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్థితిని తెలిపే ఫోటోలను పెట్టారు. హర్యానాలోని ఇతర ప్రాంతాలు అంబాలా, హిసార్, కర్నాల్ , రోహతక్ , భివానీలలో కూడా భారీ వర్షాలు పడ్డాయని అధికారులు తెలిపారు.

## సిట్‌కు సహకరించని
# ప్రభాకర్ రావు
### సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

హైదరాబాద్,జులై10 (నినాదం): ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు-ంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
### మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి పార్థసారథి

**ఏలూరు:** డొక్కా సీతమ్మ బడి భోజనంలో నాణ్యమైన పౌష్టిహారాన్ని అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడులోని ఎస్.ఆర్.ఆర్. బాలుర పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనంతరం విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతోపాటు-, పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న డొక్కా సీతమ్మ బడి భోజనంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ లోనే నాణ్యమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యతలో ఏదైనా లోపాలుంటే వెంటనే తన దృష్టికి గాని, సబ్ కలెక్టర్ తహసీల్దార్ దృష్టికి తీసుకొస్తే, సంబంధిత ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఎంఈఓ జమలయ్య, వేములపండు శ్రీనివాస్, జెడ్పిటిసి కృష్ణం రాజు, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, తహసీల్దార్ బద్రు, పాఠశాల నిర్వహణ కమిటీ- చైర్మన్ లక్ష్మి, ఏరియా హాస్పిటల్ కమిటి సభ్యులు కె. దుర్గ, ప్రభుతులు పాల్గొన్నారు.

## వస్తువుల నాణ్యతపై
# బిఐఎస్ మార్క్
### పరిశ్రమలకు బిఐఎస్ అనుమతి తప్పనిసరి
### పరిశ్రమలశాఖ అదనపు డైరెక్టర్ రామలింగేశ్వరరాజు

విజయవాడ,జులై10 (నినాదం): భారత ప్రమాణాల బ్యూరో దేశంలో తయారైన వస్తువులు,ఇతర దేశాల నుండి భారతదేశానికి వస్తున్న వస్తువులు భారతీయ ప్రమాణాలను కలిగి ఉన్నాయో లేదో బిఐఎస్ పరిశీలిస్తుందని పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు అన్నారు.. గురువారం మినర్వా హోటల్‌లో భారత ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ఇండియా ల సహకారంతో ఏర్పాటు- చేసిన ఇండస్ట్రియల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిశ్రమలశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 16 లక్షల ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమలు,1100 భారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. బిఐఎస్ మార్క్ తీసుకోని వాటిలో ఎక్కువగా చిన్న పరిశ్రమలు ఉంటాయన్నారు. ఐఎస్ఐ మార్క్ తీసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుందనే కారణంతో అంత ఆసక్తి చూపించటం లేదన్నారు. ఇతర దేశాలకు ఈ వస్తువులను పంపిచాల్సి వచ్చినప్పుడు ఐఎస్ఐ సర్టిఫికేషన్ అవసం తప్పనిసరి అవుతుందన్నారు. మారుతున్న పరిస్థితుల్లో సర్టిఫికేషన్ పొందటం చాలా సులువుగా ఉందన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ లు ఐఎస్ఐ సర్టిఫికేషన్ పొందటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు కూడా అందిస్తున్నాయని రామలింగేశ్వర రాజు అన్నారు. బిఐఎస్ డైరెక్టర్ ప్రేమ్ సజినీ పట్నాల మాట్లాడుతూ ఇండియాలో స్టాండర్డ్స్ చేయాలంటే అది ఐఎస్ఐ మాత్రమే చేయాలన్నారు. ఇండియాలో ప్రొడక్ట్ తయారీ, నిల్వ, అమ్మకాలు చేయాలన్నా సర్టిఫికేషన్ చేయాలన్నారు. ఇండియాలో 816 వస్తువులకు ఐఎస్ఐ సర్టిఫికేషన్ పొందేలా తప్పనిసరి చేశారన్నారు. ఇతర దేశాలకు చెందిన వస్తువులు ఇండియాలో అమ్మాలన్నా బిఐఎస్ సర్టిఫికేషన్ అవసరం ఉందన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తనిఖీలు నిర్వహిస్తామని, ఫిర్యాదులు వస్తే దాడులు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. ఆన్‌లైన్‌లో నాణ్యత నియంత్రణలో ఆ వస్తువు వివరాలు రెండుసార్లు కంటే ఎక్కువ కనిపించకపోతే, ఎవరైనా బిఐఎస్ మార్క్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆమె చెప్పారు.




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ విధానంలో భారతీయ ప్రమాణాల అవసరాన్ని జోడించాలని ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రామాణీకరణ కోసం జరిగిన మొదటి రాష్ట్ర స్థాయి సమావేశంలో నిర్ణయించినట్లు- ఆమె చెప్పారు. చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ, బిస్మార్క్ ఉనికి ఉత్పత్తికి హామీ ఉందని రుజువు అని అన్నారు. నేడు అందరికీ నాణ్యతపై ఆసక్తి పెరిగింది. బిస్మార్క్ అమలు చేస్తే ఉత్పత్తి నాణ్యత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎమ్ఎస్ఎమ్ఈ లు గ్లోబల్ గా ఎదగాలంటే ఐఎస్ఐ మార్క్ ఉంటే పెరిగే అవకాశం ఉందన్నారు. ఐఎస్ఐ మార్క్ సర్టిఫికేషన్ లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నాయన్నారు. డిప్యూటీ- డైరెక్టర్ శ్రీ వివేక్ రెడ్డి , భారతీయ ప్రమాణాలను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, బిఐఎస్ లైసెన్స్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి, తదితర అంశాల పై ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో 100 మందికి పైగా పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న వారి ప్రశ్నలకు బిఐఎస్ డైరెక్టర్ సమాధానాలు ఇచ్చారు.

# జనగణనకు రాప్రభుత్వం పచ్చజెండా
### 2027 మార్చి1 నుంచి జనగణన పక్రియకు ఉత్తర్వులు జారీ

అమరావతి,జులై10(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన పక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభం కానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన పక్రియ మొదలుకానుంది. కాగా.. భారత జనాభా లెక్కల పక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది.

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం
# 2027 నాటికి బుల్లెట్ రైలు ప్రారంభం
### వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, (నినాదం):** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

# చైనాలో అధికార మార్పిడి తప్పదా

**బీజింగ్:** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కొంతకాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి హాజరు కాకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. నియంతృత్వ పోకడలతో చైనా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ఎందుకు అనూహ్యంగా తప్పుకుంటున్నారన్నది అంతు చిక్కట్లేదు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు, అంతర్జాతీయ మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దానికి పైగా చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన గైర్హాజరయ్యారు. గత 12 ఏళ్లలో ఆయన బ్రిక్స్ సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి. చైనాలో జిన్‌పింగ్ తనదైన ముద్ర వేశారు. ఓ నియంతగా పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో చైనాను అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. షీ జిన్‌పింగ్ 2012లో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. తన పాలన ప్రారంభంలోనే అగ్రశ్రేణి నాయకుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు అందరినీ లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది పార్టీలో తన ప్రత్యర్థులను తొలగించి, తన పట్టు నిలుపు కునేందుకు సహాయపడింది. జిన్‌పింగ్ తనకు అనుకూలంగా 2018లో రాజ్యాంగాన్ని సైతం సవరించారు. అధ్యక్ష పదవికి ఉన్న రెండు-పదవీకాలాల పరిమితిని తొలగించారు. ఇది ఆయనకు జీవితకాల అధ్యక్షుడిగా ఉండే అవకాశాన్ని కల్పించింది. ఈ చర్య ద్వారా ఆయన అధికారాన్ని తన గుప్పిట్లో శాశ్వతంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది. అందుకే ఆయన ఓ నియంతలా పేరు తెచ్చుకున్నారు. చైనా చరిత్రలో మావో జెడాంగ్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా మారారు. శాశ్వత అధ్యక్షుడిగా ఉండేందుకు జిన్‌పింగ్ రాజ్యాంగ నిబంధనలను మార్చుకున్నప్పటికీ, ఇప్పుడు ఆయన అధికారాన్ని వదులుకునేందుకు సిద్ధమయ్యారనే వార్తలు ఆసక్తి రేపుతున్నాయి. అయితే దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తు_న్నాయి. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నిర్మాణ రంగం సంక్షోభంలో ఉంది. యువతకు ఉద్యోగాలు లేవు. ప్రభుత్వ అప్పులు పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు ఆర్థిక వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఆర్థిక సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడంలో జిన్‌పింగ్ విఫలమయ్యారనే విమర్శలు పార్టీలోనే పెరుగుతున్నాయి. జిన్‌పింగ్ అధికారాన్నంతటినీ కేంద్రీకృతం చేశారు. తన గుప్పిట్లో ఉంచుకున్నారు. ఇది పార్టీలో అసమ్మతి రాజేసింది. మాజీ నాయకులు, సీనియర్ పార్టీ సభ్యులు జిన్‌పింగ్ నిర్ణయాలపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. పార్టీలోని వివిధ వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి రావడం వల్లే, జిన్‌పింగ్ తలొగ్గి ఉండొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చైనాలో అధికార మార్పిడి ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో జరిగే సాధారణ ఎన్నికల పక్రియకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అన్ని ప్రభుత్వ సంస్థలు, సైన్యం, న్యాయవ్యవస్థ, మీడియా... ఇలా అన్నీ పార్టీ నియంత్రణలోనే పనిచేస్తాయి. పార్టీ నాయకుల ఎంపిక, పదవీ విరమణ వంటి నిర్ణయాలు పార్టీలోని అత్యున్నత స్థాయి కమిటీలైన పొలిట్‌బ్యూరో, దాని స్టాండింగ్ కమిటీలే తీసుకుంటాయి. ఒకవేళ జిన్‌పింగ్ వైదొలిగితే ఆయన స్థానంలో ఎవరు బాధ్యతలు తీసుకుంటారనేదానిపై స్పష్టత లేదు. జిన్‌పింగ్ వారసుడిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నవాళ్లలో ప్రస్తుతం చైనా ప్రధానిగా లీ కియాంగ్ ముందున్నారు. జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడు. లీ కియాంగ్ తో పాటు- డింగ్ జుయెజియాంగ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. చైనాలో అధికార మార్పిడి పక్రియ చాలా రహస్యంగా సాగుతుంది. ఒకవేళ జిన్‌పింగ్ అధికారం నుంచి తప్పుకుంటే, అది చైనా రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

## ఆగస్టు మొదటి వారం నాటికి
# కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి

**కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీజ**




**ఖమ్మం, జూలై10(నినాదం):** జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థ లకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి, రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో–ఆర్డినేటర్లు, పశు సంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు సభ్యు లుగా ఉంటారని అన్నారు. ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్ట ల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు. పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి, ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు. షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, సి.ఎం.ఓ. రాజశేఖర్, ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను కలిసిన కట్ల రంగారావు

**వైరా జూలై 10 (నినాదం):**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి ని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు.. ఖమ్మం సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ కార్యాలయం నందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుల కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, బండ్ల కృష్ణ తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో సమయంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్న వారికి పార్టీ మరియు ప్రభుత్వ పదల్లో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావుకి చల్లా వంశీ చంద్రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా, విష్ణు కెమికల్స్ లిమిటెడ్ యొక్క సర్టిఫికెట్ నెం.40 తో ఈక్విటీ 1375 వాటాల ముఖ్య విలువ రూ.2/- కొరకు ఫోలియో నెం.0001026తో సర్టిఫికెట్ మరియు జిల్లా నెం.లు : 41691- 41965తో కచాలియ మహమ్మద్ షఫీ పేరున గలవి పోయినవి లేదా కనబడుట లేదు. సదరు షేర్ల కొరకు దిగువ సంతకందారు డూప్లికేట్ సర్టిఫికెట్ జారీ కొరకు కంపెనీకి దరఖాస్తు చేశారు. సదరు షేర్లకు సంబంధించి ఎవరైనా వ్యక్తి క్లెయిము కలిగివుంటే సదరు క్లెయిమును నమోదిత కార్యాలయం 8-2-293/82/ ఎఫ్23-సి, రోడ్ నెం.8, ఫిల్మ్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ- 500032 వద్ద కంపెనీకి ఈ తేది నుండి 1 నెలలోగా దాఖలు చేయాలి లేనిచో కంపెనీ డూప్లికేట్ సర్టిఫికెట్(లు) జారీకి ముందుకు సాగుతుంది.

వాటాదారు పేరు
తేది : 11/01/2025 మహ్మద్ షఫీ కచాలియా

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT HAYATHNAGAR
O.S. No. 542 of 2025
Between:
Rathan DR and another ...Plaintiffs
AND
All concerned
To,
All Concerned ..Defendants

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of late **D.S. Ramesh @ Ramesh D.S, S/O D. Sripathi Rao** who died on 06-02-2016 in respect of suit schedule property and the same has been posted on 07-08-2025. If any person(s) having any objection or claims, they may appear on **07-08-2025 at 10:30 AM** before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY
All that the plot bearing plot No. 393 admeasuring 300 Sq.Yds (250.830 Sq.Mtrs), in Survey No. 398, situated in Pasumamula Village, Hayathnagar Taluk (presently Abdullapurmet Mandal), Ranga Reddy District, and bounded by:
North Plot No. 394
South Plot No. 392
East Plot No. 381
West 25' Wide Road

\\ By order of the court \\
M/s. K. Surender Reddy
Advocates
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell: 9948092567

VEHICLE FOR SALE

TWO Commercial *Vehicles for sale TATA SIGNA 2825K BS6 TIPPERS Model 2023 Vehicle Registration No: KA 63 A 1529 & KA 63 A 1530 Contact no:9550119022. INDUSIND BANK -IInd floor, plot no:58,59 Reddy colony Miryalaguda - 508207

Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 36AABCT0343B1ZZ
Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

మొదటి వేలం తేదీ : 26.07.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,#7-1-61/1, మొదటి అంతస్తు, రామ్ గోపాల్ స్ట్రీట్, నిజామాబాద్-503001, 08462-233159ap (నిజామాబాద్ తాలూక్)
2వ వేలం తేదీ : 31.07.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్., # 1-12-123/5/1, శ్రీ నగర్ కాలనీ, ఎదురుగా: ప్రశాంతి హోమ్స్, వినాయకనగర్, నిజామాబాద్ (నిజామాబాద్ జిల్లా)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- నిజామాబాదు-ఆర్మూరు(2840)- MSL- 23690,

మొదటి వేలం తేదీ : 29.07.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డ్.నెం.6-2-19/5 మొదటి అంతస్తు, ఎదురుగా. రైతు బజార్ మెయిస్ రావు సంగారెడ్డి, మెదక్ డిస్ (సంగారెడ్డి తాలూక్)
2వ వేలం తేదీ : 02.08.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.2, NH9. 1వ అంతస్తు, పోలీస్ స్టేషన్ పక్కన, పోతిరెడ్డిపల్లి "X" రోడ్డు, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పోతిరెడ్డిపల్లి(AP)(2632)- MHL- 5788, సంగారెడ్డి-భవాని నగర్(3013)- MSL- 26754,

మొదటి వేలం తేదీ : 25.07.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం: 8-2-25 నుండి 29 వరకు, మొదటి అంతస్తు, ఎం.జి.ఎం.టవర్స్, పాత బస్ స్టాండ్ ఎదురుగా. సిద్దిపేట -502103 (సిద్దిపేట తాలూకా)
2వ వేలం తేదీ : 01.08.2025,03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #9-3-139, 1వ అంతస్తు, మెదక్ రోడ్, రైతుబజార్ దగ్గర, సిద్దిపేట, పిన్:502103 (సిద్దిపేట జిల్లా)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సిద్దిపేట - హైదరాబాద్ రోడ్(5239)- BTO- 156,

మొదటి వేలం తేదీ : 24.07.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, గాంధీ రోడ్ (రాజన్న సిరిసిల్ల తాలూక్)
2వ వేలం తేదీ : 01.08.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-7-10 1వ అంతస్తు, శ్రీ సాయి రాధాకృష్ణ కాంప్లెక్స్ అంబకర్ చౌక్ దగ్గర, ఎదురుగా: మున్సిపల్ ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్యాలయం, గాంధీ రోడ్, సిరిసిల్ల (సిరిసిల్ల జిల్లా)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సిరిసిల్ల(AP)(2383)- MSL- 39671,

మొదటి వేలం తేదీ : 30.07.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H నం:1-1-78/2, ఎల్లారెడ్డి (గ్రామం) (యెల్లారెడ్డి తాలూక్)
2వ వేలం తేదీ : 02.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No:5-5-72 1వ అంతస్తు పైన Hdfc వివేకానంద కాలనీ, కామారెడ్డి (కామారెడ్డి జిల్లా)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- యెల్లారెడ్డి(TE)(4746)- MSL- 5514,

గమనిక:- వేలం వేసే తేదీ (19.07.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : నిజామాబాదు
Date : 11.07.2025
For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

Protium
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఆఫీస్, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి **నిర్మాణాత్మకంగా స్వాధీనము** చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏదీ ఎలా ఉందో అదీ అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్<br>2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు<br>3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది<br>5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం<br>6. లాంఛన ప్రాయంగా స్వాధీనతా తేది<br>7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర<br>10. బయానా<br>11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం<br>13. బయానా దాఖలుకు ఆఖరి తేది<br>14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| 1. GS035LAP2396764, 2 (ఎ). కోడం ఇండస్ట్రీస్ దాని ప్రొప్రైటర్ : రమాదేవి కోడం, (బి) రమాదేవి కోడం, (సి) భిక్షపతి కోడం, అందరి చిరునామా : ఇం.నెం.42-7-1304, ప్రగతి ఇండస్ట్రియల్ ఎస్టేట్, గొర్రెకుంట, హన్మకొండ, వరంగల్ అర్బన్, తెలంగాణ -506013 మరియు MOTD చిరునామా : ఇంటి నెం.45-7-1373/1/ఏ/1, సర్వే నెం.489, గొర్రెకుంట రెవెన్యూ గ్రామం, గీసుకొండ మండలం, వరంగల్ అర్బన్ జిల్లా, పిన్‌కోడ్-506013 మరియు నివాసం : 46-8-726/ఏ, శ్రీనివాస కాలనీ, శుభం గార్డెన్స్ వెనుక, 100 ఫీట్ల రోడ్, ఏనుమాముల గ్రామం, వరంగల్, తెలంగాణ- 506013 | 4. తేది: 10-సెప్టెంబర్- 2024<br>5. 10-సెప్టెంబర్- 2024 నాటికి రూ.1,02,50,431.2 (రూపాయలు ఒక కోటి రెండు లక్షల యాభై వేల నాలుగు వందల ముప్పై ఒకటి మరియు పైసలు రెండు మాత్రమే) తేది : 10-సెప్టెంబర్-2024 నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను.<br>6. 04-డిసెంబర్- 2024<br>7. 10-జూలై-2025 నాటికి రూ.98,92,484/- (రూపాయలు తొంభై ఎనిమిది లక్షల తొంభై రెండు వేల నాలుగు వందల ఎనభై నాలుగు మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ జిల్లా వరంగల్ రూరల్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, గొర్రెకుంట రెవెన్యూ గ్రామంలో గల సర్వే నెం.489లో 528 చ.గ.లు లేదా 441.47 చ.మీ.ల విస్తీర్ణం ఇం.నెం. 45-7-1373 /1/ఏ/1 గల ఆస్తి సరిహద్దులు : తూర్పు : దాసరి చంద్రకళ భూమి, పడమర : కంది శ్రీనాథ్ భూమి, ఉత్తరం : 20' వెడల్పు రోడ్, దక్షిణం : 30' వెడల్పు రోడ్. | 9. రూ. 1,035,0000/- (రూపాయలు ఒక కోటి మూడు లక్షల యాభై వేలు మాత్రమే)<br>10. రూ. 10,35,000/- (రూపాయలు పది లక్షల ముప్పై ఐదు వేలు మాత్రమే)<br>11. (బిడ్డు పెంపుదల విలువ: రూ. 5,000/-) | 12. 28-జూలై-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో)<br>13. 26-జూలై-25న సా॥ 5.00గం॥ల వరకు<br>14. 21-జూలై-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్ర॥ శ్రీ నితేష్ డి., పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ ఐడి : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.
తేది: 11.07.2025, ప్రదేశము: వరంగల్, తెలంగాణ సం/- అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

Protium
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

స్వాధీనత ప్రకటన
(సెక్షన్ 13(4) క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా అనుబంధం- IV ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) (SARFAESI Act) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది : 11 ఏప్రిల్, 2025తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీతలు న్యూ టేస్టీ టైమ్ ఫుడ్ కోర్ట్ మరియు దాని ప్రొప్రైటర్ మలోత్ సరోజా భర్త బూర్గుల సతీష్ & సహ-రుణగ్రహీత: 1. మలోత్ సరోజ భర్త బూర్గుల సతీష్, 2. బూర్గుల సతీష్ బూర్గుల రాములు, 3. బూర్గుల ఉపేంద్ర భర్త బూర్గుల సతీష్ వారికి చెందిన రుణ ఖాతా నెం. GS144EEL2467018 క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేది: 10 ఏప్రిల్ 2025 నాటికి రూ.44,76,516.16/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల పదహారు మరియు పదహారు పైసలు)ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు తేది : 08 జూలై, 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం తేది: 10 ఏప్రిల్ 2025 నాటికి రూ.44,76,516.16/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల పదహారు మరియు పదహారు పైసలు) మరియు దానిపై తదుపరి వడ్డీ + హెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ:
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అబిడ్స్, చాందర్‌ఘాట్ స్కూల్ లేన్ వద్ద ఉన్న 16.31 చ.గ.ల అవిభాజ్య వాటా మరియు అందులో 587 చ.అ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం.లు 5-8-599, 5-8-599/ఏ మరియు 5-8-599/సి గల ఆవరణములోని రతన్ మాల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 2వ అంతస్తు, విడి మున్సిపల్ నెం. 5-8-599, 599/ఏ/ఎస్/6 గల షాప్ నెం. ఎస్6 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 35' అడుగుల వెడల్పు రోడ్డు చాందర్‌ఘాట్ హై స్కూల్ లేన్, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: పొరుగువారిది, పశ్చిమం: లేన్. రతన్ మాల్ షాపింగ్ కాంప్లెక్స్ యొక్క షాప్ నెం. ఎస్6 యొక్క భూమి సరిహద్దులు, ఉత్తరం: షాప్ నంబర్ ఎస్-7, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: పాసేజ్ మరియు కారిడార్, పశ్చిమం: షాప్ నెం. ఎస్-8.
స్వాధీనత తేది: 08 జూలై, 2025 సం/- అధీకృత అధికారి
స్వాధీనత ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India
అమిస్తాపూర్, బ్రాంచ్-(SOL ID: 29801) - మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్:: 8928623693
ఇ-మెయిల్: ubin0829803@unionbankofindia.Bank
Ref: 29801/SARFAESIA/Demand Notice/60155628-1/2025-26 Date : 30.04.2025

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువవారికి: రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీ బెలగండి రాజేంద్ర ప్రసాద్ తండ్రి బెలగండి వీరేశం, చిరునామా-1: ఇం.నెం. 8-6-50, స్ట్రీట్ నెం. 4, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. చిరునామా-2: ఇం.నెం. 7-4-16, వెంకటేశ్వర కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. చిరునామా-3: ఇం.నెం. 1-63, శివాజీనగర్, అమర్‌చింత, వనపర్తి జిల్లా, తెలంగాణ-509130, ఫోన్ నెం. 9949471046. సహ-దరఖాస్తుదారు: శ్రీమతి యలల స్వప్న రాణి భర్త బెలగండి రాజేంద్ర ప్రసాద్, చిరునామా-1: ఇం.నెం. 8-6-50, స్ట్రీట్ నెం. 4, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. చిరునామా-2: ఇం.నెం. 7-4-16, వెంకటేశ్వర కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. చిరునామా-3: ఇం.నెం. 1-63, శివాజీనగర్, అమర్‌చింత, వనపర్తి జిల్లా, తెలంగాణ-509130, ఫోన్ నెం. 9491488048. హామీదారు: శ్రీ గెట్టి శివ కుమార్ తండ్రి జి. ఐక్కన్న, చిరునామా: ఇం.నెం. 1-35-155ఏ, ఇందిరా కాలనీ, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509102, ఫోన్ నెం. 9491486648.
సర్/మేడమ్,
విషయము: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చర్య ప్రకటన- మాచే మీరు వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయాలకు సంబంధించి-29.04.2025న ఎన్‌పిఏగా వర్గీకరించడమైనది.
శ్రీ బెలగండి రాజేంద్ర ప్రసాద్ (రుణగ్రహీత) తండ్రి ఎస్ వీరేశం, శ్రీమతి యాలాల స్వప్న రాణి (సహ-దరఖాస్తుదారు) భర్త బెలగండి రాజేంద్ర ప్రసాద్ & శ్రీ గెట్టి శివ కుమార్ (హామీదారు) తండ్రి జి ఐక్కన్న పేరున అమిస్తాపూర్ బ్రాంచ్ (SOL ID: 129801) క్రింద మీ ఖాతాలోని బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించడములో విఫలమైనందున 29.04.2025న ఎన్‌పిఏ ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ తేది నాటికి రూ. 7,87,108/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఏడు వేల నూట ఎనిమిది మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు మీ ఖాతాలో రావలసిన బకాయిలుగా దిగువ చూపిన విధముగా చూపించడమైనది.

| సదుపాయ స్వభావం | పరిమితి మొత్తం రూ.లలో | వర్తించే వడ్డీ రేటు (% సంవత్సరానికి) | మొత్తం బకాయిలు (రూ. లలో) |
|---|---|---|---|
| HLPGN-298030100034110 | 20,00,000 | 9.30 | రూ. 7,87,108/- + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలు |

మేము పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలో బకాయిగా ఉన్న దాని నిమిత్తం ఎటువంటి మొత్తాన్ని మీరు చెల్లించలేదు/మీ రుణ బాధ్యతలను తీర్చలేదు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ. 7,87,108/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఏడు వేల నూట ఎనిమిది మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలతో 30.04.2025 నుండి నెలవారి వాయిదాలతో వడ్డీతో పాటు పూర్తి రుణ బకాయిని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా అమలు పరిచిన రుణ పత్రములలోని అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం మరియు నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
సెక్యూరిటీ: ప్రైమరీ సెక్యూరిటీ: ఏమీలేదు. కొల్లెటరల్ సెక్యూరిటీ: ఆస్తి వివరణ: శ్రీ బెలగండి రాజేంద్ర ప్రసాద్ తండ్రి బెలగండి వీరేశంకి చెందియుండి తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల, మునావర్ దాబా వెనుక, బృందావనం, ఎల్.పి. నెం. 133/2018/హెచ్, సర్వే నెం.లు. 47/ఏ, 47/ఏఏ, 47/ఇ & 47/ఇఇ లలో 147.00 చ॥గ॥లు లేదా 122.90 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 108 లోని నివాస గృహము/ప్లాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 107, పడమర: ప్లాట్ నెం. 109, ఉత్తరం: 33'-0" అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 113.
1) మీరు 60 రోజులలోగా బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో మరియు ఈ చట్టం క్రింద అన్ని హక్కులను బ్యాంక్ వినియోగించుకున్నచో మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం రాబడుల నుండి బకాయిలు సరిపోనిచో మీ నుండి మిగిలిన మొత్తం రాబట్టుకొనుటకు లా/డెట్ రికవరీ ట్రిబ్యునల్ కోర్టులో మీపై తగిన న్యాయపరమైన చర్యలను తీసుకొనుటకు మేము ముందుకు సాగెదమని గమనించగలరు.
2) సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం మిమ్మల్ని కోరడమేమనగా ఈ నోటీసు స్వీకరణ తర్వాత పైన తెలిపిన మీ సెక్యూరిటీలపై సాధారణ పద్ధతిలో కాకుండా బ్యాంకు అనుమతితో సంబంధం లేకుండా మీ నియంత్రణలోనే రుణ విముక్తులు కాగలరని గమనించగలరు. ఒక వేళ సదరు సెక్షన్‌లోని నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తీవ్రమైన పర్యవసానమునుకు దారి తీయును.
3) సదరు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారము సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా అసైన్‌మెంట్ లేదా లీజు ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా పబ్లిక్ నుండి టెండర్లు లేదా కొటేషన్లు కోరుతూ లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేదీ కన్న ముందుగా ఏ సమయములోనైన పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తమును ధరలు, చార్జీలు మరియు మా ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములను మీరు చెల్లించుట ద్వారా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని గమనించగలరు.

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
అమిస్తాపూర్ బ్రాంచ్ (SOL ID: 29801)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# ఒకే వేదిక పై డెబ్బైకి పైగా డెవలపర్లు... అగ్ర నిర్మాణ సంస్థలు

## హైదరాబాద్ నగరంలో క్రెడాయ్ 2025 ప్రాపర్టీ షో
## వినియోగదారులకు సంస్థ ప్రతినిధుల ఆహ్వానం




**హైదరాబాద్,జూలై 10(నినాదం):**
డెబ్బైకి పైగా డెవలపర్లు,ఒకే వేదికపై అనేక అగ్ర నిర్మాణ సంస్థలు ప్రదర్శణలో భాగస్వామ్యం కానున్నాయని ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ క్రెడాయ్ ప్రతినిధులు పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ అభివృద్ధిదారుల అత్యున్నత సంస్థ క్రెడాయ్ (కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా), హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2025 హైదరాబాద్ ప్రాపర్టీ షోని అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రదర్శన ఆగస్టు 15 నుండి 17 వరకు, నగరంలోని హైటెక్స్ ప్రదర్శన కేంద్రం, హాల్ 1, 3 లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఎన్. జైదీప్ రెడ్డి నేతృత్వంలోని బృందం ఓ ప్రకటన విడుదల చేసింది.కాగా లేఖలో సదరు సంస్థ ప్రతినిధులు ప్రదర్శణకు సంబంధించి పలు అంశాలు వెల్లడించారు. ప్రస్తుత ఏడాది థీమ్ ఎంచుకోవాల్సింది వినియోగదారులేనని, ఇది గృహ కొనుగోలుదారులకు స్వేచ్ఛగా, పారదర్శకంగా, నమ్మకంగా తమ అవసరాలకు తగిన ఇంటిని ఎంపిక చేసుకునే అవకాశాన్ని ఈ ప్రదర్శణావేదిక కల్పించనుందన్నారు.అధ్యక్షులు ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలమైన స్థిరత్వాన్ని, ధృడమైన భవిష్యత్ దృక్పథాన్ని చూపిస్తోందన్నారు.ఈ ఏడాది కేవలం మే నెలలో నగరంలో రూ4,300 కోట్ల విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరగడం ద్వారా సంవత్సరానుక్రమంగా 14 శాతం వృద్ధి నమోదైందని,ఈ స్థిరమైన వృద్ధికి ఉద్యోగావకాశ కేంద్రాల విస్తరణ, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలు కారణమని పేర్కొన్నారు.2030 నాటికి నగరంలో 200 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అవసరం ఉంటుందని,ఇది గ్లోబల్ సంస్థల నుంచి పెరుగుతున్న డిమాండును బట్టి కనిపిస్తోందని తెలిపారు.ఎన్నికైన హైదరాబాద్ అధ్యక్షుడు జగన్నాద్ రావు మాట్లాడుతూ హైదరాబాద్ నిజమైన గ్లోబల్ నగరంగా స్థిరపడిందని,వ్యాపార మాంద్యాల సమయంలోనూ ఈ నగరం చూపించిన స్థైర్యం ఎంతో అభినందనీయమని తెలిపారు.కన్వీనర్ కుర్ర శ్రీనాథ్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రాపర్టీ షో కేవలం రియల్ ఎస్టేట్ ప్రదర్శన మాత్రమే కాదని ఇది ఎంపిక, నమ్మకం, సమాజ బంధానికి సంకేతమని తెలిపారు.70కి పైగా ప్రతిష్ఠాత్మక క్రెడై డెవలపర్లు ఒకే వేదికపై భాగస్వాములవుతుండటంతో, ఇల్లుతోపాటు విశ్వాసం, ఆత్మవిశ్వాసాన్ని సైతం ఈ ప్రదర్శన తీసుకురానుందన్నారు.సాధారణ అపార్ట్మెంట్ల నుంచి లగ్జరీ విల్లాలు, నిర్మాణంలో ఉన్నవి నుంచి రెడీ టు మూవ్ ఇన్ ప్రాజెక్టుల వరకు ఎన్నో ఎంపికల తుది నిర్ణయం వినియోగదారులదేనని తెలిపారు. కుటుంబాల కోసం ప్రత్యక్ష కళాప్రదర్శనలు, ఉత్సాహభరితమైన సంగీత ప్రదర్శనలు, నిపుణుల సెషన్లు, ఫుడ్ స్టాల్లు,ఇలా అన్ని కోణాల్లోను ఇది ఒక ఉత్సవమేనన్నారు.


కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. కాంతి కిరణ్ రెడ్డి,ఇతర కార్యవర్గం అరవింద్ రావు మెచినేని, మనోజ్ కుమార్ అగర్వాల్, కె. అనిల్ రెడ్డి, వై. రవి ప్రసాద్, నితీష్ రెడ్డి గుదూరు సంజయ్ కుమార్ బన్సాల్, శ్రీరామ్ మునునూరు పాల్గొన్నారు. వీరితోపాటు సుశీల్ కుమార్ జైన్, బి. జైపాల్ రెడ్డి, ఏ. వెంకట్ రెడ్డి, సి. అమరేంద్ర రెడ్డి, బి. వినోద్ రెడ్డి, ఎన్. వేణుగోపాల్, కావ్య కవూరి, అద్దుల గోపాల్ రెడ్డి, ఎం. నంద కిషోర్, శ్రావణ్ కుమార్ గౌనె, పీయూష్ అగర్వాల్, ఐశ్వర్య,ఆర్. సురేశ్ కుమార్ మొదలగు మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రియల్ ఎస్టేట్ పై నెలకొన్న అపోహలకు ఇక స్వస్తి చెప్పే వేళ వచ్చిందని క్రెడై హైదరాబాద్ స్పష్టం చేసింది.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల సాధన

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ,జూలై 10(నినాదం):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ద్వారా విద్యా బోధన చేసి వెనుకబడిన విద్యార్థులలో కనీస అభ్యాసన సామర్థ్యాలను సాధించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం బెండర గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలను చేపడుతుందని, ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వెనుకబడిన విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. ప్రత్యక్షంగా కంప్యూటర్ సహాయంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ బోధన పద్ధతిపై ప్రదర్శన ద్వారా వివరించారు. విద్యా బోధన విధానం,

గణితం సాధన, భాషను తెలుసుకోవడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతి నిర్వహణపై వివరించారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యత గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.




## కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు చేయాల్సిందే..!

**బిఆర్ ఎస్ మహిళా నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి**



**జమ్మికుంట జులై 10 (నినాదం)**
:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపించాలని, తదనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు దాటిందని పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్ చేసారు. గురువారం హుజురాబాద్లో ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయిందని విమర్శించారు. నాడు ఎన్నికల సందర్భంగా పంటల బీమా అమలు చేస్తాం.. అందులో రైతుల వాటా కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఊదరగొట్టి.. నేడు రెండు సీజన్లు గడిచినా పంటల బీమా ఊసే కాంగ్రెస్ సర్కార్ ఎత్తడం లేదన్నారు. అటు అకాల వర్షాలకు నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వక, ఇటు పంటల బీమా పైసలు రాక రైతన్నను అరిగోస పెడుతున్న రైతు ద్రోహి రేవంత్! అని ఆమె ఆరోపించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చేసారని, నిరుపేద, మధ్యతరగతి జనం కోసం, రైతుల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల పాఠశాలలు, దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, కాకతీయ వంటి ఎన్నో పథకాలు అమలు చేసారని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు అర్థం కావడం లేదని, సంక్షేమ పథకాల అమలు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రం దివాళా తీసిందని, అప్పు పుట్టడం లేదని, తాము ఏమి చేయలేమని కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, రాష్ట్ర ప్రజల మానసిక స్థైర్యాన్ని, రాష్ట్ర విశ్వసనీయతను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆమె ఆరోపించారు. దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ అధోగతిపాలు చేస్తోందని, ఇలాంటి ప్రభుత్వాన్ని తాము ఎన్నడూ చూడలేదని ప్రజలు చెప్పున్నారని ప్రభావతి రెడ్డి అన్నారు. ఏడాది కాలం కాకముందే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ ఎస్ నేతలను ప్రతినిత్యం విమర్శించడం మానుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని ఆమె సవాల్ చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసి కార్పొరేషన్ పదవులను మహిళలకు కట్టబెట్టాలన్నారు. ఇప్పటికైనా మహిళలకు మంత్రిమండలిలో, కార్పొరేట్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభావతి రెడ్డి సూచించారు.

## జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !




సంపాదకీయం

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించ లేక సతమతమ వుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్టికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్పోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్తితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డీ తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి. ప్రతి కుటుంబం తమకు తాముగా జనాభా నియంత్రణకు కట్టుబడాలి. ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలి. లేకుంటే మరో పదేళ్లలో ఈ సమస్యను పరిష్కరిచలేని దశకు చేరుకోగలం.

# అటవీ సంపద పునరుద్దరణకు చర్యలు

**ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి**

**అప్పడే లక్ష్యం చేరుకోగలం**



**ఆదిలాబాద్,జూలై10(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అధికారులు తెలిపారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని అటవీ అధికారులు తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం పాలోని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు.

# "జనాభా నియంత్రణపై అవగాహన అవసరం"

**జూలై 11... ప్రపంచ జనాభా దినోత్సవం**




నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, శక్త్యర్థ జనన రేటు, జీవావరణ జనన రేటు అనే వివిధ లెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట, శక్త్యర్థ, జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నపుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజు రోజుకు పెరుగి పోతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11 న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలుపై ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11-07- 1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9 కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే.
1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కణ్నించి కేవలం 150 ఏళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చే యాభై ఏళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా.
ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం 2024 కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారత దేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వ సారి 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు.
2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573.
తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978.
తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674.
ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం..రాష్ట్రంలో 2001-11 మధ్య కాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా, రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్ర పట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్ర మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం.
2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా7.8 బిలియన్ల కు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు, 2037 వరకు 9, మరియు 2055 వరకు 10 బిలియన్ల కు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జూలై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్లు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7%.
పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా ఐక్య రాజ్య సమితి అభిప్రాయ పడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూ అదుపూ లేకుండా పెరిగి పోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకో లేక పోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించి పోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం. ప్రజలు భూమికి భారమై, శాపమై పోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగు తున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల కంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లై తగ్గుమొహం పట్టడంతో ధరలు పెరిగి పోతున్నాయి. డిమాండ్, సప్లయిల మధ్య అగాధం పెరిగి పోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కో గలుగు తున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలి చావులే దీనికి సాక్షీ భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూ వనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించని జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించ బడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగ స్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యము, ప్రకృతి వైపరీత్యాలతో పాటు ఒకరి నొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు, దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది.
మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూను కోకుంటే... ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యము, కరువు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కర లేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. కారణాలు ఎవయినా ఆశించిన ఫలితాలు సాధించలేక పోయాము. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చి దిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం, జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగింది. ఈ భూమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. మహిళా సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి. స్త్రీ విద్యావంతు రాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయ మని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యా వ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు.
జన స్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీపమాన్యంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు, ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వాలంటరీగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారం అవుతాము.

**-రామ కిష్టయ్య సంగనభట్ల, 9440595494**

# పరిశ్రమల్లో విషాదాలు : కార్మికుల భద్రతకు రక్షణ కావాలి!

భారతదేశం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇది శుభ పరిణామం. అయితే, ఈ ఎదుగుదల వెనుక మన కార్మికుల ప్రాణాలు, ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నాయనే చేదు వాస్తవం ఉంది. ప్రపంచంతో పోటీపడాలని చూస్తున్నా, కర్మాగారాల్లో తరచూ జరుగుతున్న దుర్ఘటనలు, ముఖ్యంగా ఇటీవలి ఘోర సంఘటనలు, పరిశ్రమల్లో భద్రతా విధానాలపై తీవ్రంగా ఆలోచింపజేస్తున్నాయి. ప్రమాదాలు జరిగిన తర్వాత విచారణలు, నష్టపరిహారాలు ఇవ్వడం పరిష్కారం కాదు. అసలు ప్రమాదాలే జరగకుండా నివారించే పద్ధతులను పాటించాలి. ప్రతి ప్రాణం విలువైనదే అని మనం గుర్తించాలి.

**రక్షణ చట్టాలు - అమలులో సవాళ్లు:**

గతంలో కర్మాగారాల్లో రక్షణకు సంబంధించి మన దేశంలో అనేక చట్టాలు ఉండేవి. కర్మాగారాల చట్టం 1948, గనుల చట్టం 1952 వంటివి వాటిలో కొన్ని. వీటిని సరళీకృతం చేసి, సమగ్రంగా అమలు చేసే ఉద్దేశంతో వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితుల నిబంధనావళి 2020 (సురక్షా నిబంధనావళి) తీసుకురాబడింది. ఇది 13 పాత కార్మిక చట్టాలను ఒకే నిబంధనావళి కిందకు తెచ్చి, చిన్న పరిశ్రమలను కూడా చేర్చింది. యజమానులు సురక్షితమైన పని వాతావరణం, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ప్రమాదాలపై శిక్షణ ఇవ్వడం తప్పనిసరి. అలాగే ప్రమాదాలను అంచనా వేసి నివారించాలి, ప్రమాదకర పనులు చేసేవారికి వైద్య పరీక్షలు చేయించాలి. పెద్ద కంపెనీలు రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి. ఈ సురక్షా నిబంధనావళితో పాటు, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986, ప్రమాదకర రసాయనాల తయారీ, నిల్వ, దిగుమతి నిబంధనలు 1989 వంటివి రసాయన భద్రత, వ్యర్థాల నిర్వహణ గురించి వివరిస్తాయి. రాష్ట్ర అగ్నిమాపక చట్టాలు, జాతీయ భవన నియమావళి అగ్ని ప్రమాదాల నివారణకు మార్గదర్శకాలు అందిస్తాయి. ఇలా బలమైన చట్టాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా చిన్న, అసంఘటిత రంగాల్లో వీటిని పటిష్ఠంగా అమలు చేయడంలోనే అసలైన సవాలు ఉంది.

**ప్రమాదాల పరంపర - చేదు వాస్తవం:**

2023 నుండి 2025 మధ్య కాలంలో దేశంలో కర్మాగారాల్లో ప్రమాదాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా రసాయన, మందుల తయారీ పరిశ్రమల్లో ఇవి ఎక్కువగా జరుగుతున్నాయి. ఇది వ్యవస్థలోని లోపాలను స్పష్టం చేస్తోంది. ఇటీవలే, జూన్ 2025లో తెలంగాణలోని పసమైలారంలో ఉన్న సిగాచి పరిశ్రమల డ్రైయర్ పేలుడు 35 మందికి పైగా కార్మికుల ప్రాణాలు తీసి, డజన్ల మందిని



గాయపరిచింది. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన పారిశ్రామిక ప్రమాదంగా నిలిచింది. అలాగే ఆగస్టు 2024లో ఆంధ్రప్రదేశ్‌లోని అచ్యుతాపురంలో ఎసెన్షియా మందుల కర్మాగారంలో పేలుడు వల్ల 17 మంది, ఏప్రిల్ 2024లో తెలంగాణలోని సంగారెడ్డిలో ఎస్బి ఆర్గానిక్స్ పేలుడులో నలుగురు మరణించారు. ఈ ప్రమాదాలు సరిగా నిర్వహణ లేకపోవడం, సిబ్బందికి సరైన శిక్షణ లేకపోవడాన్ని చూపించాయి.కర్మాగారాల్లో ప్రమాదాల తాజా పూర్తి అధికారిక వివరాలు వెంటనే అందుబాటులో ఉండవు. 2017 నుండి 2020 కాలానికి కర్మాగారాల సలహా సేవలు, కార్మిక సంస్థల డైరెక్టరేట్ జనరల్ నివేదిక ప్రకారం, నమోదైన కర్మాగారాలలో ప్రతిరోజూ సగటున ముగ్గురు కార్మికులు చనిపోతున్నారు, పదకొండు మంది గాయపడుతున్నారు. ఇండస్ట్రియల్-ఆల్ ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య డిసెంబర్ 2024 నివేదిక ప్రకారం, 2024లో పని ప్రదేశాల్లో 400 మందికి పైగా కార్మికులు మరణించారు. ఈ సంఖ్యలు తక్కువగా నమోదు కావడం వల్ల వాస్తవానికి ఇంకా ఎక్కువగా ఉండవచ్చని ఈ నివేదికలు చెబుతున్నాయి.

**ప్రమాదాల మూల కారణాలు - లోతైన సమస్యలు:**

ప్రమాదాలు పదేపదే జరగడానికి అనేక కారణాలున్నాయి. చట్టాల అమలులో లోపాలు ప్రధానం. తనిఖీ సిబ్బంది కొరత, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, పారదర్శకత లోపించడం వల్ల నిబంధనలు పాటించని కంపెనీలపై చర్యలు ఉండటం లేదు. పరిశ్రమల్లో రక్షణకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం మరో కారణంబీ దీనిని వ్యాపారంలో అంతర్భాగంగా చూడటం లేదు. తగినంత శిక్షణ, అవగాహన లేకపోవడం పెద్ద సమస్య, ముఖ్యంగా ఒప్పంద కార్మికులకు. పాతబడిన యంత్రాలు, నిర్వహణ లోపాలు ప్రమాదాలకు దారితీస్తాయి. చిన్న పరిశ్రమలు ఆర్థికంగా బలహీనంగా ఉండటం వల్ల రక్షణ పెట్టుబడులను పక్కన పెడతాయి. కాంట్రాక్ట్ కార్మికులు సరైన ఉద్యోగ భద్రత, శిక్షణ లేకపోవడంతో ఎక్కువ ప్రమాదాలకు గురవుతారు. చాలా చిన్న యూనిట్లు ఆధునిక రక్షణ సాంకేతికతలను ఉపయోగించడం లేదు. చివరికి, ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే వ్యవస్థలు సరిగా లేకపోవడం, సరైన ప్రణాళికలు, పరికరాలు, సమన్వయం లేకపోవడం వల్ల ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోంది. నివాస ప్రాంతాలు పరిశ్రమలకు దగ్గరగా ఉండటం వల్ల ప్రజలకూ ముప్పు పొంచి ఉంది.

**ముందుకు సాగే మార్గం - జాగ్రత్తగా ఉండే సంస్కృతిని నిర్మిద్దాం:**

కార్మికులను, ప్రజలను రక్షించాలంటే కర్మాగారాల రక్షణ కోసం ఒక బలమైన ప్రణాళికను అమలు చేయాలి. నిబంధనల అమలును బలోపేతం చేయాలి %-% తనిఖీ అధికారుల సంఖ్యను పెంచి, శిక్షణ, వనరులు ఇవ్వాలి. డిజిటల్ విధానాలతో నిజ-సమయ సమాచారం నమోదు చేసి, నిబంధనలు పాటించనివారికి కఠినమైన జరిమానాలు విధించాలి. వివిధ ప్రభుత్వ విభాగాలు కలిపి తనిఖీ కమిటీలను ఏర్పాటు చేయాలి. ముందే జాగ్రత్తపడే రక్షణ సంస్కృతిని పెంచుకోవాలి. పై స్థాయి అధికారులు, యాజమాన్యం రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. కార్మికులను రక్షణ నిర్ణయాలలో పాలుపంచుకునేలా ప్రోత్సహించాలి. శిక్షణ, నైపుణ్యాలను పెంచడంలో పెట్టుబడి పెట్టాలి. కార్మికులందరికీ, ముఖ్యంగా ఒప్పంద కార్మికులకు, ప్రమాదాలను గుర్తించడం, సురక్షితంగా పని చేయడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడంపై సమగ్రమైన శిక్షణను తప్పనిసరి చేయాలి. రక్షణలో సాంకేతికత, కొత్త ఆవిష్కరణలను విరివిగా ఉపయోగించాలి. నిజ-సమయ పర్యవేక్షణకు సెన్సార్లు, యంత్ర నిర్వహణకు కృత్రిమ మేధస్సు, శిక్షణకు వర్చువల్ రియాలిటీని ప్రోత్సహించాలి. ప్రమాదకర పరిశ్రమలకు ప్రక్రియ రక్షణ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలి. "హజార్డ్ అండ్ ఆపరేబిలిటీ" అధ్యయనాలను తప్పనిసరి చేసి, అమలు చేయాలి. చివరగా, అత్యవసర సంసిద్ధత, ప్రతిస్పందనను బలోపేతం చేయాలి. స్థానిక అధికారులు, ఆసుపత్రులు, విపత్తు నిర్వహణ సంస్థలతో సమన్వయం చేసుకుని అత్యవసర ప్రణాళికలను అభివృద్ధి చేయాలి. తరచుగా మాక్ డ్రిల్స్ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలి. అసంఘటిత రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి సురక్షితమైన పద్ధతులను అవలంబించడానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

**నైతిక బాధ్యత:**

భారతదేశం ప్రపంచంలో ఒక పెద్ద పారిశ్రామిక శక్తిగా ఎదగాలంటే, అది తన ప్రజల రక్షణ, ఆరోగ్యానికి పూర్తి నిబద్ధతతో కూడి ఉండాలి. ఇటీవలి విషాదాలు నిర్లక్ష్యం వల్ల కలిగే కనిపించని నష్టాలను గుర్తు చేస్తున్నాయి. నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రక్షణకు ప్రాధాన్యత ఇచ్చే విధానాన్ని పెంచడం, ఆధునిక సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా, భారతదేశం తన పారిశ్రామిక రంగాన్ని మార్చగలదు. అప్పుడు ఎదుగుదల ప్రాణనష్టం లేకుండా, మానవ విలువలకు పెద్ద పీట వేస్తూ సాగుతుంది. ఇది కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదు, నైతిక బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి మూలం కూడా.



**-జనక మోహన రావు దుంగ**
**8247045230**

## తెలంగాణ ప్రజలను భయాందోళనలకు గురి చేసిన స్కై లాబ్

**జూలై 11 స్కైలాబ్ భూవాతావరణంలోకి ప్రవేశించి విచ్ఛిన్నమైన దినం**

స్కై లాబ్... ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియక పోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈ నాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షం లో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1ని 1957-అక్టోబర్‌లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజు కున్నాయి. ఆ తర్వాత అంతరిక్షం లోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌర కుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసు కోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించు కున్నాడు. ఈ కేంద్రాన్నీ అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించు కున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాల పాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహ జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత



కాలం ముగిసిన తరువాత 8 -10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా, సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణం లోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింప చేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనా పడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది.తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తి వేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది.స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించి నట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**

# ఉద్యోగాలే కాదు.. రాజకీయాల్లోకి కూడా రండి

**- మెగా పేరెంట్, టీచర్ మీటింగ్‌లో చంద్రబాబు**
**- కొత్త చెరువు జెడ్పీపాఠశాలలో బాబు టీచర్ అవతారం**
**- స్టూడెంట్‌గా మారిన మంత్రి లోకేశ్**





**పుట్టపర్తి, జూలై 10 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రభుత్వం నిర్వహించింది. వరుసగా రెండో ఏడాదీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. మెగా పీటీఎం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయుడిగా మారారు. జెడ్పీ హైస్కూల్‌లో సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వినియోగం, సంరక్షణ గురించి విద్యార్థులకు సీఎం బోధించారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇతరులు మరోమారు వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సూచించారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం కూడా సామాజిక బాధ్యత అంటూ స్టూడెంట్స్‌కు చెప్పారు చంద్రబాబు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. అందరూ ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులుగానూ మారాలన్నారు. నారా లోకేశ్ బాగా చదువుకుని ఇప్పుడు రాష్ట్రానికి మంత్రి అయ్యారని వెల్లడిరచారు. ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. విద్యార్థులతోపాటు- బల్లపై కూర్చుని సీఎం చెప్పే పాఠాన్ని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం, మంత్రి తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన సీఎంకు ఎన్సీసీ క్యాడెట్‌లు గౌరవ వందనం సమర్పించి స్కూల్లోకి తీసుకుని వచ్చారు. జెడ్పీ పాఠశాల క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటామంతి నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడంతో పాటు-.. మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో కోటి మొక్కలు నాటు-తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు- ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి విజయం వెనుక గురువు ఉంటారు. తరగతి గదిలో జీవిత పాఠాలు చెప్పేది మన గురువు. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ. తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు. షైనింగ్ స్టార్స్ ద్వారా నిరుపేద కుటుంబాల పిల్లకు ఆర్థిక సాయం చేశాం. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యతలేని యూనిఫామ్‌లు ఇచ్చారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేదు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జరుగుతోంది. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. పవన్ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతామని మంత్రి లోకేశ్ తెలిపారు.

# తుంగభద్రకు తగ్గిన ఇన్‌ఫ్లో

**- 8 క్రస్ట్ గేట్లు మూసిన అధికారులు**



**కర్నూలు, జూలై 10 (నినాదం) :** తుంగభ జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గడంతో 8 క్రస్ట్‌గేట్లు క్రిందకు దించి కేవలం 13క్రస్ట్‌గేట్ల గుండా మాత్రమే దిగువకు వరదనీరు విడుల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర పై భాగం ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టటడంతో తుంగభద్ర జలాశయానికి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో బుధవారం అధికారులు 8 క్రస్ట్‌గేట్లను మూసేశారు. బుధవారం సాయంత్ర 4గంటల సమయానికి అధికారులు సేకరించిన సమాచారం మేరకు ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.78 అడుగులకు నీటి మట్టం చేరుకోగా, జలాశయానికి 46,270 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. వివిధ సాగునీటి కాలువలకు వదులుతుండగా, జలాశయం 13క్రస్ట్‌గేట్లలో ఒక్కో గేటు- 2.5అడుగులు చొప్పు ఎత్తి 36,699 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- బోర్డు అధికారులు వివరించారు. ప్రస్తుతం జలాశయంలో 75.77 టీ-ఎంసీల నీరు నిలువ ఉంచి. గత ఏడాది ఇదే సమయానికి 51,955 క్యూసెక్కుల వరద నీరు జలాశయానికి వచ్చి చేరుతుండగా 23.079 టిఎంసి నీరు నిలువ ఉన్నట్లు- తెలిపారు.

# రాష్ట్రంలో జనగణనకు రాప్రభుత్వం పచ్చజెండా

**2027 మార్చి1 నుంచి జనగణన పక్రియకు ఉత్తర్వులు జారీ**

**అమరావతి, జూలై 10 (నినాదం) :** రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన పక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం (ఈ?షసశ ఏ÷పష) నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హెూం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభం కానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన పక్రియ మొదలుకానుంది. కాగా.. భారత జనాభా లెక్కల పక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన పక్రియ ప్రారంభమవుతుంది.

# జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

**పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి అనగాని**



**బాపట్ల, జూలై 10 (నినాదం) :**విద్యార్థుల భవిష్యత్‌కు పేరెంట్స్, టీచర్లతో పాటు సమాజం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపల్ ఉన్నతపాఠశాలకు వెళ్లిన ఆయన.. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0లో పాల్గొన్నారు. అన్ని పాఠశాలల్లో ఒకే సమయంలో పీటీఎం 2.0 నిర్వహణ చారిత్రక మైలురాయి అని చెప్పారు. ఈ సమావేశాలు రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, టీ-చర్లు, పేరెంట్స్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చిందని చెప్పారు. జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రభుత్వ బడులకు 5 లక్షల మంది విద్యార్థులను దూరం చేశారు. వైకాపా హయాంలో ఒక్క డీఎస్సీ లేదు. టీ-చర్లకు సరిగా జీతాల్లేవు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16,347 టీ-చర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహించాం' అని అనగాని అన్నారు. వినుకొండలో నిర్వహించిన పీటీ-ఎం 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. పాఠశాల పండగ రాష్ట్ర విద్యా విప్లవానికి నాంది అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విభిన్న రకాల పథకాల అమలుతో విద్యా వ్యవస్థకు కొత్త వెలుగులు వచ్చాయన్నారు. పారదర్శక -టె-ండర్ల వల్ల కిట్లలో రూ.63.80 కోట్లు- ఆదా అయిందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో పేరెంట్స్, టీ-చర్స్, సొసైటీ- కలిసి పని చేయడమే లక్ష్యమన్నారు.

# మానవ అక్రమ రవాణా ముఠా చెరలో కుమారులు

**తక్షణమే రక్షించి ఆదుకోండి**
**డిప్యూటి సీఎం పవన్‌కు ఓ మహిళ మొర**
**విదేశీ వ్యవహారల మంత్రిత్వ శాఖ దృష్టికి సమస్య**

**అమరావతి, జూలై 10 (నినాదం) :** ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్ధిస్తే చాలు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందిస్తున్నారు. ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం 2లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు. తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ- సీఎం. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇద్దరు కుమారులతో పాటు- 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ- సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో

**- ముగ్గురు హైదరాబాదీల మృతి**

**కర్నూలు, జూలై 10 (నినాదం) :** కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాల్వబుగ్గ ప్రాంతం కాశిరెడ్డినాయన ఆశ్రమం సమీపంలో ట్రాక్టర్‌ను స్కార్పియో వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు చనిపోయారు. పోలీసుల ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ఆరుగురిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో మహిళ పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడిరచాయి. మృతులు షేక్ కమల్ బాషా(50), మున్ని(35), షేక్ నదియా(03)గా గుర్తించారు. ఓ కుటుంబం హైదరాబాద్ నుంచి కడప జిల్లాలోని మైదకూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిల్

**- విద్యార్థి సిద్ధూకు పవన్ ప్రశంసలు**
**- లక్ష రూపాయాల నజరానా అందచేత**



**అమరావతి, జూలై 10 (నినాదం) :** అతి తక్కువ ఖర్చుతో, బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్.. అతణ్ని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్‌పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. సిద్ధూది విజయనగరం జిల్లాలోని జాడవారి కొత్తవలస గ్రామం. తన ఇంటి నుంచి దూరంగా ఉన్న కాలేజీకి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డ సిద్ధూ.. స్వయంగా ఒక బ్యాటరీ సైకిల్‌కు రూపకల్పన చేశాడు. ఈ సైకిల్‌ను మూడు గంటలు పాటు ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగలదని సిద్ధూ పేర్కొన్నాడు.


# వస్తువుల నాణ్యతపై బిఐఎస్ మార్క్

**పరిశ్రమలకు బీఐఎస్ అనుమతి తప్పనిసరి**
**పరిశ్రమలశాఖ అదనపు డైరెక్టర్ రామలింగేశ్వరరాజు**

**విజయవాడ, జూలై 10 (నినాదం) :** భారత ప్రమాణాల బ్యూరో దేశంలో తయారైన వస్తువులు,ఇతర దేశాల నుండి భారతదేశానికి వస్తున్న వస్తువులు భారతీయ ప్రమాణాలను కలిగి ఉన్నాయో లేదో బిఐఎస్ పరిశీలిస్తుందని పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు అన్నారు.. గురువారం మినర్వా హెూటల్‌లో భారత ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ఇండియా ల సహకారంతో ఏర్పాటు- చేసిన ఇండస్ట్రియల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పరిశ్రమలశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 16 లక్షల ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమలు,1100 భారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. బిఐఎస్ మార్క్ తీసుకోని వాటిలో ఎక్కువగా చిన్న పరిశ్రమలు ఉంటాయన్నారు. ఇఒ÷రీ మార్క్ తీసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుందనే కారణంతో అంత ఆసక్తి చూపించటం లేదన్నారు. ఇతర దేశాలకు ఈ వస్తువులను పంపిచాల్సి వచ్చినప్పుడు ఇఒ÷రీ సర్టిఫికేషన్ అవసం తప్పనిసరి అవుతుందన్నారు. మారుతున్న పరిస్థితుల్లో సర్టిఫికేషన్ పొందటం చాలా సులువుగా ఉందన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ లు ఇఒ÷రీ సర్టిఫికేషన్ పొందటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు కూడా అందిస్తున్నాయని రామలింగేశ్వర రాజు అన్నారు. బిఐఎస్ డైరెక్టర్ ప్రేమ్ సజినీ పట్నాల మాట్లాడుతూ ఇండియాలో స్టాండర్డ్స్ చేయాలంటే అది ఇఒ÷రీ మాత్రమే చేయాలన్నారు. ఇండియాలో ప్రొడక్ట్ తయారీ, నిల్వ, అమ్మకాలు చేయాలన్నా ఇఒ÷రీ సర్టిఫికేషన్ చేయాలన్నారు. ఇండియాలో 816 వస్తువులకు ఇఒ÷రీ సర్టిఫికేషన్ పొందేలా తప్పనిసరి చేశారన్నారు. ఇతర దేశాలకు చెందిన వస్తువులు ఇండియాలో అమ్మాలన్నా బిఐఎస్ సర్టిఫికేషన్ అవసరం ఉందన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తనిఖీలు నిర్వహిస్తామని, ఫిర్యాదులు వస్తే దాడులు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. ఆన్‌లైన్‌లో నాణ్యత నియంత్రణలో ఆ వస్తువు వివరాలు రెండుసార్లు కంటే ఎక్కువ కనిపించకపోతే, ఎవరైనా బిఐఎస్ మార్క్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆమె చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ విధానంలో భారతీయ ప్రమాణాల అవసరాన్ని జోడిరచాలని ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రామాణీకరణ కోసం జరిగిన మొదటి రాష్ట్ర స్థాయి సమావేశంలో నిర్ణయించినట్లు- ఆమె చెప్పారు. చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ, బిస్మార్క్ ఉనికి ఉత్పత్తికి హామీ ఉందని రుజువు అని అన్నారు. నేడు అందరికీ నాణ్యతపై ఆసక్తి పెరిగింది. బిస్మార్క్ అమలు చేస్తే ఉత్పత్తి నాణ్యత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎమ్ఎస్ఎమ్ఈ లు గ్లోబల్ గా ఎదగాలంటే ఇఒ÷రీ మార్క్ ఉంటే పెరిగే అవకాశం ఉందన్నారు. ఇఒ÷రీ మార్క్ సర్టిఫికేషన్ లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నాయన్నారు. డిప్యూటీ- డైరెక్టర్ శ్రీ వివేక్ రెడ్డి , భారతీయ ప్రమాణాలను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, బిఐఎస్ లైసెన్స్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి, తదితర అంశాల పై ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో 100 మందికి పైగా పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న వారి ప్రశ్నలకు బిఐఎస్ డైరెక్టర్ సమాధానాలు ఇచ్చారు.

# విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

**మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో మంత్రి పార్థసారథి**



**ఏలూరు,జూల్కై10 (ఆర్ఎన్ఎ):** డొక్కా సీతమ్మ బడి భోజనంలో నాణ్యమైన పౌష్టిహారాన్ని అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడులోని ఎస్.ఆర్.ఆర్. బాలుర పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆనంతరం విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతోపాటు-, పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న డొక్కా సీతమ్మ బడి భోజనంలో ప్రభుత్వం నిర్దేశిరచిన మెనూ లోనే నాణ్యమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యతలో ఏద్కెనా లోపాలుంటే వెంటనే తన దృష్టికి గాని, సబ్ కలెక్టర్ తహసీల్దార్ దృష్టికి తీసుకొస్తే, సంబంధిత ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఎంఈఓ జమలయ్య, వేములపండు శ్రీనివాస్, జెడ్పిటిసి కృష్ణం రాజు, కౌన్సిలర్ కందుల సత్యనారాయణ, తహసీల్దార్ బద్రు, పాఠశాల నిర్వహణ కమిటీ- చైర్మన్ లక్ష్మి, ఏరియా హాస్పిటల్ కమిటి సభ్యులు కె. దుర్గ, ప్రభృతులు పాల్గొన్నారు

# పీఎం సూర్యఘర్ యోజనలో ఏలూరు ప్రథమం

**ఈపిడీసీఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు**

**ఏలూరు, జూలై 10 (నినాదం) :** ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజ్లి యోజన పథకంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఏపి ఈపీడీసీఎల్ ఎస్ఈ సాల్మన్ రాజు చెప్పారు.2353 మంది గృహ విద్యుత్ వినియోగదారులు సోలార్ పానెల్స్ ఏర్పాటు- చేసుకున్నారని, రాష్ట్రంలో మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గృహ విద్యుత్ వినియోగదారులను పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయని,. ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజ్లి యోజన పథకంలో భాగంగా సోలార్ పానెల్స్ ఏర్పాటకు మెదటి మరియు రెండవ కిలోవాట్ ప్రతి కిలోవాట్ కి రూ.30 వేలు చొప్పున మరియు మూడవ కిలోవాట్ కి రూ.18 వేలు మొత్తంగా మూడు కిలోవాట్ల వరకు గరిష్టంగా రూ.78వేలు రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వటం జరుగుచున్నదన్నారు. జిల్లాలో 12.14 కోట్ల సబ్సిడీతో 2,353 మంది గృహ విద్యుత్ వినియోగదారులు 7.8 మెగావాట్ల సోలార్ పానెల్స్ ఏర్పాటు- చేసుకొని నెలకు సుమారు ఒక మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. వినియోగించిన యూనిట్లు- పోను మిగులు యూనిట్లకు అదనముగా ప్రతీ యూనిట్ కు రూ.2.09 పైసలు చొప్పున డిపార్టుమెంటు- వారు తిరిగి చెల్లిస్తున్నారన్నారు. ఏలూరు జిల్లాలో 5 గ్రామములను అనగా ద్వారకాతిరుమల, దుగ్గిరాల, చిననిండ్రకొలను, తడికలపూడి మరియు ఎర్రంపేట గ్రామములను మోడల్ సోలార్ గ్రామములుగా తీర్చిదిద్దుటకు ప్రయత్నములు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 27,053 ఎస్.సి మరియు ఎస్.టి. గృహ విద్యుత్ వినియోగదారులను గుర్తించి వారికి ఒక్కొక్క గృహమునకు రెండు కిలోవాట్ చొప్పున మొత్తముగా 54.11 మెగావాట్ రూఫ్ టాప్ సోలార్ పానెల్స్ ఏర్పాటు- చేయుటకు నెడ్కాప్ ద్వారా 03-07-2025 తేదిన -టె-ండర్లను ఆహ్వానించటం జరిగిందన్నారు. సౌరశక్తిని వినియోగించడం వలన పర్యావరణ ప్రభావితం చేసే కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా పర్యావరణమునకు ఎంతో మేలు చేసినవారము అవుతామన్నారు. ఏలూరు జిల్లాలోని ద్వారకాతిరుమల మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ క్రింద 750 ఔ÷ఔ సోలార్ పవర్ ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ ఆధ్వర్యములో ఏర్పాటు- చేసి తద్వారా ద్వారకాతిరుమల పంచాయతీలోని ప్రభుత్వ పంచాయతీ కార్యాలయాలకు మరియు నివాస వినియోగదారులకు ఉచిత విద్యుత్ ను అందజేయటానికి ప్రణాళిక సిద్ధం చేయట జరిగిందన్నారు. ప్రధాన మంత్రి కుసుమ పథకంలో భాగముగా ఏలూరు జిల్లాలో పెదవేగి మరియు టి.నరసాపురం మండలంలోని ప్రయోగాత్మకంగా ఇద్దరు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులను ఎంపిక చేసి వారికి సోలార్ పానెల్స్ ను ఉచితముగా ఏర్పాటు- చేసి ఉచిత వ్యవసాయ విద్యుత్ ను అందించుట జరిగినదని, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు పగటి పూట నాణ్యమైన 9 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్ అందించుటకు గాను ఏలూరు జిల్లాలో 28 వ్యవసాయ విద్యుత్ ఫీడర్లను సోలరైజేషన్ చేసే దిశగా 235.55 ఏకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అందులో 44 మెగావాట్ల సోలార్ పవర్ ఎ÷%-%లాంట్లను ఏర్పాటు- చేయుటకు టెండరును ఆహ్వానించటం జరిగిందన్నారు. . ఈ టెండరును పారడిగ్మిట్ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేటు- లిమి-టె-డ్ అనే సంస్థకు ఒక యూనిట్ కు రూ.3.20 పైసలకు అంగీకార పత్రం ఇవ్వటం జరిగిందని ఎస్ఈ సాల్మన్ రాజ్ చెప్పారు.

# పీ4లో భాగస్వామి అయిన హోంమంత్రి


**నిరుపేద కుటుంబ ఉపాధికి అండగా నిలిచిన అనిత**



**అనకాపల్లి,జూలై 10 (నినాదం) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'జీరో పావర్టీ - పీ4 - మార్గదర్శి- బంగారు కుటుంబం' పాలసీకి విశేష స్పందన వస్తోంది. పేదలకు చేయూతనిచ్చేందుకు పీ4లో భాగస్వాములయ్యేందుకు సంపన్న వర్గాలు ముందుకు వస్తున్నాయి. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఇప్పుడు తాజాగా.. ఓ నిరుపేద కుటంబానికి హెూంమంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పీ4 విధానంలో నిరుపేద కుటుంబానికి మంత్రి అనిత అన్ని విధాలుగా సాయంగా నిలిచారు. యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన బాబ్జి కుటుంబానికి ఉపాధి కొరకు రెండు జర్సీ ఆవులను మంత్రి కొనిచ్చారు. అలాగే వారి కుమారుడు రూపస్ చదువు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును హెూంమంత్రి భుజాన వేసుకున్నారు. తక్షణం ఆర్థిక సహాయం అందజేశారు.

# కడప జిల్లాకు గుడ్ న్యూస్..

**స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు**




**కడప, జూలై 10 (నినాదం) :** కడప జిల్లాకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పా టుకు జిందాల్ పరిశ్రమ ముందు కు వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్లాంట్ ఏర్పాటు కు కావాల్సిన స్థలాన్ని నాయకులు, అధికారులు పరిశీలిం చారు. జమ్మలమడుగు మండల సున్నపురా ళ్లపల్లె వద్ద స్థలం పరిశీలన చేశారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభి స్తామని జిందాల్ కంపెనీ ప్రతిని ధులు పేర్కొన్నారు. కాగా రాష్ట్ర విభజన సమయంలో కడప జిల్లాలో స్టీల్ కంపెనీని ఏర్పా టు చేయాలనే ప్రతిపాదన ఉంది. టీడీపీ ప్రభుత్వం కొంత మేర అడుగులు వేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికాం ంలోకి వచ్చింది. ఆ తర్వాత స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై జగన్ ప్రభుత్వం చర్చించింది. కానీ కార్యచ రణ ప్రారంభించలేదు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై కదలికలు మొదలయ్యాయి.

# ఏపీలో జనగణనకు ప్రభుత్వం పచ్చ జెండా

**అమరావతి, జూలై 10 (నినాదం) :** రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారం భంకానుంది. గురువారం జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హెూం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభంకానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది. కాగా.. భారత జనాభా లెక్కల ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది.

# అక్రమ తవ్వకాల కేసు..

**- రెండో రోజు పోలీసు కస్టడీకి కాకాణి**



**అమరావతి, జూలై 10 (నినాదం) :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని రెండో రోజు విచారణ నిమిత్తం పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కనుపూరు చెరువులో మట్టి అక్రమ తవ్వకాలపై నమోదైన కేసులో మాజీ మంత్రి నిందితుడిగా ఉన్నారు. గురువారం ఉదయం నెల్లూరు జిల్లా జైలు నుంచి కాకాణిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు.. వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించి తొలి రోజు కస్టడీలో మొత్తం 30 ప్రశ్నలు అడిగారు వెంకటాచలం పోలీసులు. రాజకీయంగా, వ్యాపారపరంగా సన్నిహితంగా ఉండే వ్యక్తుల వివరాలు, వ్యాపార సంస్థలు వివరాలను కాకాణిని పోలీసులు అడిగారు. ఈ కేసులో ఏ2గా ఉన్న మందల వెంకట శేషయ్య గురించి, ఆయనతో ఉన్న సంబంధాలు, అల్లంపాటి నిరంజన్ రెడ్డితో ఉన్న వ్యాపార లావాదేవీల విషయంలో మాజీ మంత్రిపై పోలీసులు ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, న్యాయవాది ఎదుట కాకాణిని పోలీసులు విచారిస్తున్నారు. ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు విచారణ ముగిసిన అనంతరం తిరిగి మాజీ మంత్రి కాకాణిని జిల్లా జైలుకు తరలించనున్నారు.

## మణుగూరులో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### సాయిబాబా దేవాలయంలో కిక్కిరిసిన భక్తులు



**మణుగూరు జూలై 10 (నినాదం)** : గురు పౌర్ణమి వేడుకలను మణుగూరులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం సాయిబాబా దేవాలయంలో భక్తులు ఉదయం నుంచే కిక్కిరిసిపోయారు. గురు పూర్ణిమ సందర్భంగా సాయిబాబా దేవాలయంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తులో తరలివచ్చారు. భక్తులు సాయిబాబా దేవుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజార్లు గురుపౌర్ణమి వృత్తాంతం గురించి భక్తులకు వివరించారు. వేద వాసుదు మహర్ని జన్మదిన దీనిని గురు పౌర్ణమి వేసపూర్ణమైన కూడా అంటారని పూజారులు భక్తులకు భక్తి బోధలు చేశారు. వ్యాసుడు మానవజాతికి జ్ఞానాన్ని అందించిన గొప్ప గురువు అని అది, ఈ సంవత్సరం ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున జరుపుకుంటారని దీనినే గురు పౌర్ణమి కూడా అంటారని వారు పేర్కొన్నారు. ఆషాడ పౌర్ణమి రోజున శివుడు సప్త దీర్ఘులకు జ్ఞాన బోధ చేశాడని పురాణాలను బట్టి తెలుస్తున్నట్లు వారి పేర్కొన్నారు. గురుపౌర్ణమి రోజున భక్తులు సాయిబాబా, దత్తాత్రేయ స్వామి దక్షిణామూర్తి వంటి గురువులను పూజిస్తారని, ఈ ఏడాది గురువారం రోజు గురుపూర్ణిమ రావటం దేవతల గురువు బృహస్పతి కి అంకితం చేయబడిన రోజు అని ఈరోజు చాలా పవిత్రమైన రోజుగా కొలుస్తారని పూజార్లు భక్తులకు విన్నవించారు. తల్లి తండ్రి తర్వాత గురువులే పిల్లలకు గురువులుగా ఉంటూ వారికి జ్ఞాన బోధలు నేర్పిస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి జీవితానికి ప్రత్యేక మార్గాన్ని చూసి ఇస్తారని వారు పేర్కొన్నారు. దీనినే గురుపూర్ణిమ అని గురువులను పూజించే రోజు అని వారు పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ఖమ్మం,జులై 10(నినాదం):** మండల పరిధిలోని పుటాని తండా గ్రామపంచాయతీలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సిపిఎం పార్టీ మండల నాయకులు, బానోతు నాగేశ్వరరావు, చేతులమీదుగా లబ్ధిదారుడికి చెక్కును పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన, కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామపంచాయతీకి చెందిన, జరపల ఉమా కు 45 వేల రూపాయల, చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి గుగులోతు హరి,గ్రామ నాయకులు, అజ్మీర కుమార్, గుగులోతు కృష్ణ నాయక్, గూగలోతు చిన్న నాయక్, గుగులోతు లాల్ సింగ్ నాయక్, అజ్మీర, రామకోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి జ్ఞాన మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు



**ఖమ్మం,జులై 10(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని స్థానిక 48వ డివిజన్ సారధి నగర్ ప్రాంతంలో సాయి భక్త బృందం చే నిర్మించబడిన శ్రీ సాయి జ్ఞాన మందిరంలో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు పాల్గొని ఆ సాయినాధుని దర్శనం పొంది వారు మాట్లాడుతూ మా ప్రాంతంలో సాయి జ్ఞాన మందిరం స్థాపితమై 25 సంవత్సరాల పైబడి అయినప్పటికీ ప్రతి సంవత్సరం గురుపౌర్ణమి, ఆలయ వార్షికోత్సవాల దిశగా ప్రత్యేక పూజాలు, అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించటం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనటం చాలా శుభ సూచకమని. అహర్నిశలు ప్రజలకు భక్తి పరంగా సేవలు అందించే దిశగా కమిటీ సభ్యులు శ్రమిస్తూ ఉంటారని తెలియజేస్తూ ఆ సాయినాధుని కృపతో ఈ ప్రాంతం ప్రజలు చల్లగా ఉండాలని ఇంకా ఇటువంటి భక్తి పరమైన కార్యక్రమాలు అనేకం చేయాలని తెలియజేశారు. తనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించి అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తి బృందం, వేలాదిమంది భక్తులు, వివిధ పార్టీల డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలి

### ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 10 (నినాదం)** : పదవ తరగతి పాసైన విద్యార్థిని, విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేట్లుగా ప్రతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో పాటు అధ్యాపకులందరూ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన్న ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంటర్ బోర్డు నుండి వచ్చిన జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డెన్న మాట్లాడారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో పాస్ అయిన ప్రతి విద్యార్థిని, విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ఒడ్డెన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో రెండు రోజుల నుండి పర్యటిస్తున్నారు. ప్రిన్సిపాల్ లు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అన్నిటిని సందర్శించి వివరాలను సేకరించాలని అన్నారు. ఏ విద్యార్థి ఎక్కడ చేరారు అనే సమాచారాన్ని తప్పనిసరిగా సేకరించాల్సి ఉంటుందన్నారు. ఏ కళాశాలలో చేరని విద్యార్థుల జాబితాను తయారు చేసుకుని వారందరినీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను పొందించుకొని ఇంటింటికి తిరిగి అడ్మిషన్ చేయాల్సి ఉంటుందని అన్నారు. అడ్మిషన్ ల డేటా మొత్తం ఆన్లైన్ లో ఎప్పటికపుడు నిక్షిప్తం చేయడం తో పాటు, అడ్మిషన్ ల ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఒడ్డెన్న ప్రిన్సిపాల్లను ఆదేశించారు. అడ్మిషన్ ల సంఖ్య పెంచడంతో పాటు వంద శాతం విద్యార్థుల హాజరు ఉండేట్లు కృషి చేయాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. కళాశాలకు హాజరు కాని విద్యార్థి సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఒడ్డెన్నఆదేశించారు. అడ్మిషన్లు అయిన ప్రతి విద్యార్థి యుడైస్ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో త్వరలో ప్రిన్సిపల్ లు నిర్వహించబోయే పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఒడ్డెన్న ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపాల్ లు తమ కళాశాలలో సమస్యలను జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారికి తెలియజేశారు. సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు. అంతకుముందు ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.

## సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

### సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, జూలై,10(నినాదం):** సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ పెండింగ్ 45 ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 2024-25 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చొప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 2025-26 సీజన్ ఖరీఫ్, రబీ నుంచి బ్యాంకు గ్యారంటీ 10 శాతం ఇచ్చేలా చూడాలని అన్నారు.ఎఫ్.సి.ఐ. ప్రతినిధులు ప్రతి రోజు రైస్ డెలివరీ నిర్దేశిత లక్ష్యాల ప్రకారం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేర స్పేస్ ఎఫ్.సి.ఐ. కేటాయించేలా చూస్తామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి, ప్రతినిధులు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి కీలకమైన వ్యక్తులు పార్టీ కార్యకర్తలే

- కష్టపడే ప్రతి ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి వంశీ చందా రెడ్డి



**ఖమ్మం,జులై 10(నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి కీలకమైన వ్యక్తులు పార్టీ కార్యకర్తలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి వంశీ చందా రెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం డీసీసీ కార్యాలయం లో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమం లో పాల్గొన్న మాజి కార్యదర్శి, మాజి శాసనసభ సభ్యులు శ చల్లా వంశీచంద్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గా ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లి ఖార్జున ఖర్గే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు 2025 సంవత్స రాన్ని జాతీయస్థాయిలో సంస్థగత బలోపే తానికి పని చేయాలి,పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కమిటీల బలోపేతం చేసుకోవాలిని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో నాతో పాటు మరో 9 మందిని నియమిం చారు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు ఇంచార్జి గా నన్ను నియమించారు కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పని చేస్తున్నారో, మొన్న జరిగిన ఎన్నికల్లో కష్టపడి పని చేసిన వారిని రెండు పేర్లు తగ్గకుండా జులై 12 వ తేదీ లోపు ప్రతిపాదిస్తాంని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందంటే, దానికి కారణం కష్టపడి చేసిన కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ముఖ్యం గా గ్రామస్థాయి కార్యకర్తల జెండా పట్టుకుని తిరిగి, చేసిన సేవకు కాంగ్రెస్ పార్టీ తగు బాధ్యతలు ఇస్తాం 15 వ తేదీ లోపు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ, భద్రాచలం జిల్లా కాంగ్రెస్ కమిటీలు ప్రతిపాదనలు కూడా, పిసిసి కి పంపిస్తాం అన్ని కులాలకు, మతాలకు అవకాశం కల్పిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ ఎవరి వలన అధికారంలో ఉన్నదో, వారిని సత్కరించా ల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీ కి ఉంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు దళిత వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖర్గే, డిప్యూటీ సీఎం గా భట్టి విక్రమార్క ఉన్నారు ప్రతి ఒక కమిటీలో కూడా 50 శాతానికి తగ్గకుం డా, 50 వయసు లోపు ఉన్నవారికి కమిటీలో ప్రాధాన్యత ఇస్తాం మహిళలకు కూడా ప్రాధాన్యత కల్పించే ప్రయత్నం చేస్తాం గత 5 సంవత్సరాలు నిర్విరామంగా కొనసాగుతున్న వారికి పదవులకు అర్హులు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గా కావాలి అంటే నిర్విరామంగా 3 ఏళ్లు ఉన్నవారు అర్హులుని అన్నారు.అనంతరం మాజీ ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తో సమావేశం అయ్యి సత్తుపల్లి నియోజకవ ర్గం కాంగ్రెస్ పార్టీ విషయాలు పై మాట్లాడటం జరిగింది.....ఈ కార్యక్రమం ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, రాష్ట్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

## జేసీఐ ఇందూర్‌కు జాతీయ అధ్యక్షుడి ప్రశంసలు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 10 (నినాదం):** సికింద్రాబాద్ లయన్స్ భవన్ లో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా జాతీయ అధ్యక్షులు అంకుర్ జున్జున్వాల జోన్ 12 అధికారులు, సభ్యులతో బుధవారంసమావేశం నిర్వహించారు. జె సి ఐ ఇందూర్ చేపడుతున్న కార్యక్రమాల వీడియోను చూసి అభినందిస్తూ.. అధ్యక్షురాలు గౌతమి పెండోటి కి, జోన్ అధికారి నయన్ లను జాతీయ అధ్యక్షడి పిన్ తో సత్కరించారు.కార్యక్రమం లో జోన్ 12 అధ్యక్షుడు చతుర్వేది వుటుకూరు, జాతీయ కోఆర్డినేటర్ బంటు కిరణ్, జోన్ అధికారులు, జయంత్ శెట్టి, రామకృష్ణ, ఇందూర్ పూర్వ అధ్యక్షుడు చంద్రశేఖర్ పెండోటి, జోన్ 12 క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 10 (నినాదం)** : ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం డైరీ అందించారు. జిల్లాలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను పారదర్శకంగా నిర్వహించి పిల్లల సంఖ్య ఎక్కువ ఉన్న దగ్గర ఉపాధ్యాయులను కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు రామచందర్ గైక్వాడ్, గౌరవాధ్యక్షులు మోతే సాయన్న, జిల్లా ఉపాధ్యక్షులు శివానంద్, రాష్ట్ర కోశాధికారి సుశీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏ భూషణ్ ఉన్నారు.

## మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జాతీయ మత్స్య రైతుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం, జూలై10(నినాదం):** మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భారతదేశంలో 3 సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

- గడిల కుమార్ గౌడ్, దేవీ రవీందర్, సుర్వి యాదయ్య, ప్రణీల్ చందర్




**ఖమ్మం, జూలై10(నినాదం):** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. నేడు 10వ తేదీన హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధు లతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల దందాను నిలుపుదల చేయాలి

- అక్షరమైన రేణుక చౌదరి మహిళలు డిమాండ్



**మణుగూరు జూలై 10 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ప్రైవేటు పాఠశాలల కార్పొరేట్ దందాను వెంటనే నిలుపుదలచేయాలని అక్షర మహిళా సంఘం వారు డిమాండ్ చేశారు. గురువారం మణుగూరు అక్షర మహిళా మండలి రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ నోట్ విలేకరులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు ప్రెస్ నోట్ ద్వారా డిమాండ్ చేస్తూ మణుగూరులో అదుపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు విద్యను కార్పొరేటర్ బిజినెస్ గా మార్చేసి విద్యార్థుల దగ్గర నుండి నిలువు దోపిడీ చేస్తున్నట్లు వారుఆరోపించారు. పాఠశాల లుప్రారంభం నుండి తల్లిదండ్రులతో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించి ఫీజులు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉండగా,ఇంతవరకు చేయలేదని వారు పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేషన్ దందా అడ్డు అదుపు లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఫీజుల దందా మొదలైందని వారు పేర్కొన్నారు. ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభానికి ముందే అడ్మిషన్లు పూర్తి చేసి లక్షల రూపాయలు దోసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.ప్రతి ఏడాది స్కూలు యూనిఫాంలో 300 రూపాయలు ఉండగా ఈ ఏడాది అత్యధికంగా వెయ్యి రూపాయలు ఒక్కొక్క విద్యార్థి దగ్గర వసూలు చేసి కోట్ల రూపాయలు దండుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్కు జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఫిర్యాదు చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షబానా కోరి శ్యామల అధ్యక్షురాలు పూణ్యం సరోజ ఉపాధ్యక్షురాలు జనరల్ సెక్రటరీ రమణ తదితరులు పాల్గొన్నారు.



## అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తి గురువు

### అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 10 (నినాదం):** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మల్లారంలో ఉన్న లింగేశ్వర ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమాధిపతి పూజ్యశ్రీ పిట్ల కృష్ణమహారాజ్ గురూజీని దర్శించుకొని వారి ఆశీర్వాదాలను పొందారు. అనంతరం దత్త గుడి, నిరుకొండ హనుమాన్, పలు దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తిని గురువులుగా భావిస్తామన్నారు.ప్రతి వ్యక్తికి మొదటి గురువులు వారి తల్లి తండ్రులేనన్నారు. సనాతన హిందూ ధర్మంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అంటుగురువులను త్రిమూర్తులతో సమానంగా కొలవడం జరుగుతుందన్నారు.గురుపౌర్ణమి పర్వదినం గురువులకు కృతజ్ఞతలు చెప్పే రోజు మాత్రమే కాకుండా, విజ్ఞానాన్ని, సంస్కారాన్ని ఆధ్యాత్మికతను విశ్వసించేవారి కోసం గొప్ప అనుభూతిని కలిగించే దినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ శివునూరు, శ్రీధర్, సతీష్, బాబీ సింగ్,నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ మోహన్

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 10 (నినాదం)** : జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా కృష్ణ మోహన్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం మెడికల్ కళాశాలలో ఇంచార్జి సూపరింటెండెంట్ డా.శివప్రసాద్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కళాశాల ప్రొఫెసర్లు, వైద్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ శివప్రసాద్, సూపరింటెండెంట్ పెద్దోళ్ల నాగరాజు ఉన్నారు.



## ఉపాధ్యాయులు కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

-జిల్లా విద్యాధికారి రాజేందర్



**మహాదేవపూర్ జూలై 10( నినాదం):** ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడమే కాకుండా కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాజేందర్ అన్నారు. గురువారం మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరగతి ఉపయోగించే జాతి రత్నాలను తీర్చిదిద్దడంలో ఒక ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా విజ్ఞులు, విద్యావేత్తలు, ప్రముఖులు, సమాజం ముందుకు రావాలని తెలిపారు.విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలని పలు సూచనలు చేశారు ,విద్యార్థుల కు టై బెల్టు లను అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు మల్లేశ్వరి, ఎర్ర దివాకర్ ఆయన అభినందించారు,వారిని డి ఈ ఓ చేతుల మీదుగా విద్యార్థులు కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్, డిసి ఐ బి అసిస్టెంట్ సెక్రటరీ వల్ల కిషన్ రెడ్డి, ఉపాధ్యాయులు పోతుగంటి అర్జున్, సునీత కవిత. అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల పునః ప్రారంభించిన కలెక్టర్



**నర్సంపేట, జులై 10(నినాదం):** నర్సంపేట మండలం భోజ్య నాయక్ తండా, లొ బిఎన్ తండా వారియర్స్ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద గురువారం పునః ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.
మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ డిఈ ఓ,ఏసీపీ రవీందర్ రెడ్డి, సీఐ. రగోతం రెడ్డి, మండల విద్యా అధికారి కొర్ర సారయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుక



**నర్సంపేట, జులై 10(నినాదం):** నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండల కేంద్రంలో దేవుల సదానందం – రాజమణి సీతా రామాంజనేయ భక్తా మండలి(పరిసర గ్రామాలు) ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో గురుపౌర్ణమి వేడుక,సాముహిక భజన అన్నదాన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాపరెడ్డి పాల్గొని గురువులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడంజరిగింది.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నెదురు రాజేందర్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ చెల్పూరి రాజు ,ప్రధానకార్యదర్శి కతారాబాజీ చిరంజీవి , ఉపాధ్యక్షులు మాధం కల్పన భాస్కర్ , యాదగిరి నవీన్ ,మాజీ ప్రధానకార్యదర్శి మొకిడే ప్రభాకర్,కార్యదర్శులు కడివేండి లింగాచారి ,కొత్తూరి ప్రభాకర్ , బూత్ అధ్యక్షులు బత్తుల నాగరాజు , లడే విశ్వనాథ్ , ముప్పారపు రాజు , లాండే శ్రవణ్,గీసపాక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శంభు లింగేశ్వర స్వామి నూతన కార్యనిర్వహణాధికారిగా నాగేల్ల శంబిరెడ్డి

**హుజూర్ నగర్(మేళ్లచెరువు) జులై 10 (నినాదం):** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేం చేసినటువంటి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానమునకు కమిషనర్ దేవాదాయ శాఖ ఉత్తర్వుల ననుసరించి నాగేల్ల శంబిరెడ్డి కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రస్తుతము ఇన్చార్జి గా ఉన్న కార్యనిర్వాహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న గుజ్జుల కొండారెడ్డి నాగేల్ల శంబిరెడ్డిని కార్యనిర్వహణాధికారిగా పూర్తి చార్జీ అప్పగించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ రేవియేషన్ కమిటీ చైర్మన్ సాగంరెడ్డి శంబిరెడ్డి , కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనంజయ శర్మ ఆలయ సిబ్బంది కొండారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముక్తివనం సందర్శించిన సిసిఎఫ్ ప్రభాకర్

**మహాదేవపూర్ జులై 10, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ముక్తివనాన్ని కాలేశ్వరం సర్కిల్ అటవీ శాఖ సీసీఎఫ్ డాక్టర్ ప్రభాకర్ గురువారం సందర్శించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వన మహోత్సవంలో భాగంగా ఆయన ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు.

# అర్హులందరిని ఓటరుగా చేర్పించాలి



**నల్లగొండ ప్రతినిధి జూలై 10 (నినాదం)** అర్హులందరిని ఓటర్లుగా చేర్పించే ప్రాధాన్యత ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారు ల (బి ఎల్ ఓ ) పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా , 88-మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్ఓ లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. త్వరలో జరిగే స్థానిక ఓటరు జాబితా తయారీలో బిఎల్ ఓ ల పాత్ర ప్రధానమని, ఓటరు జాబితా తయారీలో ముఖ్యం గా పరిశీలించి జాబితా రూపొందించాలని, ప్రజాస్వామ్యానికి ఓటరు జాబితా ముఖ్యమని, అర్హులైన ఓటరుగా ఉండేలా చూడాలని, నాయకుల ఎంపికలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేములపల్లి తహసిల్దార్ హేమలత ,మాస్టర్ ట్రైనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు .

## ఆయిల్ పామ్ పంటలతో రైతులకు అధిక లాభాలు

-వ్యవసాయ అధికారి ఏవో వీరాసింగ్



**దోర్నకల్/మరిపెడ జూలై 10(నినాదం):** నీటి వసతులు ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ అధికారి వీరాసింగ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో శ్రీరామ్ తారకం,శ్రీరామ్ శ్రీనివాసరావు పది ఎకరాల ఆయిల్ ఫాం సాగు చేయడానికి ముందుకు రావడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,వ్యవసాయ అధికారి వీరాసింగ్ తో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది.ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి రైతు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తున్నాయని గత రెండు సంవత్సరాల క్రితం పది ఎకరాల ఆయిల్ ఫామ్ వేశామని మళ్లీ పది ఎకరాలు అల్లాగా సాగు చేస్తున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుమతి పంటల సాగుకు ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు.రైతులు వరి పంటకు బదులు ఆరుతడి పంటలపై దృష్టి సారిస్తే నీటి పొదుపుతో పాటు పంటలు దిగుబడి పెరిగి మంచి లాభాలు ఆర్జిస్తారని,ప్రభుత్వ లివింగ్ ఫుడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటల పెంపకాలు చేపడుతున్నట్లు చెప్పారు. అగ్రికల్చర్ ఏవో వీరా సింగ్ మాట్లాడుతూ పంటల సాగు నాలుగేళ్లపాటు అవుతుందని, అంతవరకు రైతులు వాణిజ్య పంటలు వేసుకొని ఉపాధి పొందవచ్చని ఈ పంటల సాగుకు అవసరమ్ డ్రిప్పుకు ఎస్సీ,ఎస్టీలకు వందశాతం,బీసీలకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు.పంటల సాగుకు ఎకరాకు 50 వేల రాయితీ కల్పిస్తుందని అలాగే నాలుగేళ్లపాటు ఎకరాకు రైతుకు మెయింటెనెన్స్ కింద రూ .4200 ఇస్తున్నట్లు తెలిపారు. ఒకసారి మొక్కలు నాటితే పంట మొదలైనప్పటి నుండి 30 సంవత్సరాల దాకా కాయలు కాస్తూనే ఉంటుందన్నారు.ఆయిల్ ఫామ్ తోటలకు చీడపీడల నోకే ఆస్కారం తక్కువగా ఉంటుందన్నారు....ఈ కార్యక్రమంలో అధికారులు ఏవో వీరా సింగ్, ఏఈఓ సైదమ్మ,అరవింద్, శ్వేత, సాయి శృతి,అశోక్,ఆయిల్ ఫామ్ కో ఆర్డినేటర్ అలీ,ట్రీ కో ఆర్డినేటర్ వల్లయ్య,మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, బోడపట్ల సుధాకర్,సూరబోయిన ఉప్పలయ్య సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**మహాముత్తారం, జూలై 10(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన అందుతుందని మండల తహశీల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆదునీకరించిన తరగతిగదులను ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల విద్యాధికారి మండల రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులకు ఉపయోగపడేలా బెంచీలు, కుర్చీలను అందించారని తెలిపారు. బెంచీలు కుర్చీలు చదువుకునే వారికి నాణ్యతతో కూడి, అనుకూలంగా ఉండి చదువుకోవడానికి రాత పనులు చేసుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చదువుకునేలా సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గతంలో అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి గొప్ప గొప్ప ప్రయోజకులయ్యారని వివరించారు. ప్రతి ఒక్క తల్లి తండ్రి తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని, తద్వారా ఉపాధ్యాయుల ద్వారా నాణ్యతతో కూడిన చదువును అందించగలుగుతారని, ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాటోత్ రామ్ సింగ్, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు. కవిత, అపర్ణ, శారద, అనిల్ మండల విద్యా వనరుల కేంద్రం క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

# టిబి రహిత జిల్లాకు సవాల్‌గా తీసుకొని పని చేద్దాం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి జూన్ 10 (నినాదం)** నల్గొండ జిల్లాను టిబి ( క్షయ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సవాల్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో "టీబీ ముక్త్ భారత్ అభియాన్" పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆమె హాజరయ్యారు. మాట్లాడుతూ సాంకేతికత అంతగా అభివృద్ధి చెందని రోజుల్లోనే మన దేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధు లను సమర్థవంతంగా ఎదుర్కొని పారద్రోలిన ఘనత వైద్య ఆరోగ్యశాఖకు ఉందని ,దీన్ని దృష్టిలో ఉంచుకొని టీబి ని సైతం జిల్లా నుండి పూర్తిగా నిర్మూలించేందుకు ఒక సవాల్ గా స్వీకరించాలని అన్నారు . ఇందులో భాగంగా ఆశా ఏఎన్ఎంలు గ్రామాలకు వెళ్లి ప్రజలకు టి బి పట్ల అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండే వారిని గుర్తించి చైతన్యం చేసి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉండడం, దుమ్ము ,ధూళి ఎక్కువగా ఉన్నందున, ఈ ప్రాంతంలో టి బి వచ్చేందుకు ఆస్కారాలు ఎక్కువగా ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడి ప్రజలకు, ప్రత్యేకించి రైస్ మిల్లులో పనిచేసే వారు, డ్రైవర్లు, హమాలీలు, ఇతరులు అందరికి పరీక్షలు నిర్వహించేందుకు ఒక షెడ్యూల్ రూపొందించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. వివరాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలనిచెప్పారు. నల్గొండ, మిర్యాల గూడ రైస్ మిల్లర్ల సంఘం తరఫున సుమారు 20 లక్షల రూపాయల విలువచేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్ రే మిషన్ ను వైద్య ఆరోగ్య శాఖకు ఇస్తున్నందుకు ఆమె రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులను అభినందించారు . జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ టీబి ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాలను వివరించారు . 2024 లో జిల్లాలో 2426 టీబి కేసులు గుర్తించగా, ఇందులో 66 మంది చనిపోయారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 1296 మందిని గుర్తిస్తే పదిమంది చనిపోయారని ,తక్కిన వారికి చికిత్స అందిస్తున్నామని 2023లో జిల్లాలో 36 గ్రామ పంచాయతీలలో, 2024 లో 96 గ్రామ పంచాయతీలలో ఒక్క టీబి కేసు కూడా నమోదు కాలేదని, 2025 డిసెంబర్ నాటికి టీబి లేని జిల్లాగా అన్ని గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దాలని తెలిపారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాత్రు నాయక్ , సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి ,రవి ,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,డిఎస్ఓ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శి గౌరు శ్రీనివాస్. బాబి ఉన్నారు.

# యూరియాతో పాటు ఇతర సరుకులు అంటగడుతున్నారు

**- ఏడిఏకు ఫిర్యాదు చేసిన ఫర్టిలైజర్ యూనియన్**



**మహాదేవపూర్ జులై 10, ( నినాదం):** యూరియా షార్టేజ్ కావడంతో యూరియా సప్లై చేసే కంపెనీలు తమకు యూరియాతోపాటు ఇతర సరుకులు అంటగడ్తున్నారని మహదేవపూర్ డివిజన్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ యూనియన్ గురువారం ఏ డి ఏ శ్రీపాల్ కు ఫిర్యాదు చేశారు.గత కొద్ది సంవత్సరాలుగా తాము స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని రైతులకు సేవలందిస్తూ యూరియా అమ్ముతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పై నియంత్రణ పెట్టిన సందర్భాన్ని చూసుకొని ఆయా యూరియా కంపెనీలు తమకు యూరియాతోపాటు బయో గుళికలు ఇతర సరుకులు బలవంతంగా అంటబెట్టుతుండటంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు వివరించారు. ఒక్కొక్క యూరియా బస్తాకు లారీ కిరాయిలతో పాటు హమాలీ చార్జీలు కంపెనీలు తమపై మోపుతుండటంతో ఒక్కో బస్తాకు 60 రూపాయలు అదనంగా ఖర్చు వస్తుందని, ఒక్క యూరియా బస్తా 266 రూపాయలకు మించి అమ్మకూడదని ఒకవేళ అమ్మితే రైతుల ఆగ్రహానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపి తమను అదనపు ఖర్చుల నుండి ఇతరత్రా సరుకుల నుండి కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ జిల్లా అధ్యక్షుడు కటకం అశోక్, వెంకట్ రెడ్డి, శంకర్, శేఖర్ తోపాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడితే జైలు పాలు చేస్తుండ్లు

**మంత్రి సీతక్క కనుసైగల్లో పోలీస్ యంత్రాంగం**

**సీతక్కకు మంత్రి పదవి ఇస్తే ఆదివాసీలు అభివృద్ధి చెందినట్టేనా**

**బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమకేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నారని బారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆరోపించారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యకర్తలు గత సంవత్సరం ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించినందుకు జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మేనిఫెస్టోలో ఇచ్చిన గిరిజన డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గిరిజనుల పక్షాన భారతీయ జనతా పార్టీ నిలబడి యుద్ధం చేసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ప్రయత్నంలో పోలీస్ శాఖ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి ప్రజల పక్షాన నిలబడినందుకు కోర్టు పాలు చేసిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం ఎందుకు అని అన్నారు డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని అడిగినందుకు కేసులు పెట్టి కోర్టులకుహాజరు పరుస్తున్నారని, జిల్లాలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తే బీజేపీ కార్యకర్తలపై కేసులు బనాయించే విధంగా స్థానిక మంత్రి సీతక్క చేస్తున్నారని అన్నారు . పోలీస్ శాఖ కేసులు పెట్టాలన్న సెక్షన్లు పెట్టాలన్న సీతక్క అనుమతి లేనిది ఏ పని చేయరని విమర్శించారు. గతంలో ఇదే సీతక్క ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న సీఎంను ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించలేదా అని, నీకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయమని బిజెపి కార్యకర్తలు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తే కేసులు పెట్టి జైలుకు పంపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకను ముస్తున్నదే తప్ప ప్రజలకు అభివృద్ధి చేద్దామని సోయి లేకుండా పోయిందన్నారు. మంత్రి సీతక్కకు ఇప్పటివరకు ములుగు అసెంబ్లీ మొత్తం 50 శాతం వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు రాకుండా పదెకరాల ఉన్న భూసామికి ఇళ్ళు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని అని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ సాక్షిగా గిరిజన అభివృద్ధి ధ్యేయంగా ఆదివాసులకు సంక్షేమానికి తోడ్పడతానని చెప్పి ఈనాడు గద్దెక్కిన తర్వాత గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. ఆదివాసి బిడ్డ సీతక్కకు మంత్రి పదవి ఇస్తే గిరిజనులు అభివృద్ధి అయినట్టేనా సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను హామీలను వెంటనే నెరవేర్చాలని లేకుంటే రాబోయే రోజులలో బిజెపి ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను ములుగులో అడుగుపెట్టే పరిస్థితి ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్ రావు అడపా బిక్షపతి, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గాదం కుమారస్వామి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ జిల్లా నాయకులు గాడి చర్ల రాజశేఖర్ పెద్ది జగపతి కందకట్ల రమేష్ లొట్టపిట్ల అజిత్ మేరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతం సాయినాథునికి కోటి పుష్పార్చన



**చింతపల్లి, జూలై 10 (నినాదం):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణిమ వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాధునికి కోటి పుష్పార్చన కార్యక్రమాన్ని వేలాది భక్తజన సందోహం మధ్య ఎంతో అద్భుతంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎక్స్ రోడ్డు వద్ద నుంచి ఆలయం వరకు శ్రీ సాయినాధుని విగ్రహాన్ని పూల రథం పై అశేష భక్తజన సందోహం మధ్య మహిళల కోలాటాలు, పురుషుల చెక్కభజన, పుష్పార్చన చేసే పూల బుట్టలతో మహిళలు వెంటరాగా స్వామివారి శోభాయాత్ర భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం స్వామివారికి ఘనంగా కోటి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ఈ సందర్భంగా వ్రతాలను ఆచరించారు. సాయంత్రం ఐదు గంటలకు లక్ష మల్లెపూలతో స్వామివారికి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ చాముండేశ్వరి గురుదత్త పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్ శర్మ, శ్రీ శివ కిరణ్ శర్మ ల ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించగా సద్గురు తత్వ ప్రచారకులు డాక్టర్ సాయి శ్రీనివాస్ చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, గోశాల నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, ఆలయ పర్యవేక్షకులు తడకమళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై ఎం రామ్మూర్తి పర్యవేక్షణలో ఏఎస్ఐ. చంద్రమౌళి, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా చర్యలు

**పుకార్లు నమ్మవద్దు**

**యువకుడి మృతి పై ఎస్సై వివరణ**

**కలకలం రేపిన 'నినాదం' కథనం**

**ప్రశ్నార్థకంగా పరిహారం**

**సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చ**



**(క్యాతనపల్లి – నినాదం):** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లో ఆర్ఎంపీ వేసిన ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి చెందినట్లుగా నమోదైన కేసులో ఎలాంటి పుకార్లు నమ్మవద్దని, ప్రజలు అపోహలకు గురి కావద్దని రామకృష్ణాపూర్ ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ కోరారు. 'నినాదం' దినపత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పోస్ట్ మార్టం కాకుండానే మృతదేహాన్ని తరలించాలనుకున్నారని తమ దృష్టికి రావడంతో బాధితుల నుండి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం కు పంపామన్నారు. ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఆర్ఎంపి చేసిన ఇంజక్షన్ వల్లనే మృతి చెందినట్లు నిరూపణ అయితే ఎఫ్ ఐ ఆర్ తో పాటు ఇతర సెక్షన్ లు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**కలకలం రేపిన నినాదం....**

కాగా ఆరు రోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్న ఆర్.ఎం.పి నాగేశ్వరరావు విషయంలో సిపిఐ ఓ ముందడుగు వేసి టి ఎస్ ఎం సి కి ఫిర్యాదు చేసింది. ఇదే సమయం లో పూర్తి వివరాలతో నినాదం ఓ కథనం ప్రచురించింది. మృతునికి పరిహారం అందించే విషయంలో జరిగిన పంచాయితీ వివాదానికి దారితీసింది. పెద్ద ఎత్తున డిమాండ్ చేసి, ఆర్ఎంపీని మీడియా పేరిట బ్లాక్ మెయిల్ చేసి భారీగా వసూలు చేశారంటూ సోషల్ మీడియాలో ఆరోపణలు వచ్చాయి. ఈ విషయమై ఇప్పటివరకు ఎవరు స్పందించలేదు. స్వయంగా ఆర్ఎంపి నాగేశ్వరరావు స్పందిస్తేనే ఈ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఇక చాలాకాలంగా ఆర్ఎంపీలు, స్థానికంగా మెడికల్ షాపు నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారంటూ సిపిఐ తీసుకున్న స్టాండ్ లో వెనుకడుగు వేసేది లేదంటూ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ లు స్పష్టం చేశారు. కాగా 24 గంటల పాటు మృతదేహాన్ని మార్చురీలోనే ఉంచి మరీ డబ్బులు విషయంలో పంచాయతీ చేయడమే ఇక్కడ వివాదానికి దారి తీసిందని అందరూ అభిప్రాయపడుతున్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం

**నూతనకల్ జూలై 10 (నినాదం):** అర్హులైన వారందరికీ రేషన్ కార్డు జారీ చేస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉమాదేవి ఫంక్షన్ హాల్లో ఈనెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం తిరుమలగిరి లో జరిగే బహిరంగ సభకు రావాలని పిలుపునిచ్చారు. మాట్లాడుతూ పేదోళ్ళు సన్న బువ్వ తినాలని ముఖ్య లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఆయన గుర్తు చేశారు.అంతేకాకుండా పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం కు బదులు సన్న బియ్యం ఇస్తున్నామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు.

## నోట్ బుక్స్ పంపిణీ చేసిన అంబేద్కర్ -పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న



**డోర్నకల్/మరిపెడ జులై 10(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రం లోని చోక్లా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చోక్లా తండ స్కూల్ హెచ్ఎం జగన్, టీచర్ అరుణ,అంబేద్కర్ పూలే మహాజన సంఘం కమిటీ సభ్యులు చింత దిలీప్,గంగుల వెంకటేష్, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మెమో పోయినది

**హుజూర్ నగర్,పాలకవీడు జూలై 10 (నినాదం):** జిరాక్స్ తీయించడానికి వెళ్తుండగా పదవ తరగతి మెమో జారి పోయిన సంఘటన గత వారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో జరిగింది. బాధితురాలు దాసరి కళ్యాణి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15వ తారీఖున పదవ తరగతి మెమో జీరాక్స్ తీపించడానికి మా నాన్న బైక్ కవర్ లో పెట్టి గుడుగుంట్ల పాలెం నుంచి పాలకవీడు వెళ్ళే క్రమంలో ఎక్కడో జారిపోయినవి. కాగా తాను ఎస్టి ఏ ఎన్ ఎన్ ఎస్ బాలికల పాఠశాల తాడ్వాయి లో 2007-08 వ సంవత్సరంలో పదవ తరగతి చదివానని, హాల్ టికెట్: 0879774 అని తెలిపింది. సర్టిఫికెట్ లు దొరికినవారు 8179498909 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

# పాఠశాలను దత్తత తీసుకున్న ఎంఈఓ



**మహాదేవపూర్ జులై 10, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని రాపెల్లి కోట మండల ప్రజా పరిషత్ పాఠశాను ఎం ఈ ఓ బాల్నే ప్రకాష్ బాబు, పాఠశాల కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి లు దత్తత తీసుకున్నారు, గురువారం ఎం ఈ ఓ పాఠశాలను సందర్శించారు, పాఠశాల అభివృద్ధి కి ఇదివరకు సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలను యువతను అభినందనలు తెలిపారు,రాపెల్లి కోట మండల పరిషత్ పాఠశాలను తాము అభివృద్ధి చేస్తామని పాఠశాల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం లో తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు యూత్ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## సోషియాలజీలో డాక్టరేట్ పొందిన రజిత

**- గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్న రజిత**




**ములుగు ప్రతినిధి:(నినాదం):** మిషన్ కాకతీయ, రూరల్ డెవలప్మెంట్‌లో సోషలాజికల్ స్టడీ ఇన్ వరంగల్ డిస్టిక్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పిహెచ్ డి పూర్తి చేసి రాష్ట్ర గవర్నర్ జిస్ట్ దేవ్ వర్మ చేతుల మీదుగా బానోత్ రజిత డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన భానోత్ రజిత కాకతీయ యూనివర్సిటీలో మిషన్ కాకతీయ రూరల్ డెవలప్మెంట్ లో సోషలాజికల్ స్టడీ ఇన్ వరంగల్ స్టడీ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై పి హెచ్ డి పూర్తిచేసి డాక్టరేట్ పొందారు. అంతేకాకుండా గతంలో పలు జాతీయ అంతర్జాతీయ సెమినార్లతో పాటు ఆర్టికల్స్ రాసి పలువురితో ప్రశంసలు పొందారు . సోషలాజి కల్ స్టడీ. పి హెచ్ డి పూర్తి చేసిన రజిత సోమవారం రాష్ట్ర గవర్నర్ జిస్ట్ దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకొని ములుగు జిల్లా ప్రజల ప్రశంసలు పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన రజితకు డాక్టరేట్ రావడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఎన్నికలలో విధులపై బీఎల్‌ఓలకు శిక్షణ



**నూతనకల్ జూలై 10(నినాదం):** మరికొన్ని రోజుల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండడంతో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్ఓ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అదనపు కలెక్టర్ రాంబాబు పాల్గొని ప్రసంగించారు. ఓటు నమోదు లో బిఎల్ఓ పాత్ర అత్యధిక కీలకమని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రెండు చోట్ల ఓటు ఉంటే అడ్రస్ ప్రూఫ్ తీసుకోని ఎన్నికల్లో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు,నాయబ్ తహసిల్దార్ వంశీరాజ్,శిక్షణ నిపుణులు,బిఎల్ఓ సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 62 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



జిన్నారం జూలై 10 (నినాదం) : నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, 41 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, 11 లక్షల రూపాయలతో పుట్టుగూడలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని కాలనీలలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని..త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్, నాగరాజ్, అభిలాష్ గౌడ్, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి పూజల్లో పాల్గొన్న బొంతు శ్రీదేవి యాదవ్



నాచారం, జులై 10(నినాదం) : గురుపౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. గురుపౌర్ణమిని పురస్కరించుకుని సాయి నగర్ లోని సాయి బాబా ఆలయం లో మరియు చర్లపల్లి డివిజన్ లోని సాయి నగర్ సాయిబాబా ఆలయంలో వాసవి శివ నగర్ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సాయి బాబా దీవెనలు పొందిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.

# సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం



- పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొన్న పలు కాలనీలకి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.6,00,000 ఆర్థిక సహాయానికి సంబందించిన ఎల్ ఓ సి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్య మంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారో గ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రి లో చికిత్స పొందిన నిరుపేదలకు, అభా గ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందన్నారు. ఈ సంద ర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందిం చిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పురెందర్ రెడ్డి, నాని, సర్వర్ పాల్గొన్నారు.

# రోడ్లు భద్రత ప్రమాదాల నివారణ చర్యలు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చల్ మల్కాజ్‌గిరి, జులై10(నినాదం): జిల్లాలో చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు, జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ రాధికాగుప్తా అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ మిని మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరైనారు. జిల్లాలోని సమస్యాత్మకమైన, మరమ్మత్తులు అవసరమైన రోడ్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆమె తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్య లను పరిష్కరించి రోడ్డు ప్రమాదాలను నివారించడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. గత సమావేశంలోని సమస్యలను ఎంత వరకు పరిష్కరించారు, ఇంకాఎన్ని పెండింగ్ లో ఉన్నవి అని సంబంధిత అధికారులను, మున్సిపల్ ఆధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట ఎలక్ట్రిక్ పోల్స్ ను షిఫ్ట్ చేసిరోడ్డు విస్తీర్ణం పెంచాలని, రోడ్డు ఇరు వైపుల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి అక్కడ అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని, అవసరమైన చోట స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న చిన్న మరమ్మత్తులను మున్సిపల్ కమీషనర్లు తమ వద్ద ఉన్న నిధులతో పూర్తి చేయాలని సూచించారు. రోడ్ల పై వర్షం నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పై ఎక్కువ ప్యాచ్ వర్క్స్ చేయకుండా అవసరమైన మేరకు కొత్త రోడ్లను నిర్మించాలని తెలిపారు.రోడ్ల నిర్వహణకు గాను భారీ మరమ్మత్తులకు, నిర్మాణలకు అవసరమైన మంజూరు అనుమతులను సంబంధిత శాఖల అధికారుల ద్వారా తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులకు పరిహారం ఎంత మందికి అందాయి, ఇంకా ఎంత వరకు పెండింగ్ లో ఉన్నవని అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు భద్రత సమస్యల పై మున్సిపల్ అధికారులకు తగు సూచనలు సలహాలను అదనపు కలెక్టర్ అందించారు. జిల్లాలో రహదార్లపై ప్రమాదాలు తగ్గించడానికి ట్రాఫిక్ పోలీసు వారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లను అదనపు కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్లు భవనాల అధికారి, జిల్లా రవాణా అధికారి, ట్రాఫిక్ అదనపు డిసిపి, ఎసిపి సైబరాబాద్, కూకట్పల్లి, మేడ్చల్, మునిసిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చెయ్యండి

- నెమలి అనిల్ కుమార్



నాచారం, జులై10 (నినాదం) : మల్లాపూర్ డివిజన్ లోని చాల ప్రాంతాల్లో అకాల వర్షాల కారణంగా పాతబడ్డ విద్యుత్ స్థంబాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. మల్లాపూర్ విద్యుత్ శాఖ ఏఈ నాగరాజ్ తో సమావేశమై అన్నపూర్ణ కాలనీ, పఠాన్ బస్తీల్లో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు రావడంతో జవహర్ నగర్‌లో వెల్లి విరిసిన ఆనందం

లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ
: మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్



జవహర్ నగర్ జులై 10 (నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరవడంతో కార్పొరేషన్ లో లబ్ధిదారుల ఆనందం వెల్లు విరిసిందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ అన్నారు. గురువారం లక్ష్మీనరసింహ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ హాజరై కొండ్రాతి లక్ష్మి ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తున్నదని సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని 6 గ్యారంటీ పథకాలు పక్కాగా అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదల పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు. సమర్థవంతమైన సంక్షేమ పాలన కాంగ్రెస్తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్, లక్ష్మీనరసింహ కాలనీ అధ్యక్షుడు కేకే చారి, కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్. సి.శ్రీకాంత్, కోశాధికారి కొండ్రాతి నరేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర రవి,వైస్ ప్రెసిడెంట్ గుమ్మడిరాజు వెంకన్న,ఆర్గనైజర్ సెక్రెటరీ బాచిపాక మహేందర్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద వెంకటేష్ , వినయ్, బాచుపల్లి రమేష్ చారి, వినయ్ , భరత్ గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో కొలను హనుమంత రెడ్డి ప్రత్యేక పూజలు



కుత్బుల్లాపూర్, జులై 10 (నినాదం న్యూస్) : గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కె ఆర్ సి ఆర్ కాలనీ లో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరిపై శ్రీ సాయినాథుని ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన స్వయంగా ఆహార పదార్థాలను భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్త జీవుల హృదయాల్లో ఉన్న తొలి దైవమే గురువు

గురు పౌర్ణమి సందర్భంగా యోగా గురువు శంకరాచారి, నరేందర్ యాదవులకు సన్మానం
జేఎంసీ బీజేపీ ఈస్ట్ అధ్యక్షుడు జోగారావు



జవహర్‌నగర్, జులై10 (నినాదం) : మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్యుల పరంపర ఆరంభమైందని యోగ శాస్త్రం ప్రకారం సమస్త జీవుల హృదయాలలో ఉన్న తొలి దైవమే గురువు అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఈస్ట్ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు తెలిపారు. ఆషాఢ గురు పౌర్ణమి సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో యోగా గురు శంకరాచారికి, తైక్వాండో గురు నరేందర్ యాదవులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లా డుతూ గురుభక్తి దైవభక్తి చాలా గొప్పదని గురువులను గౌరవించ డం మన బాధ్యత అని అవి మన అదృష్టంగానే భావించాలని జ్ఞానానికి పరిపూర్ణతకు గురువే తొలిబీజమని గురువు అనే తత్వం లేక సిద్ధాంతం గురువు రూపం ద్వారా పనిచేస్తుందని పూర్వకా లంలో శిష్యులకు గురువు బాధ్యతలను అప్పగించేవాడని ఇక్కడ గురువు చెప్పిన పనిని ప్రశ్నించకుండా శిష్యుడు చేయాలని అన్నారు. కానీ నేటితరం శిష్యులలో స్వతంత్రం ఎక్కువగా అయిం దని వేదకాలంలో గురువులను శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకునే వారిని విద్యాభ్యాసం పూర్తయినంతవరకు శిష్యుడు గురువు సంరక్షణలోనే ఉండేవాడని తెలిపారు. గురువులను గౌరవించి ఆరాధించే వారే నిజమైన శిష్యులు అని వారే విద్యలో రాణించగ లని తెలిపారు. లోకానికి అంతటికి జ్ఞానాన్ని అందించే గురువు వ్యాసుడు కాబట్టి ఆయన జన్మదిన మైన ఆషాఢశుద్ధ పూర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవాలని అది మన భారతీయుల సంప్రదాయమని మామూలు రోజులలో కన్నా గురు పౌర్ణమి నాడే గురువు నుంచి వెలబడే ఆశీర్వచనాలు వెయ్యిరెట్లు ఎక్కువగా లభి స్తాయి అని తెలిపారు. అనంతరం యోగా గురువు శంకరాచా ర్యులు, తైక్వాండో గురు నరేందర్ యాదవులను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు గిరి కత్తుల వెంకన్న, డాక్టర్ యాదగిరి, అనిల్ గుప్తా, శ్రీను, అశోక్ ,శ్రీధర్, సంపత్, మహేందర్ ,రాజు, బాలునాయక్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించాలి

హన్మంత్ రెడ్డిని కలసిన కేవీఆర్ మల్లంపేట్ వాసులు



కుత్బుల్లాపూర్, జులై 10 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని కె విఆర్ వ్యాలీ వాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సంప్రదించారు. ఈ విషయంపై కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత దుండిగల్ మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవం రెడ్డి, పద్మ రావు, మనోజ్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, రాజేష్, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరి వర్ధన్ రావు, సుజిత్, పవన్, కిరణ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బోనాలు పండుగ నిధులకై కమిషనర్‌కి వినతి పత్రం

నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్



కీసర, జూలై 10, (నినాదం) : కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ లో బోనాలు పండుగ గురించి దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ని నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ మున్సిపల్ ఆఫీసులో కలిసి రాబోవు బోనాల పండుగ గురించి గతంలో పాలకవర్గం ఉన్నప్పుడు మున్సిపల్ నిధుల తోటి అమ్మవారి గుడి దగ్గర ప్రతి పనిని కూడా చేయించి అలాగే గుడులు మీద లైటింగ్ ఏర్పాటు చేయించి, బస్తీ అంతా కూడా హాలోజన్ బల్బులు పెట్టించి మైక్ సెట్ లో బస్తీ అంతా అలంకారానికి ఎటువంటి లోటు లేకుండా ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాలుగో వార్డు ప్రజలు సంతోషంగా బోనాల పండుగని జరుపుకునేటట్లు ఏర్పాట్లు చేస్తుండేవారుమని, పాలకవర్గం పదవి కాలం అయిపోయినందువల్ల స్పెషల్ ఆఫీసర్ వచ్చారు గనుక వారి ఆధ్వర్యంలో, దమ్మాయిగూడ కమిషనర్ నీ ఇద్దరూ కలిసి నాలుగో వార్డ్ లో ఉన్న గుడులు అన్నీ కూడా మరమ్మతులు చేయించి, రంగులు వేయించి గుడుల దగ్గర లైటింగ్ ఏర్పాటు చేయించి అలాగే బస్తి మొత్తం కూడా హాలోజన్ బల్బులు మైక్ సెట్ లో ఏర్పాటు చేసి మున్సిపల్ నిధులతో గతంలో లాగా ఏర్పాటు చేయాలని ముందస్తుగా కమిషనర్ ని దమ్మాయిగూడ మున్సిపల్ నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## గుండెపోటుతో మృతిచెందిన టీవీ9 జర్నలిస్ట్

# కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



కొడంగల్, జులై 10 (నినాదం) : గత మూడు రోజుల క్రితం సిరిసిల్ల లో టివి9 జర్నలిస్ట్ ప్రసాద్ గుండెపోటుతో మరణించడం బాధాకరమని, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు. గురువారం కొడంగల్ లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాజీమంత్రి కెటిఆర్ ఇలాక అయిన సిరిసిల్ల అనేక రకాలుగా అభివృద్ధి చెందిందని, కొడంగల్ ను అదే తరహాలో అభివృద్ధి చేస్తానని పలుమార్లు చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మృతి చెందిన టివి9 జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి కనీసం సొంత ఇల్లు,సొంత ప్లాటు, సొంత పొలం లాంటివి ఏవీ లేవనీ, అభివృద్ధి చెందిన సిరిసిల్లలో జర్నలిస్ట్ ల కుటుంబ పరిస్థితి ఇలా ఉంటే వెనకబడిన ప్రాంతాల్లో, అభివృద్ధి కి దూరంగా ఉన్న ప్రాంతాల్లో జర్నలిస్ట్ ల కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పనవసరం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారిన జర్నలిస్ట్ లను ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వల్లనే, జర్నలిస్ట్ ల కుటుంబాలు దయనీయంగా ఉన్నాయన్నారు. ప్రభు త్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, జర్నలిస్ట్ లను అన్ని విధాలుగా ఆదుకోవాలని, అన్నారు.నిస్వార్థ సేవకులుగా ఎప్పటికప్పుడు సమాజ హితం కోసం తమ కళాలను కదిలించి, కథనాలను రాస్తూ, సమాజ శ్రేయస్సులో భాగమవుతున్న జర్నలిస్ట్ లను ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమన్నారు. మృతి చెందిన టివి9 జర్నలిస్ట్ ప్రసాద్ కుటుంబానికి కోటిరూపా యలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, డబుల్ బెడ్రూం ఇళ్ళు కట్టించి, మృతుని సంతానం ముగ్గురు పిల్లల చదువు భారాన్ని ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్ట్ పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో పూర్తిగా ఉచిత విద్య అందించాలనీ,జర్నలిస్ట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెల వారిగా వేతనాలు చెల్లించాలని, ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.

## కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లి

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత



అల్వాల్ జూలై 10 (నినాదం): కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే తల్లిగా అల్వాల్లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి విరాజుల్లుతుంది. అల్వాల్ పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయంలో గురువారం అమ్మవారికి శాఖంబరి అలంకరణ, పూజా కార్యక్రమములు నిర్వహించారు. అమ్మవారిని శాకాంబరిగా కూరగాయలతో అలంక రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం అల్వాల్ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ దత్త సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ మహోత్సవం



అల్వాల్, జూలై 10 (నినాదం న్యూస్) : శ్రీ దత్త సాయి బాబా మందిరం లో 18వ గురు పూర్ణిమ మహోత్సవం టి నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు మల్లమ్మ, బాలయ్య, ఇద్దరు కుమార్తెల వివాహం చేసేందుకు గృహం ఇచ్చారు దానిని వారు భక్తితో దత్త సాయి బాబా మందిరం నిర్మించారు. గత 13 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ ఇతరుల దగ్గర ఒక్క రూపాయి అడగకుండాబాబాకు గత 18 సంవత్సరాలుగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి గురువారం బాబా మందిరంలో అన్న వివతరణ కార్యక్రమంనిర్వహిస్తున్నానన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి




అల్వాల్, జూలై 10 (నినాదం) : విద్యార్థిని విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. త్రివేణి పాఠశాలలో జరిగిన ఇన్‌వెస్టిట్యూర్ వేడుకలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పాల్గొని, ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జ్‌లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలోని రోజువారీ కార్యక్రమాలలో చురుకుగాపాల్గొంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదే సమయంలో, మొక్కల సంరక్షణ మరియు సామాజిక కార్యక్రమాలలో కూడా సమయం కేటాయించి పాల్గొనడం ద్వారా సేవాభావాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌వో సుబ్బారావు మాట్లాడుతూ, త్రివేణి విద్యార్థులు ప్రతి సంవత్సరం 'జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్' నినాదంతో పాటు క్యాన్సర్ నిర్మూలన వంటి సామాజిక కార్యక్రమాలకు తమ వంతుగా విరాళాలు సేకరించి సమాజ సేవలో ముందుంటారని అభినందించారు.ఈ కార్యక్రమంలో సి అర్ ఓ వెంకట్రావు,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సుధా జాట్ టీమ్ హెడ్ అర్చన ఠాకూర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజమైన గురువు కేవలం జ్ఞానాన్ని పంచడమే కాదు,

# మనలోని ఆత్మను మేల్కొలుపుతాడు

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : నిజమైన గురువు కేవలం జ్ఞానాన్ని పంచడమే కాదు, మనలోని ఆత్మను మేల్కొలుపుతాడని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్ వందనాలు అన్నారు. గురువారం గురుపూర్ణిమ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని భాగ్యనగర్ కాలనీ, తరనగర్, హుడా కాలనీ, జనప్రియ, మియాపూర్, మదీనాగూడ ప్రాంతాల్లో ఉన్న శ్రీ సాయి బాబా ఆలయంలలో జగదీశ్వర్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పి ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలను, సమాజంలో ఇమిడే సంస్కారాన్ని అందించే గురువులందరికీ గురు పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. గురు పౌర్ణమి రోజు జ్ఞానాన్ని, వివేకాన్ని అనుగ్రహించే శుభ సమయం అని, గురు గ్రహాన్ని, గురు బలంను విశేషంగా పెంచుకునే పర్వదినమని అన్నారు. దక్షిణామూర్తి పూజ, వ్యాస పూజ ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతి, విద్యా విజయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, ప్రకాష్ గౌడ్, ఉరిటీ వెంకట్ రావు, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, నాగేశ్వర్ రావు, విష్ణు, కిషోర్, వేణు, ప్రవీణ్ గౌడ్, రాంచందర్, సాంబశివరావు, రాము, కావూరి ప్రసాద్, సాయి బాబా, జీవీ రెడ్డి, లక్ష్మీనారాయణ, వాసు, వంశీ, వెంకట్, రాజేష్, అనిత, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల వేగం పెంచాలి: కలెక్టర్

**కరీంనగర్, జులై 10(నినాదం):** జిల్లాలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పాఠశాలలు, అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఇంజనీరింగ్, జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా పరిషత్, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ తదితర శాఖ ద్వారా వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులకు మంజూరైన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంకా గ్రౌండింగ్ పూర్తికాని పనులకు సంబంధించి రెవిన్యూ, ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో నూరు శాతం



గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణం వంటి పనులు, పీఎంశ్రీలో ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మంజూరైన సైన్స్ ల్యాబ్ గదులు, కంప్యూటర్ గదులు అదనపు తరగతి గదుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ బ్లాక్ త్వరగా పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భవనాల్లోకి మార్చిన 73 అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు అవసరమని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సంబంధిత శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక వసతులు, అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలు

**కరీంనగర్, జులై 10(నినాదం):** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పారమిత ఉన్నత పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల అదినేత డా ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వ్యాస మహా ముని పుట్టిన రోజు పురస్కరించుకుని హిందువులు ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ



పౌర్ణమి రోజున గురుపౌర్ణమి జరుపు కుంటారు.ఈసందర్భంగా పారమిత పాఠశాలల అదినేత డా ఇనుగంటి ప్రసాదరావును విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ నేపద్యంలో ప్రసాదరావు మాట్లాడుతూ గురువులు మనందరికీ మార్గదర్శకులు ఉపాధ్యా యులను గౌరవించడం వారి ఆశీర్వాదాలు తీసుకోవడం మన కర్తవ్యం. ఈ క్రమంలో మనం చేసిన తప్పులను ఎత్తి చూపిస్తూ మనలను సక్రమ మార్గంలో నడిపే ప్రతి గురువుకి మనం ఋణపడి ఉండాలి అలాగే వారు చూపించిన మంచి మార్గంలో నడుచుకుంటూ మన జీవితానికి సార్ధకత చేసుకోవాలని విద్యార్థు లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గురువు యొక్క ప్రాధాన్యాన్ని తెలిపే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయ కర్తలు పాల్గొన్నారు.

## సనాతన హిందూ మతం విశ్వ శాంతిని కోరుతోంది

**శ్రీమాన్ బ్రాహ్మనందగిరి స్వామీజీ**



**కరీంనగర్, జులై 10(నినాదం):** హిందూ మతం సనాతనమైనది, విశ్వ శాంతిని ఆకాంక్షించే ఏకైక మతం అని కరీంనగర్‌లోని పరందామాశ్రమానికి చెందిన శ్రీ బ్రహ్మనందగిరి స్మామిజీ అన్నారు. ఈ రోజు వ్యాస పూర్ణిమ శుభ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో స్వామీజీకి పాద పూజ చేసి, గురు పరంపరకు నిదర్శనంగా శాలువాతో సత్కరించి పూలు, పండ్లు, దక్షిణ సమర్పించి ఆశీస్సులు తీసుకున్న సందర్భంగా ప్రవచనం చేసి మాట్లాడుతూ, నాటి గురువులు దక్షిణా మూర్తి, విశ్వామిత్రుడు, వ్యాస మహర్షి, శంకరాచార్య లాంటి ఎందరో మహా గురువులు సత్య ధర్మాల మార్గాలను హితబోధ చేశారని, అలాంటి గురువులు చూపిన బాటన నడవడమే కలియుగ మానవాళి కనీస బాధ్యత అని హితబోధ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహా భారతం, 18 పురాణా లు, వేదాలను నాలుగు విభాగాలుగా సామవేదం, ఋగ్వేదం, అథర్వవేదణ, యజుర్వేదాలుగా విభజించి తర్వాత మానవ తరాలకు అందించారని గుర్తు చేశారు. గురువులకు గురువైన వేద వ్యాస మహర్షి సప్త చిరంజీవుల్లో ఒకడిగా మనతోనే ఉన్నాడని తెలిపారు. గీత మందిరానికి చెందిన శ్రీ శ్రీ విష్ణు సేవానందరగిరి స్వామి గారికి గురు వందనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు విహెచ్‌పి బాధ్యులు విహెచ్‌పి గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యులు కోమళ్ల రాజెందర్ రెడ్డి, రాష్ట్ర గోరక్ష కమిటీ మెంబర్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, ఏ విద్యాసాగర్ జిల్లా కార్యదర్శి, సహ కార్యదర్శి తోట రాజెందర్, గుండా రాధాకిషణ్ స్వామి, విహెచ్‌పి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని గురువులను పాద పూజ చేశారు.

## ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్

**ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్రను అణగదొక్కే చర్యలు మానుకోవాలి**

**స్థానిక ఎన్నికలెప్పుడొచ్చినా బీఆర్ఎస్ దే గెలుపు - మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల**



**కరీంనగర్ జులై 10 (నినాదం):** గత పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జాలాశయాలు నిండుగా ఉండేది.నార్లు పోసుకుని నాట్లకు సిద్ధమవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం జలాశయాల్లో నీళ్లు నిల్వ లేకుండా చేశారని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మండిపడ్డారు. గురువారం కరీంనగర్లోని బీఆర్ఎస్. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు. మాజీ ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ నగరాన్ని అంధకారంలో నెట్టేశారని, కేబుల్ బ్రిడ్జిపై రెండు సంవత్సరాలుగా లైట్లు వెలగడం లేదని గంగుల ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు తన నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదన్నారు. వైద్యశాలపై సమీక్షలు లేకపోవడంతో వైరల్ జ్వరాలు విస్తరిస్తున్నాయని, పల్లె పట్టణాల్లో శానిటేషన్ కార్యాచరణ పూర్తిగా పడిపోయిందని విమర్శించారు. రైతులకు నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయని, దిగువ మానేరు డెడ్ స్టోరేజ్ కి వెళ్లిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు మధ్యమానేరు, దిగువమానేరు జలాశయాల్లో 6 టీఎంసీల నీరు మాత్రమే ఉందని తెలిపారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.ప్రజల తరపున పోరాటం చేస్తున్న ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగడం. శోచనీయం. నాపై బూతులు మాట్లాడడం కాంగ్రెస్ వైఖరిని సూచిస్తుంది.. గన్నేరువారం రోడ్డుకు సంబంధించి బైక్ ర్యాలీ చేపడతామని ప్రకటించగానే, కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అసభ్య పోస్టర్లకు పాల్పడ్డారు. 'కమిషన్ల సత్య నారాయణ' అంటూ విమర్శించారు. ఆయనకు తగినగుణపాఠం ప్రజలే చెబుతారని హితవు పలికారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణ, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి పూజలు

**జమ్మికుంట, జూలై 10 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం రోజు గురు పౌర్ణమి సందర్భంగా ఆలయం ఆవరణలోని ఔదంబర వృక్షం (మేడి చెట్టు) వద్ద కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన శ్రీ దత్తాత్రేయ



స్వామి పాదుకలకు ఆలయ అర్చకులు శ్రీ శేషం వరప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి సహిత శ్రీభక్తాంజనేయ స్వామికి అభిషేక అనంతరం దివ్యాంగ సుందరంగా అలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల రవీందర్, వేముల రవీందర్ ,పూసాల సతీష్, పారనంది చిరంజీవి, వొల్లాల బాపు శెట్టి, రమేష్, దూడపాక స్వామి సుగుణ తదితరులు పాల్గన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**కరీంనగర్, జులై 10(నినాదం):** వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అర్హులైన వారిని ముఖ్యమంత్రి



సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఏదో రకంగా సహాయం అందే విధంగా కృషి చేస్తున్నామని ప్రజల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో దానవేణి రమేష్,కటకం దేవయ్య,కుర్ర రాజేశ్వరి,గాజుల తిరుపతి,పెనుకుల సాయి కిరణ్,మహమ్మద్ యూసుఫ్, అస్మా సుల్తానా ఉన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గీత మందిర్ లో ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించిన మహిళలు**

**జమ్మికుంట, జూలై 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో గురు పౌర్ణమి సందర్భంగా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల షిరిడి సాయి బాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు కిషోరాచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుండి సుప్రభాత సేవ, అర్చనలు అభిషేకాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా షిరిడి సాయిబాబా తో పాటు దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఆలయ అర్చకులు కిషోరాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నవవిధ కళాశాభిషేకాలు తోపాటు అర్చనలు హోమాలు నిర్వహించి స్వామివారికి పూర్ణాహుతిని ఇచ్చి భక్తుల దర్శనం కోసం స్వామివారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని పేర్కొన్నారు. 17 సంవత్సరాలుగా ప్రతి వ్యాస పౌర్ణమి రోజు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని సాయి బాబా దేవాలయంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గీతా మందిర్లో గురిపౌర్ణిమ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు.



ఆలయ పూజారులు స్వామివారికి లక్ష పుష్పార్చనలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ లక్ష్మీ దేవత మూర్తికి కుం కుమ పూజలు నిర్వహించడం తోపాటు లక్ష పుష్పార్చనను నిర్వహించడం జరిగిందని దీనిలో భాగం గా వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని పేర్కొన్నారు.

## జగ్గయ్యపల్లి అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ చైల్డ్ టీం సభ్యులు



**జమ్మికుంట, జులై 10 (నినాదం):** జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ ను గురువారం గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ ది చైల్డ్ టీం సభ్యులు సందర్శించారు. అంగన్వాడి సెంటర్ లను అధ్యయనం చేసే ఉద్దేశంతో జగ్గయ్యపల్లె గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ని సందర్శించడం జరిగిందని వారు తెలిపారు. చైల్డ్ టీం సభ్యులు పిల్లల యొక్క రోజువారి కార్యక్రమాలు, అంగన్వాడీ టీచర్ బాలింతలకి, అంగన్వాడి పిల్లలకి చెప్పే కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు పిల్లలకి, వారి యొక్క తల్లులకి బాలింతలకి ఇచ్చే శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలు, తల్లులు ఇచ్చిన సమాచార సూచనలు తెలుసుకొని రానున్న రోజులలో అంగన్వాడి సెంటర్లలో అనేక కార్యక్రమాలు చేపడతామని అంగన్వాడీ టీచర్ కు, తల్లులకు సలహాలు సూచనలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ ది చైల్డ్ టీ మెంబర్లు, అంగన్వాడి సిడిపిఓ సుగుణ అంగన్వాడి సూపర్వైజర్ శిరీష ఫ్రీ స్కూల్ నితిన్ అంగన్వాడి కార్యకర్త సోమ సంధ్యారాణి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు అలీముద్దీన్ సేవలు అభినందనీయం

**ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి - జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్**

**జమ్మికుంట, జూలై 10 (నినాదం) :** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎండి అలీముద్దీన్ సేవలు అభినందనీయమని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ అన్నారు. సుమారు 30 సంవత్సరాలుగా పోలీసు శాఖకు అలీముద్దీన్ హోంగార్డుగా విశిష్ట సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన కొనియాడారు. గురువారం అలీముద్దీన్




పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఆయనను జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సిఐ సమక్షంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగికి బదిలీ, పదవి విరమణ సహజమని వృత్తిరీత్యా ఇది ప్రతి ఒక్కరికి జరిగే ప్రక్రియ అని తెలిపారు. అలిముద్దీన్ తన సేవలను పోలీసు శాఖకు అందించి ఉత్తమ హోంగార్డుగా బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందడం జరిగిందని వారి శేష జీవితం ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. అనంతరం సిబ్బంది అలీముద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బంది అలీముద్దీన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలలో అల్ఫోర్స్ విద్యార్థులకు పథకాలు

**కరీంనగర్, జులై 10(నినాదం):** అబాకస్ ద్వారా విద్యార్థులకు చాలా లాభాలు కలుగుతాయని ముఖ్యంగా వారి మేధస్సు పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో ప్రథమ బహుమతులు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పురాతన కాలం నుండి కొనసాగుతు న్నటువంటి అబాకస్ పాఠశాలల్లో సైతం చక్కటి ప్రణాళికల ద్వారా రూపొందించడం జరుగుతుందని చెప్పారు. దీనిని సాధన చేసిన వారికి విశ్లేషణాత్మక ఆలోచన ధోరణి ఉంటుందని, జ్ఞాపకశక్తి పోటీతత్వాన్ని పెంచుకుంటారని అభిప్రాయ పడ్డారు.నేటి కాలంలో అబాకస్ కు చాలా క్రేజ్ ఉన్నదని దేశ విదేశాల్లో సైతం ఈ అబాకస్కు చాలా విశిష్టత ఉందని చెప్పారు ప్రస్తుతం భారత దేశంలో సైతం చాలామంది విద్యార్థులు ఈ పురాతన పద్ధతి ద్వారా గణిత శాస్త్రంలో నైపుణ్యాన్ని సాధిస్తూ వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధిస్తున్నారని చెప్పారు. అబాకస్ యొక్క విశిష్టతను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు దీనిపై దృష్టి సారింప చేసే విధంగా శ్రద్ధ పెట్టాలని కోరారు ముఖ్యంగా అబాకస్ ద్వారా ఏకాగ్రత పెంపొందించవచ్చని విద్యార్థులకు నేర్చుకునేటువంటి ఆసక్తిని సైతం దీని ద్వారా కల్పించవచ్చని వారు చెప్పారు.చాలా విలువైనటువంటి ఈ పరికరం ద్వారా విద్యార్థులకు పలు విషయాలను సైతం




చాలా లోతుగా అర్థమయ్యే విధంగా నైపుణ్యాన్ని ఏర్పాటు చేయవచ్చని చెప్పారు.. ఈ క్రమంలో ఇటీవల కాలంలో హైదరాబాదులో నిర్వహించినటువంటి ఎస్ఐపి అబాకస్ అకాడమీ రాష్ట్రస్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఇ.అన్విత, 7వ తరగతి, మొదటి స్థానంతో పాటు నగదు బహుమతి, సర్టిఫికేట్, మెడల్, జి మ.హర్షిత్, రజిత పతాకాన్ని, సర్టిఫికేట్ ఎండీఏ ఇస్లాం, 6వ తరగతి, మొదటి రన్నర్తోప్ పాటు మెడల్ను సర్టిఫికెట్ చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి విశిష్టంగా రాణిస్తున్న విద్యార్థులకు పుష్పగుచ్చాలతో పాటు అభినందన సర్టిఫికెట్లను ప్రదానం చేసి భవిష్యత్తులో నిర్వహించబడేటువంటి పలు పోటీలలోపై చేయి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదగిరి శేఖర్ రావుకు డాక్టరేట్ పురస్కారం

**కరీంనగర్, జులై 10(నినాదం):** గత 30 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిగా, గత కరోనా కాలం నుండి వారు చేస్తున్న సేవలను గుర్తించి హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ ప్రముఖ విద్యావేత్త, ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు కు గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు. తెలంగాణా రాష్ట్రంలో పరిచయం అవసరం లేని పేరు యాదగిరి శేఖర్ రావు. ఎందుకంటే తరతమ భేదాలు లేకుండా, కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరిని అక్కున చేర్చుకున్న సహృదయుడు, నిగర్వి, సేవా తత్పరుడు యాదగిరి శేఖర్ రావు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆ పాఠశాలలో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందికి కరోనా సమయంలో యాజమాన్యాల సహకారంతో ఎంతో కాలం వారికి నిత్యవసర సరుకులు అందించి వారిని ఆదుకున్నారు. అదేవిధంగా అప్పటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల తోటి సంప్రదించి వారికి కొంతకాలం నిరుద్యోగ భృతి ఇవ్వడంలో కూడా సఫలీకృతులయ్యారు. అలాగే యాజమాన్యాలకి ప్రతీ విషయంలో చేదోడు వాదోడుగా ఉంటూ, ప్రైవేట్ పాఠశాలకు పది సంవత్సరాల రెన్యువల్ రికగ్నైజేషన్ ఇప్పించడంలో వీరు ముందున్నారు. ఫైర్ సేఫ్టీ రిలాక్సేషన్ కావచ్చు తదితర అనేక రకాలైనటువంటి విషయాలలో వారు ముందుండి తోటి కరస్పాండెంట్స్ కి వెన్నుదన్నుగా నిలిచారు.ఏ రాజకీయ పార్టీకి అనుగుణంగా కాకుండా, మరే



రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా కాకుండా అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరివాడిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి యాదగిరి శేఖర్ రావు. వారి సేవలను గుర్తించి ప్రఖ్యాత విశ్వ విద్యాలయం హోప్ ఆఫ్ థియలాజికల్ యూనివర్సిటీ★ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. ఇది వారికే కాదు యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పలువురు ప్రశంసించారు.పుష్పగుచ్చాలతో, శాలువాలతో యాదగిరి శేఖర్ రావు ను విద్యాసంస్థల యాజమాన్యాలు సన్మానించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల కోసం గత 30 సంవత్సరాల నుండి చేస్తున్న అత్యున్నత సేవలను కొనసాగించ డంతోపాటు, సమాజ సేవ పట్ల వారి నిస్వార్ధ సేవ నిబద్ధత, అలసటలేని కృషి, మంచి సంకల్పబలంతో వారు చేసిన సేవలకు ఇది న్యాయమైన గుర్తింపు. ఈ గౌరవం, వారు చేసిన మానవ సేవలకు ప్రతిబింబమే కాక, సమాజాన్ని మార్చాలని ఆశించే ప్రతి ఒక్కరికీ ప్రేరణకు మార్గదర్శకం.యాదగిరి శేఖర్ రావు.

## విజయ దుర్గ దేవి దేవాలయంలో శాకాంబరి నవరాత్రి ఉత్సవాలు

***10న జరిగే అమ్మవారి ముగింపు ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయండి***

**కరీంనగర్, జులై 10(నినాదం):** కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవి ఆలయంలో శాకాంబరి అమ్మవారి ఆషాడ మాస నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగాజరుగుతున్నాయి. శాకాంబరి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 10 చివరి రోజున శాకాంబరి అమ్మవారి విశేష అలంకరణ దర్శనం ,మహా హారతి లను వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ



కమిటీ తెలిపింది. శాకాంబరి ఉత్సవాలు అంటే అమ్మవారిని శాఖాహారంతో అలంకరించి పూజించే ఒక పండుగ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇది ఆషాడ మాసంలోనే వస్తుందని, ఉత్సవాలలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు , ఆకుకూరలతో అలంకరించడం జరుగుతుందని తెలిపారు. శాకంబరి ఉత్సవాలు ఆహార భద్రత , పంటల సమృద్ధి, ప్రకృతి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తాయన్నారు. ఈ ఉత్సవాలకు అశేష సంఖ్యలో తరలివచ్చే భక్తులు అమ్మవారితో తమ బంధాన్ని పెంచుకుం టారని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. పదవ తేదీన జరిగే నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను సమస్త భక్తులు విజయవంతం చేసి, అమ్మవారి ఆశీర్వాదం పొందాలని విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మిడిదొడ్డిరాజు**

**జమ్మికుంట, జులై 10 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేదంటే సహించేది ఉండదని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మిడిదొడ్డి రాజు అన్నారు. మాల కులస్తుల ఆరాధ్యుడు మాల కన్నమదాసును అవమానించిన పాడి కౌశిక్ రెడ్డి పై మాల కులస్తులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో



ఫిర్యాదు చేస్తే ఆ విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి అంటగడుతూ బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదని పేర్కొన్నారు. అసత్యాలను ప్రచారం చేయడంలో బిఆర్ఎస్ నాయకులు ముందుంటారని తెలపడానికి ఈ సంఘటన ఉదాహరణ అని తెలిపారు. మాల కులస్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా మాల, మాదిగల మధ్య అల్లర్లు సృష్టించడానికి పాడి కౌశిక్ రెడ్డి ప్రయత్నిస్తూ బిఆర్ఎస్ లో ఉన్న మా మాదిగ నాయకులతో మాలకులస్తులపై దుర్భాషలాడించడం ఏమిటని మిడిదొడ్డి రాజు ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి కి రాజకీయంగా ఎలాంటి ఆపద వచ్చినా మా మాదిగ నాయకులను, సోదరులను వాడుకోవడం అలవాటైపోయిందని, మరోసారి కాంగ్రెస్ పార్టీపై అబద్ధాలు ప్రచారం చేస్తూ దుర్భాషలాడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.

# యూరియా... ఏదయా..!

## సరిపడా సరఫరా ఏదీ..?

### ఒక్కో ఆధార్‌కు మూడు బస్తాలే
### మొదలైన సాగు.. అందని ఎరువు
### కొరతతో అన్నదాతల్లో ఆందోళనలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):
వానాకాలం సీజన్ పంటల సాగు సమయంలో రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. ఈ ఏడు సీజన్ ప్రారంభంలో యూరియా కొరతతో రైతులు తంటాలు పడుతున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులు పత్తి పంటను సాగు చేశారు. వరి నారులు పోసుకుని అక్కడక్కడ బావులు బోర్ల కింద నాట్లు కూడా వేసుకుంటున్నారు. అడపాదడపా వర్షాలకు పత్తి మొక్కలకు ఎరువులు వేసుకుంటున్నారు. అయితే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల కొనుగోలు చేసుకునే సమయం ఇది. అయితే ఒక్కో రైతు ఆధార్ కార్డుకు కేవలం మూడు యూరియా బస్తాలు ఇస్తున్నారు. దీంతో ఎక్కడ కొరత ఏర్పడుతుందోననే ఆందోళన రైతుల్లో మొదలైంది. ఈ క్రమంలో మరిన్ని బస్తాలు తీసుకుని నిల్వ చేసుకోవాలనే రైతుల ఆలోచన యూరియా కొరతకు మూల కారణమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.





**మళ్లీ పాత రోజులే పునరావృతమఉతాయా?**

గతంలో యూరియా కోసం క్యూలైన్‌లలో చెప్పులు పెట్టిన సందర్భాలు అనేక ఉన్నాయి. పీఏసీఎస్, డీసీఎంఎస్‌లాంటి గోదాంల వద్ద యూరియా పంపిణీ చేస్తున్న క్రమంలో రైతులు బారులు తీరేవారు. ఎండా, వానలకు లైన్‌లలో నిలబడలేక చెప్పులను, పాస్‌పుస్తకాలను పెట్టిన సంఘటనలు ఉన్నాయి. అయితే ఈసారి కూడా అదే పరిస్థితి ఏర్పడుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నారు. సాగు పనులు మొదలైన రోజులు గడుస్తున్నా ఇంకా యూరియా బస్తాలు అందుబాటులోకి రాకపోవడంపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

**సరిపడా యూరియా సరఫరా ఏదీ?**

వానాకాలంలో ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తారనే సర్వే చేసిన అధికారులు అందుకు సరపడా ఎరువులను అందుబాటులో ఉంచడంలో విఫలం అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యురియా ఎంత మేర అవసరం ఉంటుందో గుర్తించి సరఫరా చేస్తే రైతులు ఇన్ని తంటాలు పడాల్సిన పరిస్థితులు ఉండేవి కావనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి, ప్రభుత్వం, వ్యవసాయ అధికారుల ముందుచూపులేమితోనే ఈ సమస్య ఉత్పన్నం అయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఈసారి సగమే సరఫరా**

పంట సాగు మొదలైన మొదటి దశలో యూరియా వేయడం సహజంగా మారింది. ఏప్రిల్ నుంచి జూలై మధ్యలో రాష్ట్ర వ్యాప్తంగా 16.92లక్షల టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. అయితే ఇప్పటి వరకు కేవలం 7.8లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో యూరియా కొరత ఏర్పడుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు.



**ఎరువు కొరత ఏర్పడుతుందనే**

యూరియా కొరత ఏర్పడుతుందనే అనుమానంతో రైతులు ముందుగానే నిల్వ చేసుకునేందుకు తంటాలు పడుతున్నారు. ఒక ఆధార్ కార్డుకు మూడు యూరియా బస్తాలు పంపిణీ చేస్తుండటంతో మరికొంత మంది ఆధార్ కార్డులు సమర్పిస్తూ యూరియా బస్తాలను తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అవసరమున్న రైతుకు ఆ మూడు బస్తాలు కూడా అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సన్నకారు రైతులకు ముందుగా యూరియా అందిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# స్వీట్ కార్న్..

## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే.. ఎగబడి తింటారు..!

స్వీట్‌కార్న్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. స్వీట్ కార్న్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. స్వీట్ కార్న్ లో బీటా కెరోటిన్, క్సాన్థిన్స్, లూటెన్ వంటి యాంటీ యాక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి.కంటి చూపును మెరుగుపరుస్తుంది. దీనిలో ఉండే విటమిన్ సి శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది.

దారితీసే ప్రమాదం ఉంది. స్వీట్‌కార్న్‌లో లుటీన్, జియాక్సంతిన్ వంటి మూలకాలు మంచి మొత్తంలో ఉంటాయి. ఈ రెండు కెరోటినాయిడ్లు కళ్ళకు ముఖ్యమైన వి. రక్తంలో చక్కర స్థాయి అదుపులో ఉంచడానికి స్వీట్‌కార్న్ మంచిది. స్వీట్‌కార్న్ తినటం వల్ల ఇది



జీర్ణ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. స్వీట్ కార్న్ తినటం వల్ల మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో కరిగే ఫైబర్ కూడా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.

బీ-3, బీ-5, బీ-6, బీ-9 మొదలైన విటమిన్లు ఉంటాయి. స్వీట్ కార్న్ లో ఫైటో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. స్వీట్ కార్న్ యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కార్న్ లో ఉండే విటమిన్ బీ12 అనీమియా తగ్గిస్తుంది. ఇది గర్భిణీలకు చాలా అవసరమైనది. అంతేకాదు..

కార్న్‌లోని యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. ఇది క్యాన్సర్‌కు


డయాబెటిస్, ప్రీడయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. స్వీట్‌కార్న్‌లో ఉండే ఫినాలిక్ కాంపౌండ్ ఫెరూలిక్ యాసిడ్, బ్రెస్ట్ క్యాన్సర్ కు కారణమయ్యే ట్యూమర్స్ ను తగ్గించి బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ ను తగ్గిస్తుంది.



# జిమ్ తర్వాత చల్లటి నీటితో స్నానం..

## ఆరోగ్యానికి మంచిదేనా..?
## నిపుణులు ఏం చెబుతున్నారు..?

కండరాలు పెరగడం కోసం జిమ్‌కు వెళ్ళేవారు వ్యాయామం తర్వాత చల్లటి నీటితో స్నానం చేయడం చాలా మందికి అలవాటు. శరీరం వెంటనే రిలాక్స్ అవుతుందని చాలా మంది ఇలా చేస్తుంటారు. కానీ ఇది నిజంగా మంచిదా..? ఈ అలవాటు మన ఆరోగ్యానికి మేలు చేస్తుందా..? లేక నష్టం చేస్తుందా..? ఈ విషయంపై పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.



శరీరంలో జరిగే మార్పులు

జిమ్ చేసిన వెంటనే మన శరీరం వేడెక్కుతుంది. కండరాలు బిగుతుగా అవుతాయి. శరీరం బాగా అలసిపోయి విశ్రాంతి కోరుకుంటుంది.అలాంటి సమయంలో చల్లటి నీటిని శరీరంపై పోయడం వల్ల రక్తనాళాలు ఒక్కసారిగా సన్నగా మారతాయి. దీని వల్ల శరీరానికి కావాల్సిన రక్తం సరిగా అందదు.. కండరాలు తిరిగి మామూలు స్థితికి రావడానికి ఆలస్యం అవుతుంది.

చల్లటి నీటి స్నానంతో వచ్చే సమస్యలు

కండరాల బిగుతు.. వ్యాయామం చేశాక కండరాలు వేడిగా ఉంటాయి. ఈ సమయంలో చల్లటి నీరు వాటిని ఒక్కసారిగా బిగుతుగా చేస్తుంది. దీని వల్ల కండరాల నొప్పులు, పట్టేయడం వంటివి రావొచ్చు.శరీర రికవరీకి ఆటంకం.. మన శరీరం దానంతట అదే ఉష్ణోగ్రతను తగ్గించుకుంటుంది. కానీ చల్లటి నీటి స్నానం ఈ సహజ ప్రక్రియకు అడ్డుపడుతుంది.శక్తి కోల్పోవడం.. శరీరం అలసిపోయినప్పుడు చల్లటి నీరు మరింత నీరసాన్ని కలిగిస్తుంది. కొన్నిసార్లు తల తిరిగినట్లు కూడా అనిపించవచ్చు.

కొన్ని అపోహలు

చల్లటి నీటితో స్నానం చేస్తే బరువు తగ్గుతారని కొందరు అనుకుంటారు. కానీ దీనికి ఎలాంటి ఆధారాలు లేవు. చల్లటి నీటి స్నానం వల్ల కొంతమందికి ఫ్రెష్ గా అనిపించినా.. ఇది కండరాల పెరుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

మంచి ప్రత్యామ్నాయాలు

చల్లటి నీటికి బదులుగా గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది. ఇది రక్త ప్రసరణకు సహాయపడుతుంది. కండరాలకు విశ్రాంతిని ఇస్తుంది.స్నానానికి ముందుగా 10 నిమిషాలు నెమ్మదిగా నడవడం లేదా తేలికపాటి స్ట్రెచింగ్ చేయడం వల్ల శరీరం సహజంగా చల్లబడుతుంది. ఒకవేళ చల్లటి స్నానం చేయాలనుకుంటే.. ఒక్కసారిగా చల్లటి నీటిలో దిగకుండా.. నీటి ఉష్ణోగ్రతను నెమ్మదిగా తగ్గిస్తూ స్నానం చేయాలి.


కండరాల పెరుగుదలపై ప్రభావం

మీరు కండరాలు పెంచాలనుకుంటే.. వ్యాయామం తర్వాత వెంటనే చల్లటి నీటి స్నానం చేయడం మంచిది కాదు. చల్లటి నీరు కండరాలు పెరగడానికి కావాల్సిన రసాయన మార్పులను నెమ్మదిస్తుంది. కనీసం రెండు గంటల తర్వాతే చల్లటి నీటితో స్నానం చేయాలి.

సైన్స్ ఏం చెబుతోంది..?

కొన్ని పరిశోధనల ప్రకారం.. వ్యాయామం తర్వాత వెంటనే చల్లటి నీటితో స్నానం చేస్తే కండరాల పెరుగుదల తగ్గుతుంది. దీన్ని శాస్త్రీయంగా పోస్ట్ ఎక్సర్‌సైజ్ కూల్‌డౌన్ ఇన్హిబిషన్ అంటారు. అంటే కండరాలు పెరగడానికి మీరు పడే కష్టాన్ని చల్లటి నీరు దూరం చేసే ప్రమాదం ఉంది.

విశ్రాంతికి, ఆరోగ్యానికి అనుకూలంగా ఉండాలంటే స్నానపు పద్ధతిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. వ్యాయామం తర్వాత చల్లటి నీటితో స్నానం చేయడం ఒక అలవాటు కావచ్చు కానీ అది శరీర అభివృద్ధికి ఆటంకం కలిగించే అవకాశం ఉందని గుర్తుంచుకోండి. మీ ఆరోగ్యం కోసం సరైన పద్ధతులు పాటించడం చాలా ముఖ్యం.



# మీరు ఆధార్ అప్‌డేట్ చేస్తున్నారా?

## ఈ 4డాక్యుమెంట్లు తప్పనిసరి.. కొత్త రూల్స్!




ప్రస్తుతం ఆధార్ లేనిది ఏ పని జరగని పరిస్థితి ఉంది. ప్రతి ఒక్కరి జీవితంలో ఆధార్ కార్డు అనేది ముఖ్యమైన డాక్యుమెంట్‌గా మారింది. సిమ్ కార్డు నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పథకాల వరకు ప్రతిదానికి అవసరం అవుతుంది. అయితే చాలా మంది ఆధార్‌లో పేరు తప్పుగా ఉండటం, మొబైల్ నెంబర్, ఇంటి ఇంటిపేరు, అడ్రస్ తదితర వాటిని మార్చాల్సిన అవసరం వస్తుంటుంది. అలాంటి సమయంలో తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. అప్పుడు అప్‌డేట్ చేసుకోవడానికి వీలుంటుంది. అలాగే కొత్త ఆధార్ కార్డు తీసుకోవాలని అందుకు సంబంధించిన ప్రూఫ్ సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి ఆధార్‌ను అప్‌డేట్ చేసేందుకు అవసరమైన డాక్యుమెంట్ల కొత్త జాబితాను యూఐడీఏఐ (యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా -UIDAI విడుదల చేసింది.

**ఒకటి కన్నా ఎక్కువ ఆధార్ కార్డులు ఉండవచ్చా?**

ఒకరి పేరుపై ఒకటి కంటే ఎక్కువ ఆధార్ కార్డులు ఉన్నట్లయితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో మొదటి ఆధార్ నంబర్ మాత్రమే జనరేట్ అయి వ్యాలీడ్ అవుతుందని %ఖ×ణూ×% స్పష్టం చేసింది. మిగతా కార్డులు కూడా రద్దు అవుతాయని స్పష్టం చేసింది.



**ఆధార్ కోసం 4 ముఖ్యమైన డాక్యుమెంట్లు ఇవే :**

ఐడెంటిటీ ప్రూఫ్: మీరు పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడీ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ సంస్థ జారీ చేసిన ఫొటో ఐడెంటిటీ కార్డు, NREGA జాబ్ కార్డ్, పెన్షనర్ గుర్తింపు కార్డు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం/మాజీ సైనికుల సహకార ఆరోగ్య పథకం కార్డు, ట్రాన్స్‌జెండర్ ఐడీ కార్డులను డాక్యుమెంట్లుగా చూపించి అప్‌డేట్ చేసుకోవచ్చు.

**అడ్రస్ ప్రూఫ్:**

అడ్రస్‌ను మార్చాలంటే దీని కోసం విద్యుత్, నీరు, గ్యాస్, ల్యాండ్‌లైన్ బిల్లు (3 నెలల కన్నా తక్కువ వయస్సు), బ్యాంక్ పాస్‌బుక్ లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్, రేషన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రెంట్ అగ్రిమెంట్ (రిజిస్టర్డ్), పెన్షన్ డాక్యుమెంట్, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నివాస ధృవీకరణ పత్రాన్ని ఉపయోగించవచ్చు.

బర్త్ సర్టిఫికేట్: పాఠశాల మార్క్ షీట్, పాస్‌పోర్ట్, డేట్ ఆఫ్ బర్త్‌తో పెన్షన్ డాక్యుమెంట్, పుట్టిన తేదీతో రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ధృవీకరణ పత్రాన్ని ఉపయోగించవచ్చు.

**ప్రూఫ్ ఆఫ్ రిలేషన్‌షిప్ (అవసరమైతే) :**

**కొత్త నిబంధనల వల్ల ఎవరికి సమస్యలంటే? :**

భారత పౌరులు
ఎన్నారైలు
5 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు
దీర్ఘకాలిక వీసాపై భారత్‌లో నివసిస్తున్న విదేశీయులు
విదేశీయులు, OCI కార్డుదారులు తమ పాస్‌పోర్ట్, వీసా, పౌరసత్వ ధృవీకరణ పత్రం లేదా FRRO రెసిడెన్సీ పర్మిట్ చూపించాల్సి ఉంటుంది.

# ఇన్‌కం ట్యాక్స్ 2025 కొత్త రూల్స్..

## ఈ అప్‌డేట్ ప్రక్రియ తప్పనిసరి

**ఇన్‌కం ట్యాక్స్ 2025 ఫైలింగ్ విషయంలో కొత్త మార్పులు వచ్చాయి. ఈ మార్పులు పన్ను దాఖలు ప్రక్రియను మరింత సురక్షితంగా, పారదర్శకంగా మార్చే ఉద్దేశంతో తీసుకొచ్చారు. ఈ కొత్త నిబంధనలు తెలుసుకుని ముందుగానే పాటించడం ద్వారా, ఫైలింగ్ సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండవచ్చు. అవేంటో ఇక్కడ చూద్దాం.**

**ఇన్‌కం ట్యాక్స్ 2025 కొత్త రూల్స్.. ఈ అప్‌డేట్ ప్రక్రియ తప్పనిసరి :**

మీరు ఇన్?కం ట్యాక్స్ ఫైల్ చేస్తున్నారా. అయితే ఓసారి కొత్తగా మారిన రూల్స్ గురించి తెలుసుకోండి మరి. ఎందుకంటే ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇమెయిల్ ఐడీ లేదా మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడానికి OTP ప్రమాణీకరణని తప్పనిసరి చేసింది. ఈ కొత్త విధానాన్ని భద్రతను పెంచడం, దుర్వినియోగాన్ని నివారించడానికి ప్రవేశపెట్టారు. ఇది ప్రస్తుతం పన్ను చెల్లింపుదారుల వివరాల గుర్తింపును నిర్ధారించడం కోసం అమలులోకి వచ్చింది. ఈ మార్పులు పన్ను వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడానికి ఉద్దేశించినవి.

ఎందుకు తప్పనిసరి

ఈ రూల్ అనధికార మార్పులను నిరోధించడానికి రూపొందించారు. ఆ క్రమంలో ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు OTP పంపబడుతుంది. దీనివల్ల నిజమైన ఖాతాదారుడు మాత్రమే సంప్రదింపు వివరాలను మార్చుకునే అవకాశం ఉంటుంది. ఇది ఖాతా హ్యాకింగ్ లేదా దుర్వినియోగం అవకుండా రక్షిస్తుంది. కాగా, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పన్ను దాఖలు, రీఫండ్ ప్రక్రియను మరింత సురక్షితంగా చేసేందుకు ఈ కొత్త విధానాన్ని తీసుకువచ్చారు.

**కొత్త పాన్ కార్డ్ దరఖాస్తులకు ఆధార్ తప్పనిసరి..**

జూలై 1, 2025 నుంచి కొత్త పాన్ కార్డ్ దరఖాస్తులకు ఆధార్ తప్పనిసరి చేశారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్ OTP ప్రమాణీకరణ పూర్తి చేయాలి. ఆధార్ లేకపోతే కొత్త పాన్ కార్డ్ జారీ చేయబడదు. గతంలో డేట్ ఆఫ్ బర్త్ లేదా ఇతర గుర్తింపు కార్డులతో పాన్ కార్డ్ కోసం అప్లై చేసుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఆ ఆప్షన్ తొలగించబడింది. ఇప్పటికే పాన్ కార్డ్ కలిగి ఉండి, దానిని ఆధార్‌తో లింక్ చేయని వారు డిసెంబర్ 31, 2025 లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. లేకపోతే, వారి పాన్ కార్డ్ నిరుపయోగంగా మారుతుంది. ఆలస్యంగా లింక్ చేస్తే రూ. 1,000 జరిమానా విధిస్తారు.



**పన్ను చెల్లింపుదారులు ఏం చేయాలి**

**ఇమెయిల్/మొబైల్ నంబర్ అప్‌డేట్:**

ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో సంప్రదింపు వివరాలను మార్చాలనుకునే వారు ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే OTP ని ఉపయోగించి ప్రమాణీకరణ పూర్తి చేసుకోవాలి.
కొత్త పాన్ దరఖాస్తు: కొత్తగా పాన్ కార్డ్ కోసం అప్లై చేసేవారు ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అందించాలి. OTP ప్రమాణీకరణ పూర్తి చేయాలి

పాన్-ఆధార్ లింకింగ్: ఇప్పటికే పాన్ కార్డ్ ఉన్నవారు 2025 డిసెంబర్ 31లోపు ఆధార్‌తో లింక్ చేసుకోవాలి. లేకపోతే జరిమానాతో పాటు పాన్ నిరుపయోగంగా మారుతుంది.

## ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**రూ.6వేల పెన్షన్ వెంటనే అమలుచేయాలి**

**25న సమావేశానికి మందక్రిష్ణ రాక**



**పెద్దపల్లి, జూలై10(నినాదం):** ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పెన్షన్ రూ.6వేలకు పెంచి వెంటనే అమలు పరచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ, దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువుల రూ.4వేలు బకాయిలతో సహా పెన్షన్ చెల్లించి కాంగ్రెస్ పార్టీ తన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చి 18నెలలు గడిచినా అర్హులైన వారికి ఆసరా పెన్షన్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి సర్కారు మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలై 25న వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే జిల్లా సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. సభను విజయవంతం చేయడానికి అనుబంధ సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, మండల ఇంచార్జ్ అంబాల నరేష్, అమీన్ బేగ్, నరిగే మల్లేశ్వరి, శంకరయ్య, కన్నం రఘు, కాసర్ల సంపత్, కల్లెపల్లి రమేష్, గౌస్ పాషా, బుద్దె తిరుపతి, పల్లపు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన వీధి వ్యాపారులు పడకుండా చూడాలి

**స్థానిక సంస్థలు, రామగుండం నగర పాలక సంస్థ కమిషనం జె.అరుణ శ్రీ**




**గోదావరిఖని జులై 11(నినాదం):** వీధి వ్యాపారులు సౌలభ్యర్థం వెండింగ్ జోన్లు గుర్తించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థలో నూతన గ్రామాలు విలీనమైన నేపధ్యంలో మెప్మా , పట్టణ ప్రణాళికా విభాగం , ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్తంగా సర్వే చేసి చేసి అరవై డివిజన్ల వారీగా రెడ్ , గ్రీన్ , అంబర్ వెండింగ్ జోన్లు గుర్తించాలని అన్నారు. గుర్తించిన జోన్ లలోనే వీధి వ్యాపారులు విక్రయాలు జరిగేలా ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి వ్యాపారుల సౌకర్యార్థం కామన్ ఇంటరెస్ట్ గ్రూప్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వం కల్పించే భీమా పథకాలలో వారిని భాగస్వాములను చేయాలని అన్నారు. వీధి వ్యాపారుల జాబితాలో అనర్హులను గుర్తించి తొలగించడంతో పాటు అర్హులను చేర్చాలని అన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన వీధి వ్యాపారులు పడకుండా బ్యాంకుల సహకారంతో పి ఎం స్వనిధి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎ సి పి శ్రీహరి, టి పి ఓ నవీన్, ఆర్ . ఓ ఆంజనేయులు, ట్రాఫిక్ సి ఐ బి. రాజేశ్వర్ రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేశ్ , మెప్మా టి ఎం సి మౌనిక సి ఓ లు ఊర్మిళ, ప్రియదర్శిని, శమంత, రామగుండం పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్, వీధి వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

2.వంద రోజుల కార్యాచరణ ప్రణాళి కలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్వశక్తి మహిళలు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది కలిసి గాంధీ చౌరస్తా వద్ద మానవ హారం నిర్వహించారు. మార్కండేయ కాలనీ లక్ష్మీ పురం , ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద పిచ్చి చెట్లు , పొదలు తొలగించారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీ లో స్థానికులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై , వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి , తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్, నాగ భూషణం, కుమార స్వామి . ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సూపర్వైజర్లు, మెప్మా సి ఓ లు ఊర్మిళ ప్రియ దర్శిని, ఆర్ పి లు పాల్గొన్నారు. రోడ్లపై తిరుగుతున్న పశువులను గోశాల కు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె . అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. యజమానులు రోడ్లపై తిరుగుతున్న తమ పశువులను మూడు రోజుల్లోగా తరలించుకుపోవాలని ఆమె కోరారు.

## మహాలక్ష్మి ఆలయంలో ఘనంగా శాకంబరి ఉత్సవం





**మంథని టౌన్ జూలై 10 (నినాదం) :** మంథని పట్టణంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో గురు వారం అమ్మవారిని శాకంబరీ అమ్మవారిగా అలంకరించారు. వ్యాస పూర్ణిమ ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శాకంబరి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో దేదీప్యమానంగా అలంకరించిన తీరు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయంలో అమ్మవారికి ఉదయం నుండి వేదోక్తంగా అభిషేకం, అర్చనలు శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు. భక్తులు ప్రత్యేక భజనలు చేశారు . ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా వారికి తీర్థ అన్న ప్రసాదాలను వితరణ చేశారు.

## సేవా కార్యక్రమాలతో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**బిజెపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో**



**గోదావరిఖని జులై 10 (నినాదం):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బీజేపీ జాతీయ నాయకులు శ్రీ బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, రామగుండం నియోజకవర్గంలో ఒక సర్వోదయ సేవా కార్యక్రమంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది. బండి సంజయ్ సేవా దృక్పథాన్ని ప్రతిబింబించే విధంగా, ఆయన జన్మదినాన్ని సామాజిక సేవతో చారిత్రకంగా నిర్వహించాలనే సంకల్పంతో ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమ ప్రారంభంలో ముందుగా వారి జన్మది నం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి మంచి కార్యానికి పచ్చదనం కలుపుతూ ముందడుగు వేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సహకా రంతో రక్తదానం శిబిరం ప్రారంభించడంతో నాయకులు కార్యకర్తలు, అభిమానులు ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ బండి సంజయ్ దేశ ప్రజల రక్షణకై, హిందుత్వం, భద్రత, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎనలేని సేవలందిస్తున్నారనీ అన్నారు. అలాంటి మహానేత జన్మదినాన్ని రక్తదాన శిబిరంతో జరపడం మా అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఓ ప్రాణాన్ని కాపాడే గొప్ప అవకాశాన్ని అందించిన ప్రతి దాతకూ ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం ద్వారా రక్త దానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాక, పార్టీ కార్యకర్తల్లో సేవా దృక్పథాన్ని బలపరిచింది అన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రామాణిక ధృవపత్రాలనీ రెడ్ క్రాస్ సొసైటీ వారు దాతలకి అందజేయడం జరిగింది..మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,మిట్టపల్లి సతీష్ ,ఉరకొండ అపర్ణ,కోడూరి రమేష్ ,తదగొండ నరసన్న,తోట కుమారస్వామి ,పాకాల నరసింహ రెడ్డి, సిలువేరు అంజి, అందే రాజ్ కుమార్ చారి,కుడుముల సంజీవ్, ఈదునూరి చిరంజీవి,జక్కన బాలు,అభిషేక్, బూడిద హర్ష,నరేష్,జక్కుల పద్మ,జక్కుల నరహరి,బియ్యాల మహేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని జూలై 11( నినాదం )** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, పల్లె దవాఖానా (సబ్ సెంటర్), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, పారుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, చెంచుల శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఓడేడు ఖమ్మం పల్లి బీటీ రోడ్డు నిర్మాణ పనులు, ముత్తారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ఐకేపీ కేంద్రంలోని చిల్లి సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చుపేట గ్రామం లోని ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. పల్లె దవాఖాన ద్వారా గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక వైద్యానికి అవసరమైన అన్ని రకాల మందులు సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. పారుపల్లి గ్రామం లోని ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో నూతన అడ్మిషన్లు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు తీసుకున్నారు. పాఠశాలలో నూతన ప్రీ ప్రైమరీ క్లాసును ప్రారంభించారు. అభివృద్ధి కోసం అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పారుపల్లి ఎంపియూపిఎస్ పీఎం శ్రీ క్రింద ఎంపికైందని, దీని అభివృద్ధికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెంచుల ఎస్టీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ అర్హత ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా గ్రామాలలోని డిజిటల్ క్లాసుల పనితీరు మరియు ఉపాధ్యాయులు బోధించే బోధనా సరళి నీ పరిశీలించి విద్యార్థులతో డిజిటల్ క్లాసులపై విద్యార్థులు నేర్చుకున్న వాటిని డిజిటల్ క్లాసుల ద్వారా వివరించారు. ఐకేపి కార్యాలయంలో ఏర్పాటు చేసే చిల్లి సెంటర్ ను లాభసాటి గా నడపాలని, మహిళా సంఘాల ద్వారా కారంపొడి తయారు చేసి విక్రయించాలని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని, ముత్తారం ఎంపిడిఓ సురేష్, ఐకేపి ఏపిఎం పద్మ, ఏఈ పంచాయతీ రాజ్ జగదీష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**మంథని టౌన్ జూలై 10 (నినాదం):** గురు పౌర్ణమి వేడుకలను గురువారం మంథని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణిమిని పురస్కరించుకొని ఆధ్యాత్మిక గురువులైన పురాణ శిఖమని, బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ శర్మ, బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకటరాజం శర్మ లను ప్రముఖ క్రికెట్ కామెంటేటర్లు మహావాది సుధీర్, మహావాది విజయ్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కిందక్కుతుందని, పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యాబుద్ధులు నేర్చుకునేవారన్నారు. ఆశ్రమంలోనే గురువు తోపాటు నివశించేవారన్నారు. ఈ కార్య క్రమంలో హైకోర్టు న్యాయవాది రంగి నగేష్, రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ అధికారి గులుకోట మధుకర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**మంథని జూలై 10 (నినాదం):** పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత అని జమాతే ఇస్లామీ హింద్ మంథని శాఖ అధ్యక్షుడు మహమ్మద్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం ప్రముఖ పాఠశాల కాకతీయ పాఠశాలలో జమాతే ఇస్లామిక్ హింద్ తరపున చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ గురించి అవగాహన కల్పించి, మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అజీమ్ ఖాన్, జమాతే ఇస్లామిక్ హింద్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ వసీయోద్దిన్, జమాతే ఇస్లామిక్ హింద్ సెక్రటరీ అఫ్జల్, ప్రచార సెక్రటరీ మహమ్మద్ అలీమ్ ఖాన్, రుకునె జమాతి ఇస్లామి హింద్ సభ్యులు అఫ్రీన్, నుస్రత్, పాఠశాల యాజమాన్యం ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో గురుపూజోత్సవం



**గోదావరిఖని జులై 10 (నినాదం ):** గురు పౌర్ణమి పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గం లో గోదావరిఖని ప్రాంతంలోని స్పెక్ట్రమ్ స్కూల్లో గురుపూజ మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రథమంగా స్పెక్ట్రమ్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి లీలా గారిని అదేవిధంగా వారి యొక్క ఉపాధ్యయ ఉపాధ్యాయినీలు లను భారతీయ సాంస్కృతి ప్రకారం వారికి బొట్టుపెట్టి మరియు శాలువా పూలతో మరియు చిరు కానూక లతో ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమారపు లావణ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ప్రథమ గురువు అమ్మ అని అదేవిధంగా మన జీవితంలో మనకి మార్గదర్శనం,ఆధ్యాత్మికంగా శిక్షణలో ఎందరో వ్యక్తులు మనం గురువుగా భావించి వారిని పూజించుకునే రోజు ఈ రోజు అని వారిని గుర్తు చేసుకుంటూ అదేవిధంగా వారిని ఘనంగా సత్కరించుకోవడం అనేది భారతీయధర్మమని తెలియజేయడం జరిగింది.

## 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, జులై 10(నినాదం):** శ్రీరాంపూర్ ఏరియాలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించాలని ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా పేర్కొన్నారు. గురువారం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీరాంపూర్ డివిజన్ పర్యటనకు వచ్చిన సందర్భంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి అన్ని ఏరియాలలో శ్రీరాంపూర్ ఏరియా అతిపెద్దదని ఇక్కడ కార్మికులు దాదాపు 9,000 మంది ఉన్నారని ఇక్కడ 50 పడకల ఆసుపత్రి లేదని వెంటనే ఆసుపత్రి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నస్పూర్ డిస్పెన్సరీ కి ఆనుకొని సింగరేణి స్థలం ఉందని ఇక్కడ ఆసుపత్రి నిర్మించుటకు అనుకూలంగా ఉంటుందని ఇక్కడ ఆసుపత్రి నిర్మించడం వల్ల కార్మికులందరికీ అందుబాటులో ఉంటుందని కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు, రిటైర్డ్ అయిన కార్మికులు చికిత్స పొందడానికి అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని మరియు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కార్మికులు, రిటైర్డ్ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు డయాలసిస్ చికిత్స అవసరమైతే మంచిర్యాల్ ప్రైవేట్ హాస్పటల్లో లేదా గోదావరిఖని లోని సింగరేణి ఆసుపత్రి డయాలసిస్ చేసుకోవడం జరుగుతుందని దీనివల్ల వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నస్పూర్ డిస్పెన్సరీ లో డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఏరియా కార్యదర్శి మూడ సుధాకర్, ఫిట్ కార్యదర్శి విజయలక్ష్మి, నాయకులు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ఆవరణలో ఉచిత వైద్య సేవలు

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**



**పెద్దపల్లి, జూలై 10(నినాదం)** జిల్లా కోర్టు ఆవరణలో ప్రాథమిక చికిత్సలయంను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్ మరియు డిఎం అండ్ హెచ్ ఓ అన్నా ప్రసన్న కుమారిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ కోర్టు కు వచ్చిన కక్షిదారులు,కోర్టు సిబ్బంది, న్యాయవాదులు ఆరోగ్యపరంగా సమస్యలు ఉన్నట్లయితే ఈ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సహాయం సేవలు అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రఫియోద్దీన్,కోర్టు సిబ్బంది న్యాయవాదులు పోలీస్ సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

## గురువులే జీవితానికి మార్గదర్శకులు

**మండల విద్యాధికారి ప్రభాకర్**



సేవలను అందిస్తున్న పత్తిపాక, కటికెనపల్లి ఉన్నత

**ధర్మారం జూలై 10 ( నినాదం):** ప్రతీ ఒక్కరి జీవితాలకు గురువులే మార్గదర్శకులని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల్లో గురువారం రోజు జరిగిన కాంప్లెక్స్ మీటింగ్ లో ప్రభాకర్ మాట్లాడుతూ గురువు ప్రాధాన్యతను వివరించారు. సమాజంలో అత్యున్నతమైనది ఉపాధ్యాయ వృత్తి అనీ, ఉపాధ్యాయులే భావిభారత నిర్మాతలని అన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన మార్గం చూపించేది గురువులే అని అన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలో విశేష పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె పీ నరేందర్ రావు, ఏ. మల్లేశం, నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సత్తన్న ను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ దేవేందర్ రెడ్డి, మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సీఆర్పీలు, మండల వనరుల కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురువు లేని విద్య గుడ్డిది



**సుల్తానాబాద్, జులై 10 (నినాదం):** గురువు లేని విద్య గుడ్డిది అని, గురువు లేకపోతే అంత చీకటేనని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి క డారి అశోక్ రావు స్పష్టం చేశారు. గురువారంసు ల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని వైశ్య భవన్ లో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన గురు పౌర్ణమిను పురస్కరించుకొని గు రువులను, వేద బ్రాహ్మణులను శాలువాతో సత్క రించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,ప్రతి వ్యక్తికి తొలి గురువు అమ్మ, కా నీ గురువు మాత్రం రెండవ తల్లి అంటారని అన్నా రు. విద్యార్థులను ఉన్నత పదవులు అధిరోహించ డానికి తండ్రి పాత్రను గురువు పోషిస్తాడని అన్నా రు. జీవితంలో సరైన మార్గంలో నడిపించడానికి గురువు బోధనలు ఉపయోగపడతాయని, గురు వు లేకపోతే అజ్ఞానం అనే చీకటిలో మనిషి కూరు కుపోతారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి జెపి జిల్లా సీనియర్ నాయకులు సౌదరి మహేంద ర్ యాదవ్, లంక శంకర్, కొమ్ము తిరుపతి, వేగొలం శ్రీనివాస్ గౌడ్, కోట నాగేశ్వర్, నాగుల మల్యాల తి రుపతి, చిట్టవేని సదయ్య, ఎగోలపు సదయ్య గౌ డ్, ఎస్ ఎన్ సి వనజా, భాగ్యలక్ష్మి,మాటూరి లత, మెండ శంకరయ్య, శేకర్ మాస్టర్, గుండా వెంకటే ష్, పట్టణ ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్ కందునూరి కుమార్, కా ర్యదర్శి వేముల శ్రీనివాస్, ఓ బి సి అధ్యక్షులు శ్రీగి రి సుధాకర్, ఉపాధ్యక్షులు గాధం శివ, కోయాల్కర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మంథని జూలై 11( నినాదం):** ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్సపొం దుతున్న ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన బాధితులను మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముత్తారం మండలం మైదంబండ ప్రధాన రహదారిపై ప్రైవేట్ స్కూల్ బస్సు కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీ కొట్టిన ప్రమాదంలో పలువురు కూలీలు గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడి కరీంనగర్ సిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న సగర్ల కీర్తనను మెడికేర్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న కొండవెన మానస, సిద్ధి ఉమాదేవి, చొప్పటి రాధ , కలవేన కోమలను పరామర్శించి ,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## శంకర్ భవిష్యత్తులో రాజకీయాల్లోకి రావాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ**




**పెద్దపల్లి జూలై 10 (నినాదం) :** పెద్దపల్లి జిల్లా టీఎస్జీవో అధ్యక్షులు బొంకూరు శంకర్ తన 47వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు పెద్దపల్లి జిల్లా కేంద్రం పెద్ద కలువల వెంకటేశ్వర కళ్యాణమండపంలో జరిగిన బొంకూర్ శంకర్ జన్మదిన వేడుకల్లో తాడూరు శ్రీమన్నారాయణతో పాటు సీనియర్ జర్నలిస్టు పెన్ టీవీ యూ ట్యూబ్ స్థాపకుడు కట్ట నరేంద్ర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమన్నా రాయణ మాట్లాడుతూ శంకర్ జిల్లా ఉద్యోగులను ఏకతాటిపై నడుపుతూ వారి అభిమానాన్ని చూరగొన్నట్లు పేర్కొన్నారు శంకర్ లాంటి ఉదార సభావుడు ప్రజా ప్రాథమిక రంగంలో కూడా రావాలని తాడూరు శ్రీమన్నారాయణ కట్ట నరేంద్ర చార్యులు ఆకాంక్షించారు.

## వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యలు పాటించాలి

**కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్**



**గోదావరిఖని జులై 10 (నినాదం):** పెద్దంపేట అడవి నుండి పెద్దంపేట గ్రామం మీదుగా ఊరకుంట చెరువు వరకు ఉండే కాలువ చెత్తతో గడ్డితో నిండిపోయి అకస్మాత్తుగా వర్షాలు కురిస్తే వరదలు ఇండ్లలోకి వచ్చే అవకాశం ఉన్నందున, యుద్ధ ప్రాతిపదికన కాలువలు కూడికతీతలు తీసి వరదలు వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేసి, సంబంధిత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్. అలాగే గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్, కిసాన్ సెల్ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాదేమ్ అంజయ్య, ఊరేటి మహేష్, మెరుగు నరసయ్య, బోయపాటి మల్లేష్ గౌడ్, పైడిపల్లి ప్రసాద్, ఆవుల కుమార్ యాదవ్, బైరి సురేష్, తమ్మనవేని మధు యాదవ్, ఉప్పుల అశోక్, వేల్పుల కుమార్, ఉప్పుల వెంకటేష్మ్,మ ప్రజలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల వినూత్న ఆలోచనలకు తోడుంటాం



**మంథని జూలై 10 (నినాదం ):** విద్యార్థుల వినూత్న ఆలోచనలకు ప్రేరణగా, తోడుగా మేముంటామని డ్రీమ్స్ స్టార్ట్ నిర్వాహకులు రాకేష్ పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, గిరిజన గురుకుల కళాశాలలో డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్వర్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక ఆధునికత పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, మమతా స్వప్న బృందం విద్యార్థులకు సాంకేతిక జ్ఞానం పైన అవగాహన కల్పించి విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు తమ ప్రతిభను వెలికి తీసేందుకు గొప్ప వేదిక నిలుస్తాయని వారు తెలిపారు.

## ప్రాణహిత నది ఉప్పొంగడంతో ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు

**చెన్నూరు జూలై 10 (నినాదం):** కొటపల్లి మండల తహసీల్దార్ టి. రాఘవేంద్ర రావు ఎస్ ఐ రాజేందర్ తో కలిసి మండలము లోని అన్నారం, అర్జున గుట్ట మరియు అంత రాష్ట్ర సరిహద్దు ప్రాణహిత నది పైన మహారాష్ట్రలో కురిసిన అధిక వర్షపాతం వలన ప్రాణహిత నది లో విపరీతంగా నీరు వచ్చి చేరిందని మరియు నీరు నది కట్టవరకు వచ్చిందని ఇంకా ఎక్కువ అయ్యే ప్రమాదం ఉన్నందున సమీప గ్రామలను వెంచపల్లి, సూపక, పులగం,అలిగాను, జనగావ్, సిరస, అన్నారం, ర్యాపనపల్లి, అర్జున గుట్ట గ్రామాల ప్రజలు అప్రమత్తం చేసి నది సమీపనికి ఎట్టి పరిస్థితులలో వెళ్ళవద్దని గ్రామ ప్రజలను అప్రమత్తం చేసిన కోట పల్లి పోలీసులు నది లోనికి నాటు పడవలు వెళ్లవద్దని హెచ్చరించిన కోటపల్లి పోలీ సులు ప్రజలు అప్రమత్తం ఉండాలని ఏద్దై నా జరిగితే 100కు తెలియజేయాలన్నారు.

## గురు పౌర్ణమి పూజలో ఎమ్మెల్యే

**నాచారం, జులై 10 ( నినాదం న్యూస్ ) :** గురు పౌర్ణమి సందర్భంగా నాచారం డివిజన్ బారాస పార్టీ సీనియర్ నాయకులు గౌడెల్లి రామకృష్ణ నివాసంలో ఏర్పాటుచేసిన గురు పౌర్ణమి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. అనంతరం ఏర్పాటు చేసిన బట్టల పంపిణీ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పాల్గొనడం జరిగింది.

# ప్రాణహిత పరవళ్లు...

**కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి**
**మునిగిన గోదావరినది పుష్కర్ ఘాట్**
**మేడిగడ్డ బరాజ్‌లోని భారీగా వరద నీరు**



**మహాదేవపూర్ జులై 10, (నినాదం):** గత కొద్ది రోజులుగా ఎగువన కురుస్తున్న బారీ వర్షాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం వద్ద ప్రాణహిత పరవళ్లుతొక్కుతోంది. మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి బారీగా వరద నీరు చేరుతుండటంతో అటు ప్రాణహిత ఇటు గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం వద్ద గోదావరినది నీటి మట్టం రోజురోజుకు పెరుగుతోంది. ఇప్పటికే పుష్కర ఘాట్ మునిగి 10.6మీటర్ల స్థాయిలోనది ప్రవాహం కొనసాగుతోంది. మహారాష్ట్రతో పాటు తెలంగాణాలో బారీ వర్షాలు కురిస్తే గత ఏడాది తరహాలోనే గోదావరి, ప్రాణహిత నదులు ఉగ్రరూపం దాల్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే నది నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో జ్ఞాన సరస్వతి ఘాట్లో పుష్కరాల సమయంలో ఏర్పాటు చేసిన రెండు జ్ఞాన దీపాలు కొట్టుకపోయే ప్రమాదం కన్పిస్తోంది. అలాగే వరద నీరు నదిలో చేరుతుండటంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ వద్ద 6,36,130 క్యూసెక్కుల నీరు వస్తోంది. దీంతో ఇన్‌ఫ్లో స్థాయిలో బ్యారేజ్‌లోని 85 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. రోజు రోజుకు కాళేశ్వరం వద్ద నీటి ప్రవాహం పెరుగుతుండటంతో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఎస్సై తమాషారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.








# ఫార్మాసిటీ రైతులకు ప్లాట్లు పంపిణీ

**అవకతవకలు జరగకుండ భద్రత చర్యలు, దళారులతో రైతులు**

**రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు**



**మేడ్చల్ మల్కాజిగిరి,జులై10,(నినాదం):** రాచకొండ పరిధి బెగరికంచ గ్రామంలోని ఏటీసీ ని సీపీ సందర్శించారు. అక్కడ ఫార్మా సిటి రైతులకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ప్లాట్లను దానికి ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించి అధికారులతో మాట్లాడారు, హెల్ప్ డెస్క్ లను, గ్రీవిఎన్స్ కౌంటర్లను సిపి స్వయంగా పరిశీలించడమైనది, ఈ సంధర్భముగా సిపి సుదీర్ బాబు మాట్లాడుతూ.. పాట్లు డిస్ట్రిబ్యూషన్ పారదర్శకంగా ఉండాలని, దళారులతో మోసపోవద్దు అని రైతులకు సూచించారు, ఎటువంటి గ్రీవెన్స్ వచ్చాయో కూడా రిజిస్టర్ను చెక్ చేసి ఏదైనా సమస్య వస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, దళారుల చేతిలో మోసపోకూడని రైతులకు సూచనలు చేశారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా గట్టి బందో బస్తు ఏర్పాటు చేశాం అని ఆయన తెలిపారు. అనంతరం కొంతమంది రైతులతో మాట్లాడి వారి యొక్క అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంట మహేశ్వరం డిసిపి శ్రీమతి సునీత రెడ్డి, అడిషనల్ డీసీపీ బి సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, హైద్రాబాద్ గ్రీన్ ఫార్మసిటీ ఇన్స్పెక్టర్ లిక్కి కృష్ణం రాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# మాణిక్యేశ్వరి మాతను దర్శించుకున్న ఈటెల

**కుత్బుల్లాపూర్, జులై 10 (నినాదం) :** గురు పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట కొండపై వెలసిన మాణిక్యేశ్వరి మాత ఆలయంను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాణిక్యేశ్వరి మాతను దర్శించుకొనుటకు వచ్చిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులచే ఆలయ మర్యాదలతో ఘనంగా ఆహ్వానించారు. అమ్మవారిని దర్శించుకు న్న వారిలో ఎంపీ ఈటెల రాజేందర్ తో పాటు జెకె శేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, ఎలక్షన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, శ్రీకాంతాచార్యులు, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకుకు పిండప్రదానం : వినూత్న రీతిలో నిరసన

**మద్దతు తెలిపిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు**

**దమ్మపేట, జూలై 9(నినాదం):** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకుకు వ్యతిరేకంగా గ్రామ యువత చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారనికి 11వ రోజుకు చేరింది. ఈ క్రమంలో 11 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న అధికారులకు ఏమాత్రం చలనం లేదని కనీసం అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వినూత్న రీతిలో బస్టాండ్ లో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు పిండ ప్రధానం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు, ప్రాంతాలకతీతంగా గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు ముఖ్యంగా యువత పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని శాశ్వతంగా అపాలని అలుపెరుగనిపోరాటం చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణాన్ని ఇంతగా వ్యతిరేకిస్తున్నా సంబంధిత అధికారులు గానీ, స్థానిక శాసన సభ్యులు గానీ, కొన్ని పార్టీల ప్రతినిధులు కానీ స్పందించకపోవడం పట్ల యువత, అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని లేని పక్షంలో రానున్న రోజులలో ఈ రిలే నిరాహార దీక్ష ఆమరణ నిరాహార దీక్షగా మారుతుందని హెచ్చరించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం తాము ఎటువంటి నిర్ణయానికి అయినా సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల జనసేన అధ్యక్షులు షేక్ రహీం, సున్నం శ్రీనివాసరావు, షేక్ వలి, ఆదివాసీ నాయకులు, బండారు సూర్యనారాయణ, ఉడతనేని విశ్వేశ్వరరావు, నల్లగట్ల సత్యంబాబు, తదితరులు పాల్గొన్నారు.

**సంఘీభావం తెలిపిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు**



గత 11 రోజులుగా బస్టాండ్ కోసం ఊరి ప్రజల సౌకర్యార్థం రిలే నిరాహార దీక్ష చేస్తున్న యువతకు దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్, బజ్జూరి శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, షేక్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

**బాహుబలి విడుదలై**

# పదేళ్లు పూర్తి

**రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్**




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో – ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్కెఎన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి.



# పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్

**ధనుష్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్**

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ-వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు-కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది. తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు- తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ- మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.


# విజయ్ సేతుపతి..మూవీ తెలుగులో సార్ మేడమ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు– తెలుస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ మధ్య ఉండే కెమిస్ట్రీని చూపించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# కార్తీ కొత్త సినిమా మార్షల్

తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజిగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ– అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వేల్ సర్దార్ 2 తో పాటు– మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వేల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సషన్ సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లోకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.




# కొత్తపల్లిలో ఒకప్పుడు ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం –ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యామైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది. రొటీన్ ప్రేమ కథలకు భిన్నంగా మలచిన ఈ గ్రామీణ డ్రామా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చే అవకాశం ఉంది.




# రామాయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?

ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు– తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్లు– టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటుడు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటున్నారని అన్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741